www.ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

సోమవారం 8- 12 - 2025 సంపుటి : 22 సంచిక : 77

పేజీలు : 12 + 12వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## మారణాయుధాలతో.. బస్సు డ్రైవర్ పరిస్థితి విషమం

**నెల్లూరు:** నెల్లూరులో మరో దారుణం చోటు చేసుకుంది. నక్కలోళ్ల సెంటర్ వద్ద సిటీ బస్సు డ్రైవర్, కండెక్టర్‌పై ఆదివారం దుండగులు మారణాయుధాలతో దాడి చేశారు.

2

అమెరికాలో మరోసారి

## అగ్నిపర్వతం బద్దలు..

100 అడుగుల మేర ఎగిసిపడ్డ లావా

2

అమెరికాలో మరోసారి అగ్నిపర్వతం బద్దలు అయింది. హవాయి ద్వీపం లోని ప్రసిద్ధి చెందిన కిలోవేయ అగ్నిపర్వతం మళ్లీ రగిలుతోంది. తాజాగా సంభవించిన విస్ఫోటనంలో లావా 30 మీటర్లు (సుమారు 100 అడుగులు) ఎత్తుకు ఎగిసిపడి భయంకర దృశ్యాలు సృష్టించింది.



## మా పెళ్లి రద్దయింది...

### వేర్వేరుగా ప్రకటించిన స్మృతి, పలాశ్



**న్యూఢిల్లీ,(నినాదం):** భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన వివాహంపై కీలక ప్రకటన చేశారు. తన పెళ్లి రద్దయినట్లు ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ప్రకటించారు. మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్‌తో నవంబర్ 23న జరగాల్సిన పెళ్లి.. అనుకోని కారణాల వల్ల వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే పెళ్లి పూర్తిగా రద్దయినట్లు ఇప్పుడు ఆమె

➤ 2వ పేజిలో..

2

## మైనర్‌పై అత్యాచారం..

### న్యూజిలాండ్‌లో భారతీయుడికి జైలు

న్యూజిలాండ్: న్యూజిలాండ్ లో భారత సంతతి కి చెందిన సత్వీందర్ సింగ్ అనే క్యాబ్ డ్రైవర్‌కి ఏడేళ్ల జైలు శిక్ష పడింది. ఇతడిపై 2023లో ఓ మైనర్‌పై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. మీడియా కథనాల ప్రకారం.. సత్వీందర్ సింగ్ గత 11 ఏళ్లుగా న్యూజిలాండ్‌లో ఉంటున్నాడు. 2023లో ఒక మైనర్ ప్రయాణికురాలు రాత్రి వేళ క్యాబ్‌ను బుక్ చేసుకుంది. ఈ క్రమంలో సత్వీందర్ సింగ్ జీపీఎస్‌ను ఆఫ్ చేసి.. కారును మార్గం మళ్లించాడు. అక్కడ మైనర్‌పై అత్యాచారం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత



బాధితురాలిని ఆమె స్నేహితుల ఇంటి దగ్గర వదిలేశాడు. సీసీ కెమరాల ఆధారంగా సత్వీందర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుపై తాజాగా అక్కడి న్యాయస్థానం విచారణ జరిపి.. ఏడేళ్లకు పైగా జైలు శిక్ష విధించింది.

2

## ఇండిగో సంక్షోభం..

### రీఫండ్‌లపై కీలక ప్రకటన



**న్యూఢిల్లీ,(నినాదం):** దేశవ్యాప్తంగా ఇండిగో విమానాల రద్దు సంక్షోభంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎయిర్‌పోర్టుల్లో పడిగాపులు కాస్తున్నారు. ఈ క్రమంలో ప్రయాణికుల టికెట్ల సొమ్ము రీఫండ్‌లపై ఇండిగో కీలక ప్రకటన చేసింది. ప్రయాణికులకు సాధ్యమైనంత త్వరగా ఈ చెల్లింపులు జరిగేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపింది. ఇండిగో విమానల రద్దు సంక్షోభానికి సంబంధించి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు సమావేశమైనట్లు వెల్లడించింది.


➤ 2వ పేజిలో..

బెల్లీ డ్యాన్స్ వేళ

## మంటలు చెలరేగి..

### సిలిండర్ పేలి 25 మంది మృతి

### గోవా ప్రమాద వీడియో వైరల్



గోవా: గోవాలోని ఓ నైట్‌క్లబ్‌లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 25 మంది ప్రాణాలు కోల్పోగా అనేకమంది గాయపడ్డారు. 'బాలీవుడ్ బ్యాంగర్ నైట్'లో భాగంగా షోలే సినిమాలోని 'మెహబూబా ఓ మెహబూబా' పాటకు ఓ డ్యాన్సర్ బెల్లీ నృత్యం చేస్తోంది. సంగీత కళాకారులు బ్యాండ్ వాయిస్తుండగా ప్రేక్షకులు ఉత్సాహంగా కేరింతలు కొడుతున్నారు.

### రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి

గోవాలోని ఓ నైట్‌క్లబ్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదం పై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.



### గోవా అర్పోరా ఘటన బాధ కలిగించింది



గోవాలోని ఉత్తర గోవా జిల్లాలో ఉన్న అర్పోరా గ్రామంలోని ఓ నైట్‌క్లబ్‌లో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, మనసుకు బాధను కలిగించిందని ఆయన తెలిపారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

2

ప్రవాసాంధ్రులను

## గుండెల్లో పెట్టుకుంటాం

### డాలస్‌లో మంత్రి లోకేశ్

### "స్పీడ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఏపీ

### 5సంవత్సరాల్లో 20లక్షల ఉద్యోగాల సృష్టినే ప్రధాన లక్ష్యం

ఇప్పటికే 20 లక్షల కోట్ల పెట్టుబడులు

వాటితో 16 లక్షల ఉద్యోగావకాశాలు లభించే స్థితికి వచ్చాం

*ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ విదేశీ పెట్టుబడులే లక్ష్యంగా విదేశీ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా డల్లాస్ చేరుకున్న ఆయనకు అక్కడ ప్రవాసాంధ్రులు ఆత్మీయ స్వాగతం పలికారు. నాలుగు రోజులపాటు అమెరికాలో పర్యటించనున్న లోకేష్ నేడు డల్లాస్‌లో తెలుగు డయాస్పొరా సమావేశంలో పాల్గొన్నారు.*






ఈ సందర్భంగా.. డల్లాస్ నగరంలో వేలాది మంది తెలుగు ప్రవాసులను ఉద్దేశిస్తూ మంత్రి నారా లోకేష్ భావోద్వేగంగా మాట్లాడారు. కష్ట సమయంలో పార్టీకి అండగా నిలిచిన ఎన్ఆర్ఐలను Most Reliable Indians - MRIs'గా అభివర్ణించారు. ఎన్డీఏకి ఆంధ్రప్రదేశ్‌లో 175 సీట్లలో 164 సీట్ల చారిత్రాత్మక విజయం సాధించడంలో ప్రవాసుల పాత్ర అమూల్యమని కొనియాడారు.

ఈ రోజు ఆంధ్రప్రదేశ్ దేశంలోనే



అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ముందుకు వెళ్తోందని, "స్పీడ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఏపీ నిలుస్తోంది" అని అన్నారు. 8 కీలక పరిశ్రమల, సాంకేతిక రంగాల్లో వికేంద్రీకృత అభివృద్ధి ఊపందుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం 5 సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాల సృష్టినే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని, ఇప్పటికే 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, వాటితో 16 లక్షల ఉద్యోగావకాశాలు లభించే స్థితికి వచ్చామని వెల్లడించారు.

విదేశాల్లో ఉన్న తెలుగు విద్యార్థుల కోసం వచ్చే ఏడాది నుంచి 'కలలకు రెక్కలు' పథకాన్ని అమలు చేస్తామని, విదేశాల్లోని ప్రతి తెలుగు కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా APNRT పూర్తిగా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. యువత ఉద్యోగాల కోసం తిరిగేవారిగా కాకుండా, ఉద్యోగాలు కల్పించే నాయకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అలాగే, ఎన్డీఏ ప్రభుత్వం కనీసం 15 ఏళ్ల పాటు అంతరాయం లేకుండా స్థిరమైన పాలనతో రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. మహిళలను అవమానించిన వారందరికీ తప్పకుండా శిక్ష పడుతుందని, అయితే ప్రభుత్వం ప్రధాన దృష్టి పూర్తిగా అభివృద్ధి, సంక్షేమంపైనే ఉంటుందని స్పష్టం చేశారు

2

## ఉపాధ్యాయుడి దాష్టీకం..

### 20 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలు..



**ఓజిలి:** విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాల్సిన ఓ ఉపాధ్యాయుడు ఘాతుకానికి ఒడిగట్టాడు. అత్యంత దారుణమైన పనికి తెరతీశాడు. విద్యార్థులను చావ చితకబాదాడు. దీంతో 20 మంది విద్యార్థులు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ సంఘటన ఉమ్మడి నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. అరుణ్ అనే వ్యక్తి ఓజిలి మండలం ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఏమైందో ఏమో తెలీదు కానీ అరుణ్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులపై రెచ్చిపోయాడు. అందర్నీ చావ చితకబాదాడు. దీంతో 20 మంది విద్యార్థులు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిసింది. వారు హుటాహుటిన పాఠశాల దగ్గరకు చేరుకున్నారు. పాఠశాల ముందు ధర్నా చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులపై దాడికి పాల్పడ్డ ఉపాధ్యాయుడు అరుణ్‌పై ఫిర్యాదు చేశారు.

● విషాదం..


## నీటి కుంటలో పడి అన్నదమ్ములు మృతి



**అనంతపురం,(నినాదం):** : అనంతపురం జిల్లా కల్యాణదుర్గం రూరల్ మండలం బ్రహ్మసముద్రంలో విషాదం చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి అన్నదమ్ములు మృతి చెందారు. వాల్మీకి సర్కిల్‌లో నివాసముండే నరేంద్ర, చరణ్ వెంకటాపురం గ్రామ శివారు ప్రాంతంలో మామిడి చెట్లకు కూలీలతో పురుగు మందు పిచికారి చేయిస్తున్నారు. ఈ క్రమంలో నరేంద్ర, చరణ్ నీటి కుంట వద్దకు వెళ్లారు. అయితే కాలుజారి తమ్ముడు చరణ్ నీటిలో కుంటలో పడ్డారు. దీన్ని గమనించి తమ్ముడిని కాపాడేందుకు అన్న నరేంద్ర ప్రయత్నం చేశారు. అయితే ఇద్దరికి ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు. ఊపిరాడక ఇద్దరు మృతి చెందారు. ఎంతకి తిరిగి వెళ్లకపోవడంతో కూలీలు నీటి కుంట వద్దకు వెళ్లి చూశారు. ఇద్దరి మృతదేహాలు కనిపించాయి. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. ఒకే కుటుంబంలో అన్నదమ్ములు ప్రాణాలు కోల్పోవడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

02

## సీఐడీ మాజీ చీఫ్ సునీల్‌కు మరోసారి నోటీసులు



**అమరావతి, (నినాదం):** సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ కు మరోసారి నోటీసులు జారీ అయ్యాయి. మాజీ ఎంపీ, ఉండి ఎమ్మెల్యే రఘురామరామకృష్ణం రాజు కస్టోడియల్ టార్చర్ కేసు లో ఆయన ఏ1 నిందితుడిగా ఉన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా గత నెలలో ఆయనకు నోటీసులు జారీ చేశారు. అయితే తన కుటుంబ సభ్యుల అనారోగ్యం కారణంగా రాలేనని, రెండు వారాల గడువు కోరారు. దీంతో ఈ రోజు పోలీసులు మరోసారి నోటీసులు జారీ చేశారు. గుంటూరు సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 15న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

02

ప్రజా వంచన' పాలనపై

## ఉద్యమించండి..

### మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో సంచలన లేఖ



వికసిత్ భారత్ పేరుతో కార్పొరేట్ మనువాద ఆర్ఎస్ఎస్- బీజేపీ ఫాసిస్ట్ ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లు రద్దు కోసం ఈనెల 26న ప్రతిపక్షాలు నిర్వహించ తలపెట్టిన అఖిల భారత నిరసన కార్యక్రమాల్లో వేలాదిగా పాల్గొని పోరాడాలని పిలుపునిచ్చింది.

02

హిందూ మతంపై

## కుట్రలు సహించేది లేదు

### మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి



***విశాఖపట్నం, (నినాదం):: హిందూ మతంపై కుట్రలు సహించేది లేదని మాజీ ఎంపీ విజయ సాయి రెడ్డి స్పష్టం చేశారు. డబ్బు ఆశ చూపి.. మతం మార్చాలని ప్రయత్నిస్తే మాత్రం అటువంటి వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పి.. గుణపాఠం నేర్పిద్దామని ఆయన పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా జరిగిన మత మార్పిడులపై కమిటీ వేసి విచారణ జరపాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. దేశం కోసం ధర్మం కోసం హిందువుల్లో ఉన్న అన్ని సామాజిక వర్గాలు ఒక్కటవ్వాలని విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. అదే భారతదేశానికి రక్ష ..శ్రీరామ రక్ష అని తెలిపారు. ఈ మేరకు ఆదివారం విజయసాయిరెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా హిందూ మతంపై ఈ వ్యాఖ్యలు చేశారు.***


2019 ఎన్నికలకు ముందు అంటే.. వైసీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఆ పార్టీలో విజయ సాయి రెడ్డి కీలక నేతగా వ్యవహరించారు. అందుకే ఆయన సేవలను ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ గుర్తించి.. వరుసగా రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా విజయసాయిరెడ్డికి అవకాశం కల్పించారు. ఇక 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తర్వాత.. విజయసాయిరెడ్డి ప్రాభవం దాదాపుగా తగ్గిపోయింది. ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జ్‌గా ఆయన పరిమితమై పోయారు. ఆ తర్వాత ఆ బాధ్యతల నుంచి తప్పించి.. పార్టీలో కొత్త బాధ్యతలు అప్పగించారు. ఇంతలో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయాన్ని మూటకట్టుకుంది. ఈ ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమైపోయింది. ఆ కొద్ది నెలలకే వైసీపీతోపాటు రాజ్యసభ సభ్యత్వానికి సైతం విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు. అప్పటి వరకు సోషల్ మీడియా వేదికగా నిత్యం స్పందించే విజయసాయిరెడ్డి ఆ తర్వాత తెరమరుగైపోయారు. మీడియా ముందుకే కాదు.. సోషల్ మీడియాకు సైతం ఆయన దూరంగా ఉన్నారు. అలాంటి విజయసాయిరెడ్డి.. తాజాగా తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించడం.. అది కూడా హిందూ మతంపై కుట్రలు చేస్తే సహించేది లేదంటూ ఆయన వ్యాఖ్యానించడం చర్చకు తెర తీసింది. ఏదో ఒక పార్టీలో చేరే ఉద్దేశ్యంతోనే విజయసాయిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది. దేశం కోసం ధర్మం కోసం.. అంటూ తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలతో జాతీయ పార్టీలో చేరే ఉద్దేశ్యంతోనే ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారనే ఒక చర్చ నడుస్తోంది.

సంక్షోభంలో రాష్ట్రాన్ని అప్పగిస్తే

## సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దాం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, (నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏ వర్గాన్ని విస్మరించకుండా అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. రెండేళ్ల పాలనకు ప్రజామోదం సంపూర్ణంగా ఉందని కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఫలితాలే ఇందుకు నిదర్శనం అన్నారు. ఆదివారం మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన పొంగులేటి రెండేళ్ల పాలనపై స్పందించారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో వసంతంలోకి అడుగుపెడుతోందని రెండేళ్ల కాలం



తక్కువే కానీ ప్రభుత్వం సాధించిన విజయాలు మాత్రం అత్యద్భుతం అన్నారు. ధనిక రాష్ట్రాన్ని తమ స్వార్థపూరిత నిర్ణయాలతో పదేళ్లలో దివాలా తీయించి ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రాన్ని అప్పగిస్తే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెండేళ్లలో సంక్షేమ రాష్ట్రంగా అభివృద్ధి దిశలో పరుగులు పెట్టిస్తున్నామన్నారు.

02

నిన్నటి వరకు ఒక లెక్క..

## రేపటి నుంచి మరో లెక్క

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన విజయోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఇంట్రెస్టింగ్ ట్వీట్ పెట్టారు. "జాతి కోసం.. జనహితం కోసం.. గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి.. గొప్ప కార్యాలు చేయాలంటే.. మహా సంకల్పం కావాలి.. సరిగ్గా రెండేళ్ల క్రితం నాకు ఆ ధైర్యం ఇచ్చి తమ ఓటుతో గెలుపు సంకల్పాన్ని ఇచ్చి నిండు మనస్సుతో ఆశీర్వదించిన తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు.

02

# మా పెళ్లి రద్దయింది...

తెలిపారు. మరోవైపు ఆమెను వివాహం చేసుకోవాలమా పెళ్లి రద్దయింది...
నుకున్న పలాశ్ మచ్చల్ కూడా పెళ్లి రద్దు గురించి ఇన్‌స్టా స్టోరీలో రాసుకొ చ్చారు. "గత కొన్ని వారాలుగా నా జీవితం చుట్టూ చాలా ఊహాగానాలు సాగాయి. ఇలాంటి సమయంలో నేను మాట్లాడటం ముఖ్యం. నా గురించి అన్నీ గోప్యంగా ఉండాలని భావించే వ్యక్తిని. కానీ, వివాహం రద్దయిందని స్పష్టం చేయాలనుకుంటున్నా. ఈ విషయాన్ని ఇక్కడితో ముగిస్తారని భావిస్తున్నా. రెండు కుటుంబాల గోప్యతను గౌరవించి.. ముందుకు సాగేందుకు స్పేస్ ఇవ్వాలని అభ్యర్థిస్తున్నా. దేశాన్ని అత్యున్నత స్థాయిలో ఉంచేందుకు ముందుకు సాగుతా. భారత్ తరఫున మరిన్ని మ్యాచ్‌లు ఆడి ట్రోఫీలు గెలుస్తా. నాకు మద్దతిచ్చిన అందరికీ ధన్యవాదాలు. ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైంది"

**- ఇన్‌స్టా స్టోరీలో స్మృతి మంధాన జీవితంలో ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నా: పలాశ్**

"నేను జీవితంలో ముందుకు వెళ్లాలని నిశ్చయించుకున్నాను. నా వ్యక్తిగత సంబంధం నుంచి బయటకు వచ్చాను. ఆధారాల్లేని వదంతులను సులభంగా నమ్మేస్తున్న వారిని చూసి తట్టుకోవడం కష్టంగా ఉంది. ఇది నా జీవితంలో అత్యంత కష్టకాలం. సోర్స్ ఎవరో, ఏంటో ఎప్పటికీ తెలియని వదంతుల ఆధారంగా ఎవరినైనా జడ్జి చేసే సమయంలో.. ఈ సమాజం ఒక్కసారి ఆగి ఆలోచించాలి. ఇలాంటి అంశాల్లో మన మాటలు అవతలి వ్యక్తిని గాయపరుస్తాయనే విషయాన్ని గుర్తించాలి. నా ప్రతిష్ఠకు భంగం కలిగించే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసినవారిపై మా లీగల్ టీమ్ చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. ఈ కష్ట సమయంలో నా పక్షాన నిలిచినవారికి ధన్యవాదాలు"

## బెల్లీ డ్యాన్స్ వేళ మంటలు చెలరేగి.

ఆ సమయంలోనే అకస్మాత్తుగా సీలింగ్ నుంచి మంటలు మొదలయ్యాయి. దీన్ని సిబ్బంది గమనించినప్పటికీ మొదట అప్రమత్తం అయినట్లు కనిపించలేదు. క్షణాల్లోనే మంటలు పెరగడం, దట్టమైన పొగ అలముకోవడం కనిపించింది. దీంతో మ్యూజిక్‌ను నిలిపేయడంతోపాటు 'అగ్ని చెలరేగింది' అంటూ అక్కడున్న వారంతా బయటకు వెళ్లిపోయే ప్రయత్నం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

**ఇరుకైన మార్గాలు, తాటాకు అలంకరణలు..గతంలో క్లబ్ కూల్చివేతకు నోటీసులు..!**

**ప్రమాదానికి కారణమేంటీ..?**
ప్రాథమిక దర్యాప్తు ప్రకారం.. మొదటి అంతస్తులో మంటలు మొదలైనట్లు తెలుస్తోంది. ఆ సమయంలో డ్యాన్స్ ఫ్లోర్‌లో 100 మంది ఉన్నారని.. చిన్న తలుపులు, ఇరుకు మార్గం ఉండడంతో కస్టమర్లు బయటకు రాలేకపోయారని తెలిసింది. కొంతమంది గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న కిచెన్‌లోకి వెళ్లి అక్కడ చిక్కుకుపోయినట్లు ప్రత్యక్షసాక్షులు వెల్లడించారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అయితే, సిలిండర్ పేలడం వల్లే అగ్ని ప్రమాదం సంభవించిందని రాష్ట్ర పోలీసులు తొలుత పేర్కొన్నప్పటికీ.. డ్యాన్సింగ్ రూమ్‌లో మంటలు చెలరేగినట్లు ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు. ఉత్తర గోవాలోని అర్పోరాలో ఉన్న 'బర్చ్ బై రోమియో లేన్' నైట్ క్లబ్‌లో జరిగిన ఈ అగ్నిప్రమాదం పర్యటక నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ప్రమాదంలో మరణించిన 25 మందిలో నలుగురు పర్యటకులు, 14 మంది క్లబ్ సిబ్బంది ఉన్నారు. మరో ఏడుగురిని గుర్తించాల్సి ఉంది. మృతుల్లో ఝార?ండ్, అస్సాం, తదితర రాష్ట్రాలకు చెందినవారు ఉన్నట్లు తెలుస్తోంది. గోవా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. అయితే, స్వస్థలాలకు తరలించేందుకు నైట్‌క్లబ్ యజమాని ఏర్పాట్లు చేయాలని ఝార?ండ్ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి

ఈ అగ్నిప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ ఘటనలో కొందరు మృతి చెందడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నైట్‌క్లబ్‌లో అగ్నిప్రమాదం జరగడం బాధాకరమని ప్రధాని మోదీ అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదంపై గోవా సీఎం ప్రమోద్ సావంత్‌తో మాట్లాడినట్లు ప్రధాని పేర్కొన్నారు. బాధితులకు అవసరమైన సహాయక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. మోదీ తనతో మాట్లాడారని సీఎం ప్రమోద్ సావంత్ తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఆయనకు వివరించినట్లు పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు గోవా ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

గోవాలో ఘోర అగ్నిప్రమాదం.. సిలిండర్ పేలి 25 మంది మృతి
ఉత్తర గోవా అర్పోరాలోని రోమియో లేన్‌లోని ప్రముఖ నైట్‌క్లబ్‌లో శనివారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 25 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మంది గాయపడినట్లు సమాచారం. బాధితుల్లో నలుగురు పర్యాటకులు కాగా.. 14 మంది సిబ్బంది ఉన్నట్లు ప్రాథమిక నివేదికలు వెల్లడిస్తున్నాయి. మిగిలిన వారి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. సిలిండర్ పేలడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. రాత్రంతా సహాయక చర్యలు కొనసాగాయి. బాధితులను గుర్తించి, వారి కుటుంబాలకు సమాచారం ఇచ్చేందుకు అధికారులు ప్రయత్నాలు చేపట్టారు. క్లబ్‌ను సీజ్ చేసి నిర్వాహకులను ప్రశ్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. క్లబ్‌లో భద్రతా చర్యలకు సంబంధించి దర్యాప్తు జరుపుతామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.


## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదు



: వైస్సార్సీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదైంది. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి నియోజక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని నెల్లూరు జిల్లా వెంకటాచలం పీఎస్ లో ఫిర్యాదు అందడంతో కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదు చేసారు పోలీసులు. చవటపాలెం సొసైటీ ఛైర్మన్ రాధాకృష్ణమనాయుడు ఈ ఫిర్యాదు చేసారని సమాచారం. కాగా ఇటీవల దిత్వా తుఫాను నేపథ్యంలో సోమిరెడ్డి రైతులను నిర్లక్ష్యం చేసారంటూ కాకాణి శనివారం తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అలాగే నకిలీ మద్యం కేసులో ఫైళ్లు మాయం చేసారని కాకాణిపై ఆరోపణలున్నాయి.

## అల్లూరి ఏజెన్సీలో భయానక ఘటన

### నిద్రిస్తున్న వ్యక్తిపై ఎలుగుబంటి దాడి



**అల్లూరి:** అల్లూరి ఏజెన్సీలో అల్లూరి ఏజెన్సీలో భయానక ఘటన చోటుచేసుకుంది. నిద్రిస్తున్న వ్యక్తిపై ఎలుగుబంటి దాడి చేసింది. తీవ్రంగా గాయపరిచింది. అరకులోయ మండలం ఇరగాయి పంచాయితీలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఉరుములు గ్రామానికి చెందిన జన్ని అప్పారావు అనే గిరిజనుడు గ్రామ సమీపంలోని కొండపై పంట వేశాడు. శనివారం రాత్రి పంటకు కాపలాగా పడుకున్నాడు. రాత్రి 12 గంటల ప్రాంతంలో ఓ ఎలుగుబంటి పంట పొలం దగ్గరకు వచ్చింది. నిద్రిస్తున్న అప్పారావుపై విచక్షణా రహితంగా దాడి చేసింది. తల, చేతులపై బలంగా చీరింది. దీంతో అప్పారావు గట్టిగా కేకలు వేస్తూ అక్కడినుంచి కొండ కిందకు పరుగులు తీశారు. అతడ్ని గుర్తించిన స్థానికులు వెంటనే 108 సాయంతో పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. అప్పారావు పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది.

పెరిగిన ఎలుగుబంటి దాడులు..

తెలుగు రాష్ట్రాల్లో ఎలుగుబంట్ల దాడులు బాగా పెరిగిపోయాయి. కొద్దిరోజుల క్రితం శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్లిన ఓ యువకుడిపై ఎలుగుబంటి దాడి చేసింది. హటేకేశ్వరం గిరిజనగూడేనికి చెందిన చిన్నదేవయ్య అనే యువకుడు శ్రీశైలం దర్శనానికి వెళ్లాడు. ఈ నేపథ్యంలోనే అతడిపై ఎలుగుబంటి దాడి చేసింది. స్థానికులు అతడ్ని సున్నిపెంట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## నిన్నటి వరకు ఒక లెక్క.. రేపటి నుంచి మరో లెక్క

**హైదరాబాద్, (నినాదం):**
తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి(%జవీ% ప్రజాపాలన విజయోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఇంట్రెస్టింగ్ ట్వీట్ పెట్టారు. "జాతి కోసం.. జనహితం కోసం.. గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి.. గొప్ప కార్యాలు చేయాలంటే.. మహా సంకల్పం కావాలి.. సరిగ్గా రెండేళ్ల క్రితం నాకు ఆ ధైర్యం ఇచ్చి తమ ఓటుతో గెలుపు సంకల్పాన్ని ఇచ్చి నిండు మనస్సుతో ఆశీర్వదించిన తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు.

ఈ రెండేళ్ల ప్రస్థానంలో అనునిత్యం అహర్నిశలూ అవనిపై తెలంగాణను శిఖరాగ్రాన నిలిపేందుకు తపనతో శ్రమించాను. గత పాలన శిథిలాల కింద కొనఊపిరితో ఉన్న నవతరానికి కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోశాం. రుణభారంతో వెన్ను విరిగిన రైతుకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపాం. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థిక మద్దతు ఇచ్చి అదానీ, అంబానీల లెక్క వ్యాపారరంగంలో నిలిపాం. బలహీనవర్గాల వందేళ్ల ఆకాంక్షలను కుల లెక్కలతో కొత్త మలుపులు తిప్పాం. వర్గీకరణతో మాదిగ సోదరుల ఉద్యమానికి నిజమైన సార్థకత చేశాం. చదువొక్కటే బతుకు తెరువుకు బ్రహ్మాస్త్రం అని నమ్మి.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణ యజ్ఞానికి పునాదులు వేశాం. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టాం.

స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం మూల సిద్ధాంతంగా ముందుకు సాగుతున్నాం. "జయ జయహే తెలంగాణ" అన్న ప్రజాకవి అందెశ్రీ గేయానికి, జన ఆకాంక్షల మేరకు అధికారిక గుర్తింపు ఇచ్చాం. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం, రూ.500 కే గ్యాస్, సన్న ధాన్యానికి రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే గొప్ప పథకాలన్నీ ఈ రెండేళ్ల సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలు. నేటి అవసరాలు తీర్చి, పేదల సంక్షేమం కూర్చి ఇదే అద్భుతం అని మేం సరిపెట్ట లేదు. స్వతంత్ర భారత ప్రయాణం వందేళ్ల మైలురాయికి చేరే సందర్భం 2047 నాటికి మన తెలంగాణ ఎట్లుండాలి.. ఎక్కడ ఉండాలో లోతైన మథనంతో మార్గదర్శక పత్రం సిద్ధం చేశాం.

గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు మేం ప్రాణం పోశాం. ప్రపంచ వేదికపై రీ సౌండ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. భారత దేశ గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణను మార్చడానికి సర్వం సిద్ధం చేశాం. భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క. నిన్నటి వరకు ఒక లెక్క.. రేపటి "తెలంగాణ గ్లోబల్ సమ్మిట్" తర్వాత మరో లెక్క.. నిన్న, నేడు, రేపు.. మీ ఆశీర్వాదమే నా ఆయుధం. మీ ప్రేమాభిమానాలే నాకు సర్వం. మీ సహకారమే నాకు సమస్తం. తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకు.. ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకు.. "%జుజూాచీ+ూచీూ =×ూ×చీ+%" కు తిరుగు లేదు. అందరికీ ప్రజా పాలన రెండేళ్ల విజయోత్సవ శుభాకాంక్షలు అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

మారణాయుధాలతో.. బస్సు డ్రైవర్ పరిస్థితి విషమం

నెల్లూరు, డిసెంబర్ 07: నెల్లూరులో మరో దారుణం చోటు చేసుకుంది. నక్కలోళ్ల సెంటర్ వద్ద సిటీ బస్సు డ్రైవర్, కండెక్టర్‌పై ఆదివారం దుండగులు మారణాయుధాలతో దాడి చేశారు. డ్రైవర్ మన్సూర్ గొంతు కోశారు. అలాగే బస్సు కండక్టర్ సలీమ్‌పై దాడి చేశారు. అనంతరం దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికులు వెంటనే స్పందించి.. వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ మన్సూర్ పరిస్థితి విషమంగా ఉందని

# గోవిందమాల భక్తులను అన్నమయ్య బాటలో అనుమతించాలి

## పేర్ని నాని

**అమరావతి, (నినాదం):**
గోవిందమాల భక్తులను అన్నమయ్య బాటలో అనుమతించాలని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని ప్రభుత్వాన్ని కోరారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన మాట్లాడుతూ స్వామివారి మీద ఏకాగ్రమైన భక్తితో చాలా మంది భక్తులు గోవిందమాల వేసుకుంటారన్నారు. వారంతా కాలినడకన తిరుమల కొండకు నడుచుకుంటూ వస్తారన్నారు. అందులో అన్నమయ్య కాలిబాట ఎంతో పురాతనమైందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ మార్గాన్ని మూసివేయడం బాధాకరమన్నారు. గోవిందమాల వేసుకున్న భక్తులు అన్నమయ్య బాట గుండా రానిస్తే బాగుండేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కొన్ని శతాబ్దాల నుంచి ఉన్న మార్గం అని.. తాళ్లపాక అన్నమయ్య నడిచినప్పటి నుంచి ఎంతో ప్రాశస్త్యం పొందిందని వివరించారు. నాటి నుంచి విరివిగా భక్తులు కాలినడక ఆ మార్గంలో వస్తున్నారన్నారు. తిరుమల శ్రీవారంటే భావోద్వేగం అన్నారు. గోవింద మాలధారులు అటుగా రావడం సెంటిమెంట్ అని పేర్కొన్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు ఈ విషయంపై పునరాలోచించాలని కోరారు. ఏనుగుల గుంపు తిరుగుతున్నందుకు మూసివేశారుఅన్నమయ్య కాలిబాట మార్గంలో తుంబుర, నారద తీర్థాలు కూడా వస్తాయి. గతంలో టీటీడీ ఛైర్మనుగా ఆకేపాటి చెంగల్ రెడ్డి ఉన్నప్పుడు అన్నమాచార్యుల కాలిబాటను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.



రాజంపేటకు చెందిన వివిధ వర్గాల వారితో సర్వే చేయిస్తూ తాళ్లపాక నుంచి తిరుమలకు కాలిబాటలో రావాలని సూచించారు. ఆ క్రమంలో స్థానికులు కుక్కలదొడ్డి నుంచి తిరుమలకు నడకదారిలో చేరుకొని పరిస్థితులను పరిశీలించారు. అయితే అటవీ ప్రాంతం కావడం వల్ల అభివృద్ధి పనులకు ఆస్కారం ఏర్పడలేదు. తిరుమల కొండ నుంచి ఈ దారి 15 కిలో మీటర్లు ఉంటుంది. చెట్లు, చేమలు, రాళ్ల రప్పలతో ఆహ్లాదకర వాతావరణం అందిస్తోంది. అయితే ప్రత్యేకంగా రోడ్డు వంటి సౌకర్యాలు ఏమి లేవు. తిరుమల నుంచి కుక్కల దొడ్డి వరకు రోడ్డు నిర్మించాలని భక్తులు కోరుతున్నారు. గత ప్రభుత్వంలో అన్నమయ్య కాలిబాటను ఏర్పాటు చేసేందుకు నిధులను కూడా కేటాయించారు. కానీ గత మూడు నెలల క్రితం కుక్కల దొడ్డి ప్రాంతంలో ఏనుగుల గుంపు దాడి చేయగా కొందరు మరణించారు. ఈ క్రమంలో అటవీ శాఖ అధికారులు అన్నమయ్య బాటను మూసివేశారు.

### సంక్షోభంలో రాష్ట్రాన్ని అప్పగిస్తే

# సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏ వర్గాన్ని విస్మరించకుండా అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. రెండేళ్ల పాలనకు ప్రజామోదం సంపూర్ణంగా ఉందని కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఫలితాలే ఇందుకు నిదర్శనం అన్నారు. ఆదివారం మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన పొంగులేటి రెండేళ్ల పాలనపై స్పందించారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో వసంతంలోకి అడుగుపెడుతోందని రెండేళ్ల కాలం తక్కువే కానీ ప్రభుత్వం సాధించిన విజయాలు మాత్రం అత్యద్భుతం అన్నారు. ధనిక రాష్ట్రాన్ని తమ స్వార్థపూరిత నిర్ణయాలతో పదేళ్లలో దివాలా తీయించి ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రాన్ని అప్పగిస్తే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెండేళ్లలో సంక్షేమ రాష్ట్రంగా అభివృద్ధి దిశలో పరుగులు పెట్టిస్తున్నామన్నారు.

రెండేళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన నాడు ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను చక్కదిద్ది దేశానికే ఆదర్శంగా ప్రజారంజక పాలన సాగిస్తున్నాం. ఎక్కడలేని ఎవరూ ఊహించని అభివృద్ధి సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి వాటిని దిగ్విజయంగా అమలు చేస్తున్నామన్నారు. సన్నబియ్యం ఇందిర ఇండ్లు దేశానికి దిక్సూచిగా నిలిచాయి. ఏ రంగాన్ని విస్మరించకుండా ఏ ఒక్క వర్గం నిరాధారణకు గురికాకుండా అభివృద్ధి సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రగతి రథం పరుగులు తీస్తోందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టామని వీటిలో నాలుగు గ్యారంటీలను అమలు చేశామన్నారు. మిగిలిన రెండు గ్యారంటీలలో కొన్నింటిని పాక్షికంగా అమలు చేశామని ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఈ రెండు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయలేదని చెప్పారు. అయినా వాటిని ప్రజలకు అందించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఎన్నికల్లో హామీలు ఇవ్వకపోయినా ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేశామని వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నామని చెప్పారు. ఆర్థికవృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్?తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు.

ఒకవైపు ప్రపంచ నగరాలతో పోటీ పడే లక్ష్యాలను నిర్దేశించుకొని మరోవైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తూ, ద్విముఖ వ్యూహంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోందని పొంగులేటి చెప్పారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను రెండేళ్లలో దేశానికి రోల్‌మోడల్‌గా నిలబెట్టామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి ఉందన్న విషయం ఇప్పటి జరిగిన ఉప ఎన్నికలే రుజువు చేస్తున్నాయని. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను రిఫరెండమ్ అని బీఆర్ఎస్ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేసుకుంటే మా ప్రభుత్వానికి, సిఎం రేవంత్‌రెడ్డి పాలనకు ఎన్ని మార్కులు ఇవ్వవచ్చో అందరికీ అర్థం అవుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఈ రెండేళ్లలో రెవెన్యూ, హౌసింగ్, సర్వే తదితర విభాగాలలో విప్లవాత్మక మార్పుల తీసుకువచ్చామని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో భూ సమస్యలను వీలైనంతవరకు తగ్గించడం, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం తమ ప్రభుత్వం ముందున్న ప్రథమ లక్ష్యం అన్నారు. ఇప్పటికే ఈ లక్ష్యం దిశగా తాము చేపట్టిన చర్యలు విజయవంతంగా అమలు అవుతున్నాయని చెప్పారు.

## ఇండిగో సంక్షోభం..

సమస్యకు కారణమైన అంశాలపై చర్చలు జరిపినట్లు తెలిపింది. సీఈవో, బోర్డు సభ్యులు కలిసి క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొంది. సంక్షోభం నుంచి బయటపడటంతో పాటు ఇండిగో విమాన సర్వీసుల పునరుద్ధరణకు ఈ గ్రూప్ చర్యలు తీసుకుంటుందని తెలిపింది. ఇదే క్రమంలో సంక్షోభ సమయంలో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులకు అండగా ఉండేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించింది. రద్దయిన విమానాలకు సంబంధించిన రీఫండ్‌లు, రీషెడ్యూలింగ్‌లపై మినహాయింపులు ఇచ్చేందుకు బోర్డు సభ్యులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని పేర్కొంది.

## 11న కడప మేయర్ ఎన్నిక..

**హైకోర్టులో మాజీ మేయర్ లంచ్ మోషన్ పిటిషన్**



**కడప :** కడప మేయర్ ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. అవినీతి ఆరోపణలపై మేయర్ సురేశ్‌బాబును తొలగించిన విషయం తెలిసిందే.అయితే కొత్త మేయర్ ఎన్నికకు ఇటీవల ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో సురేశ్ బాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ధర్మాసనం 9న విచారణ చేపట్టనుంది. మరోవైపు ఈ నెల 11న మేయర్ ఎన్నిక జరిపేందుకు కడప జిల్లా జాయింట్ కలెక్టర్ సైతం నోటిఫికేషన్ ఇచ్చారు. కార్పొరేటర్లతో సమావేశం నిర్వహిస్తున్నామని ప్రతి ఒకరూ రావాలని సూచించారు. సురేశ్ బాబు తొలగింపుతో కడప కార్పొరేషన్‌కు తాత్కాలిక మేయర్‌గా డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగాన్ని ఎంపిక చేశారు.

అమెరికాలో మరోసారి

## అగ్నిపర్వతం బద్దలు..

అమెరికాలో మరోసారి అగ్నిపర్వతం బద్దలు అయింది.



హవాయి ద్వీపం లోని ప్రసిద్ధి చెందిన కిలోవేయ అగ్నిపర్వతం మళ్లీ రగులుతోంది. తాజాగా సంభవించిన విస్ఫోటనంలో లావా 30 మీటర్లు (సుమారు 100 అడుగులు) ఎత్తుకు ఎగసిపడి భయంకర దృశ్యాలు సృష్టించింది. భారీ ఉష్ణోగ్రతతో ఉబుకిన లావా, ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన రిమోట్ కెమెరాకు చేరుకుని దుమ్ముతో కప్పివేసి, చివరకు కెమెరాను పూర్తిగా నిలిపేసింది.

ఈ దృశ్యాలను రికార్డ్ చేస్తున్న జియలాజికల్ సర్వే కెమెరా మొదట గ్లిచ్ అవుతూ కనిపించగా, కొద్ది సేపటికే పూర్తిగా ఆఫ్‌లైన్‌కి వెళ్లిపోయినట్లు అధికారులు తెలిపారు. ప్రపంచంలో అత్యంత చురుకైన అగ్నిపర్వతాలలో ఒకటైన కిలోవేయ గత సంవత్సరం డిసెంబర్ నుంచి ఇప్పటివరకు 38 సార్లు విస్ఫోటనం చెందింది. ఈ సందర్భంగా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని హవాయి వల్కేనోస్ నేషనల్ పార్క్ అధికారులు తెలిపారు. అగ్నిపర్వతం చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రమాద సూచనలు జారీ చేశారు. సందర్శకులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు

## శాప్‌తో ఏసీఏ కలిసి అన్ని క్రీడలు ప్రోత్సహించేలా కృషి: ఎంపీ కేశినేని చిన్ని

విజయవాడ, : విజయవాడ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్)తో కలిసి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) తరఫున అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తామని విజయవాడ ఎంపీ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని స్పష్టం చేశారు. ఆదివారం విజయవాడలో యోనెక్స్ -సన్ రైజ్ 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ లోగో, పోస్టర్‌ను ఎంపీ కేశినేని శివనాథ్‌తోపాటు శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్, ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ పి. అంకమ్మ చౌదరి ఆవిష్కరించారు.
అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. యువతలో స్ఫూర్తి నింపేందుకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో ఇలాంటి నేషనల్ లెవల్ గేమ్స్ కాంపిటేషన్స్



మరెన్నో జరగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో నలుమూలల క్రీడా పోటీలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని వివరించారు. ఏసీఏ తరఫున మంగళగిరి క్రికెట్ స్టేడియంతో పాటు, ఇంకొన్ని స్టేడియాల్లో అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా బాడీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.
క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించటంలో సీఎం చంద్రబాబు ముందుంటారని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. బ్యాడ్మింటన్ అంటే తెలుగు వారు అనే గుర్తింపు రావటానికి కారణం సీఎం చంద్రబాబు నాయుడని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విజయవాడలో డిసెంబర్ 22 నుంచి 28 వరకు యోనెక్స్ -సన్ రైజ్ 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ జరుగుతుందని శాప్ ఛైర్మన్ రవినాయుడు వివరించారు.

# ప్రజా వంచన' పాలనపై ఉద్యమించండి..

### మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో సంచలన లేఖ

వికసిత్ భారత్ పేరుతో కార్పొరేట్ మనువాద ఆర్ఎస్ఎస్-బీజేపీ ఫాసిస్ట్ ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లు రద్దు కోసం ఈనెల 26న ప్రతిపక్షాలు నిర్వహించ తలపెట్టిన అఖిల భారత నిరసన కార్యక్రమాల్లో వేలాదిగా పాల్గొని పోరాడాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) తెలంగాణ అధికార ప్రతినిధి జగన్ పేరుతో తాజాగా ఓ లేఖ విడుదల చేసింది. బిహార్ ఎన్నికల అనంతరం శ్రమ నీతి-2025 పేరుతో కేంద్రం నాలుగు కార్మిక కోడ్లను (%ఞుఎశీతీ జశీసవం%) అమల్లోకి తీసుకువచ్చిందని ఇవి రాజ్యాంగంలోని 14,16,23 ఆర్టికల్స్ ను ఉల్లంఘించడమేనని ఈ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర కార్మిక ఉద్యమాన్ని బలహీనపరచి, విచ్ఛిన్నం చేసేందుకే మనువాదులు ఈ కోడ్ లను తెచ్చారని ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతునన్న పార్లమెంట్ సమావేశాల్లో అణుశక్తి బిల్లు-2025 ద్వారా అణుశక్తి ఉత్పాదనను, పంపకాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పబోతున్నారని ఆదివాసీ, దళిత, వెనుకబడిన వర్గాల, అగ్రకులాల్లోని పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందకుండా చేసేందుకు యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్?సీఈఆర్?టీలను రద్దు చేసి విద్యా కమిషన్ ను (హిందూస్థాన్ ఎడ్యుకేషన్ కమీషన్) ఏర్పాటు చేయబోతున్నారని ఆరోపించారు. ఎలక్ట్రిసిటీ బిల్లు ద్వారా విద్యుత్ ను పూర్తిగా ప్రైవేట్ పరం చేయడం, బ్యాంకుల విలీన చేసి వాటిని కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేయబోతున్నారని లేఖలో పేర్కొన్నారు.

ఆందోళనలను కఠినంగా అణచివేసేలా ఆదేశాలు:

గత నెల 28, 29, 30 తేదీలలో రాయ్‌పూర్‌లో మోడీ, అమిత్ షా నాయకత్వాన రాయ్?పూర్?లో నిర్వహించిన డీజీపీలు, పారామిలటరీ దళాల అధిపతుల సమావేశంలో పోలీస్ వ్యవస్థలను బలోపేతం చేసి, కార్పొరేట్ శక్తుల 'వికసిత భారత్' నిర్మాణానికి అడ్డు తగలకుండా ప్రజల, పౌర సమాజం, రాజకీయ పార్టీల నుండి వచ్చే ఆందోళనలను కఠినంగా అణచివేయాలని నిర్ణయాలు తీసుకున్నారని ఈ లేఖలో జగన్ గుర్తు చేశారు. ఈ పరిణామాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఇది ప్రజల రాజ్యాంగ హక్కులను కాలరాసే చర్యగా అభివర్ణించారు. మోడీ ప్రభుత్వ హయాంలో ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల సంపద పెరుగుతుంటే ప్రభుత్వ అప్పులు పెరుగుతున్నాయని ఆరోపించారు.

ప్రతిపక్ష పార్టీలలో నిరాశలోకి నెట్టే ప్రయత్నం:

ప్రస్తుత పాలనలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పేరు చెప్పుకుంటూ ఎజెండాను చట్టాలుగా అమలు చేస్తున్నారని, దీని వల్ల దళిత, ఆదివాసీ, బహుజనుల, ప్రగతిశీల శక్తులపై దాడులు తీవ్రతరం అవుతున్నాయని జగన్ పేర్కొన్నారు. ఇటీవల వెలువడిన బిహార్ ఎన్నికల ఫలితాలు కేవలం ఒక 'ఫార్స్' అని నిరూపించాయని, ఎలక్షన్ కమీషన్, కోర్టులు, %జదీ×, చీ×ూ% వంటి అన్ని సంస్థలు బీజేపీ నియంత్రణలోకి వెళ్లిపోయాయని విమర్శించారు. త్వరలోనే 130వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రతిపక్షాల ముఖ్యమంత్రులు, మంత్రులను తొలగించే కార్యక్రమం కూడా చేయవచ్చని పేర్కొన్నారు. బిహార్ లో ఎస్ఐఆర్ ద్వారా ఎన్డీయే అధికారంలో గెలుపొందారని, హర్యానా, మహారాష్ట్రలో ఎస్ఐఆర్ జరపకుండా గెలుపొంది తాము ఏ విధంగానేనా కూడా గెలుస్తామని నిరూపిస్తున్నారని తద్వారా ప్రతిపక్ష పార్టీలలో నిరాశను తీసుకువచ్చి విచ్ఛిన్న చేసే విధంగా వారి ధోరణి ఉందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పెట్టుబడి, మార్కెట్ శక్తుల చేతుల్లో బందీ అయిందని విదేశీ మదుపరులు షేర్ మార్కెట్ లోని తమ పెట్టుబడులను విదేశాలకు తరలించుకుపోవడం, ట్రంప్ మన ఎగుమతుల మీద భారీగా సుంకాలు విధించడం వల్ల రుపాయి విలువ మరింత పతనమైందని పేర్కొన్నారు. దీని వల్ల ఇంధనం, వంట నూనె, ఎల్ పీజీ ధరలు పెరిగి పేద మధ్యతరగతి వర్గం మీద భరించలేని భారం పడనుందని పేర్కొన్నారు.

తెలంగాణ పత్తి రైతులకు నష్టం:

మోడీ ప్రభుత్వం ట్రంప్ కు లొంగిపోయి అమెరికా నుంచి పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ పంటలతో పాటు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకునేందుకు ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. దీన్ని వల్ల తెలంగాణ పత్తి రైతాంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటించిన ధరల ప్రకారం కూడా పత్తి కొనుగోళ్లు సీసీఐ చేపట్టడం లేదని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీ మీద ఒత్తిడి తెచ్చి అదానీ కంపెనీల్లో 45 వేల కోట్ల రూపాయల షేర్లను కొనిపించిందని ఈ విధంగా దేశ ఆర్థిక వ్యవస్థ రోజు రోజుకు కార్పొరేట్ల కంట్రోల్ లోకి పోతుంటే మరో వైపు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఆదివాసీ, దళిత, పేద కులాల ప్రజల మీద దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కులవ్యవస్థ భారత దేశంలో ప్రగతిశీల పాత్ర పోషించిందని మధ్యప్రదేశ్ బీజేపీ ప్రభుత్వం హైకోర్టులో అఫిడవిట్ ను కూడా దాఖలు చేసిందని విమర్శించారు.

ఐఏఎస్, ఐపీఎస్ లను లొంగతీసుకుంటున్నారు:

మోడీ ప్రభుత్వం ఐఏఎస్, ఐపీఎస్, క్లాస్ -1 అధికారులను లొంగతీసుకుని తమ ఎజెండాను అమలు చేయిస్తున్నారని జగన్ ఆరోపించారు. మాట వినని అధికారులను అవినీతి ఆరోపణలు, ఇతర కారణాలు చెప్పి ఈ 11 ఏళ్లలో 1500లకు పైగా అధికారులను సర్వీస్ నుంచి తొలగించారని మరెంతో మంది అధికారులపై కేసులు పెట్టారని ఆరోపించారు. హర్యాణా కేడర్ కు చెందిన దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య ఈ పరిస్థితులకు ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇంతటి ప్రమాదకర పరిస్థితులు ఉన్న కారణంగా కార్మికులు, రైతాంగం, విద్యార్థులు, మేధావులు, మహిళలు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, రచయితలు, కళాకారులు, జర్నలిస్టులు, సంఘాలు, అన్ని పార్టీలు ఈ ఆధునిక మనువాదులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# సర్పంచులకు మద్దతు ఇస్తారా దెబ్బ తీస్తారా?

**నిర్మల్ జిల్లా రాజకీయాల నడుమ కార్యకర్తల గందరగోళం**



**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్ 7(నినాదం):** నిర్మల్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ, ప్రధాన పార్టీల అంతర్గత నిర్మాణాలు మరియు స్థానిక వర్గ సమీకరణాల మధ్య పెరిగిన సంక్లిష్టమైన వైరుధ్యాలకు దర్పణం పడుతోంది. జిల్లాలో రెండు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపిల అధ్యక్ష పీఠాలు ఒకే నియోజకవర్గానికి పరిమితం కావడం అనేది ఈ రాజకీయ క్షేత్రాన్ని తలకిందులు చేసింది. ఈ అసాధారణ పరిస్థితి, స్థానిక సర్పంచ్ ఆశావహులకు దైన్యం (%వీఅంవతీఎ%) మిగులుస్తోంది. పోలింగ్ తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ, ఎన్నికల బరిలో నిలబడిన అభ్యర్థులలో భయం , వ్యూహాత్మక అభద్రతా భావం పతాక స్థాయికి చేరుస్తున్నాయి. బిజెపి,కాంగ్రెస్, బీఆర్ఎస్ ఈ మూడు పార్టీలలోని జిల్లా, నియోజకవర్గ స్థాయి కీలక నేతలు, తమ అంతర్గత విభేదాల పర్యవసానంగా, "ఎవరికి వారే యమునా తీరే" అనే వ్యూహాన్ని అనుసరించడం, కింది స్థాయిలో నామినేషన్లు దాఖలు చేసిన కార్యకర్తలను సంపూర? అయోమయంలోకి నెట్టింది. పెద్దల నుండి ప్రచార సహకారం లేకపోవడం, ఆర్థిక మద్దతు నిలిచిపోవడం, కనీసం నియోజకవర్గ నాయకత్వం దగ్గరకు కూడా తీసుకోకపోవడం వంటి నిర్లక్ష్య వైఖరితో, అభ్యర్థులు నిధుల కొరతతో తీవ్ర ఆందోళనకి గురవుతున్నారు. ఒకే స్థానానికి పలువురు పోటీ పడుతుండటం వలన, ఏ పార్టీ తమ నామినేషన్‌ను అధికారికంగా ఆమోదిస్తుంది అనే విషయంలో స్పష్టత లేక, అభ్యర్థులు ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఈ సమన్వయ లోపం స ృష్టించిన డెడ్‌లాక్ జిల్లా రాజకీయ నాయకత్వానికి, ప్రత్యేకించి సిట్టింగ్ ఎమ్మెల్యేలకు, అగ్నిపరీక్షగా మారింది.

**నిర్మల్ రాజకీయ చిత్రం..వర్గ విభేదాల లోతైన విశ్లేషణ**

నిర్మల్ జిల్లాలో మొత్తం 18 మండలాలు, 400 గ్రామపంచాయతీలు మరియు 3,368 వార్డు సభ్యులకు ఎన్నికలు మూడు విడతల్లో (ఈనెల 11, 14, 17) జరగనున్నాయి. జిల్లాలో నిర్మల్, ఖానాపూర్, ముధోల్ నియోజకవర్గాలు ఉండగా, ఈ మూడు పార్టీల స్థానిక శక్తులు రెండు లేదా మూడు వర్గాలుగా చీలిపోయి, సర్పంచ్ ఎన్నికల్లో పరస్పర పోటీకి సిద్ధమవుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మక రాజకీయ పరీక్షగా భావిస్తోంది. పార్టీ రహిత ఎన్నికలు అయినప్పటికీ, మద్దతుదారులను గెలిపించే బాధ్యతను అధిష్టానం కింది స్థాయి కమిటీలపై మోపింది. అయితే, ఈ వర్గ విభేదాలు, క్షేత్రస్థాయి ఎన్నికల వ్యూహాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి.

**నియోజకవర్గాల వారీగా పార్టీల అంతర్గత ఘర్షణ**

కాంగ్రెస్ పార్టీలో నిర్మల్ నియోజకవర్గంలో మాజీ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు వర్గానికి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అనుచరుల వర్గానికి మధ్య తీవ్ర వర్గ సంఘర్షణ నడుస్తోంది. ముధోల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్, తాజా మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలాచారి అనుచరుల మధ్య అధిపత్య పోరు కనిపిస్తోంది. ఖానాపూర్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌పై మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్ అనుచరులు తమకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ రాజకీయ ఒత్తిడిని పెంచుతున్నారు. ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలోనూ ఈ అంతర్గత సంఘర్షణ తప్పడం లేదు. బీజేపీలో పాత మరియు కొత్త తరం నాయకుల మధ్య వైరం ఏర్పడి, గ్రామాల్లో రెండు గ్రూపుల మద్దతుదారులు నామినేషన్లు దాఖలు చేశారు. ముధోల్‌లో ఎమ్మెల్యే రామారావు పటేల్, ఆయన సోదరుడు మోహన్ పటేల్ ఒక వర్గానికి మద్దతునివ్వగా, పాత సీనియర్ నాయకులు మరో వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఖానాపూర్ బీజేపీలో రితీష్ రాథోడ్, అశోక్ మధ్య విభేదాలు ఉన్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా బీజేపీలో కొన్ని గ్రామాల్లో హిందుత్వ వాదం ఆధారంగా మద్దతు కోసం పట్టుబట్టడం సమన్వయ ప్రయత్నాలకు మరింత సవాలు విసురుతోంది. బీఆర్ఎస్‌లో పోటీ కొంత తక్కువగా ఉన్నా, గ్రామాల్లో పలుకుబడి ఉన్న నేతలు తమ అద ృష్టాన్ని పరీక్షించుకునేందుకు ఏకతాటిపై వచ్చి గట్టి పోటీకి సిద్ధమవుతున్నారు.

**సమన్వయ వైఫల్యం, భవిష్యత్ పరిణామాలు**

గ్రామపంచాయతీ ఎన్నికలకు ముందే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ అన్ని పార్టీలలో ఒక పెద్ద రాజకీయ పంచాయతీగా మారింది. పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీ గుర్తు రహిత ఎన్నికలను తమ వ్యక్తిగత రాజకీయ బలాన్ని నిరూపించుకునే వేదికగా చూస్తున్నారు. అన్ని పార్టీలలో ఒకే పదవికి ఇద్దరు లేదా ముగ్గురు పోటీ చేయడంతో, నేతలు బుజ్జగింపులు, రాజీ కుదిర్చే ప్రయత్నాలు చేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు రాజకీయ సమీకరణాలను బేరీజు వేసుకొని రాజీ కుదిర్చే మార్గాన్ని చేపడుతున్నప్పటికీ, అనేక ప్రాంతాల్లో ఈ ప్రయత్నాలు వ్యతిరేక ఫలితాలను ఇస్తున్నాయి, కింది స్థాయి కార్యకర్తలు నేతల ఆదేశాలను పాటించడం లేదు. ?బీఆర్ఎస్‌లో ఇద్దరు అభ్యర్థులు ఉంటే, సర్పంచ్‌గా ఒకరు, ఎంపీటీసీగా మరొకరు పోటీ చేయాలనే రాజీ మార్గాన్ని అమలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే, పార్టీ నేతలు తీసుకున్న ఈ అంతర్గత రాజీ నిర?యాలు క్షేత్రస్థాయి కార్యకర్తలు ఎంతవరకు అంగీకరిస్తారు అనేది నామినేషన్ల ఉపసంహరణ తర్వాతే స్పష్టమవుతుంది. ఈ ఎన్నికలలోని వర్గ రాజకీయాలు, భవిష్యత్తులో ఆయా పార్టీల అంతర్గత నిర్మాణం, నాయకత్వ స్థిరత్వం మరియు నియోజకవర్గాలలో పట్టుపై తీవ్రమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

# సెంట్రల్ బ్యాంక ఆఫ్ ఇండియా - ఎస్ఈఆర్‌పి తెలంగాణ మధ్య కీలక ఒప్పందం



**హైదరాబాద్,(నినాదం):** తెలంగాణలోని స్వయం సహాయక బృందాలకు(ఎస్.హెచ్.జి) ఆర్థిక సహాయం అందించే దిశగా సెంట్రల్ బ్యాంక ఆఫ్ ఇండియా (సి.బి.ఐ) ఒక కీలక ముందడుగు వేసింది. సెంట్రల్ బ్యాంక ఆఫ్ ఇండియా, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలోని సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (ఎస్.ఈ.ఆర్.పి) మధ్య ఆదివారం ఒక అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యు) కుదిరినట్లు సీబీఐ ఓ ప్రకటనలో తెలిపింది.. సెంట్రల్ బ్యాంక ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ ధరసింగ్ నాయక, ఎస్.ఈ.ఆర్.పి తెలంగాణ సీఈఓ దివ్య దేవరాజన్, ఐఏఎస్‌లు ఒప్పందంపై సంతకం చేసినట్లు బ్యాక తెలిపింది. ఈ ఒప్పందం ద్వారా, సెంట్రల్ బ్యాంక ఆఫ్ ఇండియాకు అర్హతగల ఎస్.హెచ్.జిల వివరాలు (లీడ్స్) ఎస్.ఈ.ఆర్.పి నుండి లభిస్తాయనీ, దీనివల్ల ఆ బృందాలకు సులభంగా పొదుపు ఖాతాలు (సేవింగ్స్అకౌంట్స్) తెరవడం, అవసరమైన రుణసహాయం అందించడం సాధ్యమవుతుందని వివరించింది. తెలంగాణలోని గ్రామీణ పేదరిక నిర్మూలనకు , స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు ఈ సహకారం ఎంతగానో ఉపయోగపడుతుందని సెంట్రల్ బ్యాంక ఆఫ్ ఇండియా తెలిపింది.

# ధరవత్ తండాకు ఒకే ఒక సర్పంచ్ నామినేషన్



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 07(నినాదం) :** మరిపెడ మండలంలోని ధరావత్ తండా గ్రామ పంచాయతీకి ఒకే నామినేషన్ రావడంతో సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ధరావత్ తండాకు చెందిన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి దరావత్ తేజ ఒక్కడే నామినేషన్ దాఖాలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు,ఉపసంహరణ తర్వాత వార్డు స్థానాలు కుడా ఏకగ్రీవం కానున్నాయి.

# పల్లెల్లో ఎన్నికలు.. పట్టణాల్లో యువత

**ఉన్నత విద్య కోసం నగరాలకు..**

**సెలవులు ప్రకటించని విద్యాసంస్థలు**

**ఓటు' వినియోగంపై ఆందోళన**



**కోదాడ,నినాదం:** పంచాయతీల్లో ఎన్నికలు జరుగుతుంటే.. అత్యధిక మంది యువ ఓటర్లు పట్టణాల్లోనే ఉన్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్నత విద్య చదువుతున్న వారంతా 18 ఏళ్లకు పైబడి ఉన్న వారే. వారంతా పంచాయతీ ఎన్నికల్లో ఓటు వినియోగించుకోవడంపై అనుమానాలు కలుగుతు న్నాయి. పోలింగ్ ఉన్న రోజు పట్టణాలు, నగరాల్లోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించకపోవడంతో ఊరికి వచ్చేదెలా.. అనే అయోమయంలో యువ ఓటర్లు ఉన్నారు.

**రెండో విడతల్లో..**

పంచాయతీ ఎన్నికలు మూడు విడతలు ఈనెల ,11 14,17 వ తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఈ మూడు తేదీల్లో పట్టణాలు, నగరాల్లోని కళాశాలలకు సెలవులపై స్పష్టత రాలేదు. కొందరు మొదటిసారి ఓటు హక్కు వచ్చిన వారు ఉన్నారు. హైదరాబాద్ తోపాటు , విజయవాడ ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదువుకుంటున్న వారు తమ విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వలేదంటున్నారు. ఇప్పటికే సర్పంచ్కు పోటీచేస్తున్న అభ్యర్థులు హైదరాబాద్ లో చదువుతున్న విద్యార్థుల వివరాలు సేకరించి, ఫోన్లో మాట్లాడుతున్నారు. సెలవులు లేవని విద్యార్థులు చెబుతుండడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఎన్నికల సంఘం నిర?యం తీసుకోవాల్సి ఉంది.

# తమ్మీ.. అంతా బాగేనా!

ఏం తాత ఎలా ఉన్నావ్.. అంత మంచిదేనా పొద్దునే చలిలో ఎక్కడ పోతున్నవ్.. చాయ్ తాగినవా లేదా దా మరి మనోని హొటల్ కి పోయి ఛాయ్ తాగుదాం..! తాత రానున్న ఎన్నికలో సర్పంచ్గా నిలబడ్డా.. మన గుర్తుకు ఓటు వేయాలి. నేను గెలిస్తే ఏ సమస్య వచ్చిన అంతా చూసుకుంటా..




**కోదాడ,నినాదం:** అంటూ బంధాలతో అభ్యర్థులు జోరుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇందులో భాగంగా అభ్యర్థులు ఉదయం ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

**బేరసారాలు షురూ..**

ఎన్నికలు సమీస్తున్న తరుణంలో రాత్రి సమయాల్లో రహస్య మంతనాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగానే కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో బడా నాయకులను దాబాల్లో, పర్మిట్ రూంల్లో, బార్లో ఎక్కడో ఒక్క చోట మద్యం సిట్టింగ్ నిర్వహించిరహస్య మంతనాలు జరుపుతున్నట్లు తెలిసింది. మనసులో ఏం పెట్టుకోకుండా ఓట్లు వేయించమని బేరసారాలు చేస్తున్నట్లు వినికిడి. ఇలా సూర్యాస్త మయం అయిందంటే చాలు దాబాలు, పర్మిట్ రూంలు, బార్ల లు సందడిగా మారుతున్నాయి.... కొన్నిచోట్ల ఎన్నికల సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటుకు ఎంత ఇద్దామని లెక్కలు వేసుకుంటున్నారు... గ్రామాలలో ఓటర్లను పట్టి 70 నుండి 75 శాతం డబ్బులు పంచేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

# బీఆర్ఎస్ నాయకులు బిజెపిలో చేరిక



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 7 (నినాదం) :** వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం ఈర్ల తండా కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బిజెపిలో చేరారు. ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు బిజెపిలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి వారు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బిజెపిలో చేరుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సోమ్లా నాయక్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ మండల అధ్యక్షులు బుచ్చిబాబు, మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, ఎస్టి మోర్చా నాయకులు రవి నాయక్, యువమోర్చా నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన రావత్

**డిసెంబర్ 8... బిపిన్ రావత్ వర్ధంతి**



బిపిన్ రావత్ పూర్తి పేరు బిపిన్ లక్ష్మణ్ సింగ్ రావత్. ఉత్తరా ఖండ్ లోని పౌరీలోని రాజ్‌పుత్ కుటుంబంలో , 16 మార్చి 1958 బిపిన్ రావత్ జన్మించారు. బిపిన్ తండ్రి లక్ష్మణ్ సింగ్ రావత్ భారత సైన్యంలో వివిధ పదవులను అలంకరించి, లెఫ్టినెంట్ జనరల్‌గా పదవీ విరమణ చేశారు. బిపిన్ రావత్ సిమ్లాలోని సెయింట్ ఎడ్వర్డ్ స్కూల్‌లో చదువు ప్రారంభించి ఉన్నత విద్యన భ్యసించారు. పాఠశాల విద్య తర్వాత నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరారు. ఇండియన్ మిలిటరీ అకాడమీ డెహ్రాడూన్‌లో ఆయనకు సోర్డ్ ఆఫ్ ఆనర్ లభించింది. డిఫెన్స్ సర్వీస్ స్టాఫ్ కాలేజీలో ఆయన గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆ తర్వాత అమెరికా లోని కాన్సాస్‌లో యునైటెడ్ స్టేట్స్ ఆర్మీ కమాండ్ అండ్ జనరల్ స్టాఫ్ కాలేజీలో హైయ్యర్ కమాండ్ కోర్స్‌ను పూర్తి చేశారు. దేవి అహల్యా విశ్వ విద్యాలయంలో ఎంఫిల్ పూర్తిచేశారు. మద్రాస్ యూనివర్శిటీలో కంప్యూటర్ డిప్లొమా చేశారు. 2011లో ఆయన చౌధరీ చరణ్ సింగ్ యూనివర్శిటీ నుంచి మిలిటరీ మీడియా అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ పై పీహెచ్‌డీ చేశారు. తండ్రిని ఆదర్శంగా తీసుకుని, దేశ మాత సేవకే అంకితం కాదలిచి, 1978లో డిసెంబర్ 16న సైన్యంలో చేరారు. తన తండ్రి పనిచేసిన 11-గోరా? రైఫిల్స్‌లోనే ఆయన కూడా సిపాయిగా చేరారు. 1980 డిసెంబర్ 16న లెఫ్టినెంట్ గా నియామకం, 1984 జులై 31న ఆర్మీ కెప్టెన్ గా బాధ్యతలు, 1998 జూన్ 1న లెఫ్టినెంట్ కల్నల్ గా పదోన్నతి, 2003 ఆగస్టు 1న కల్నల్ గా బాధ్యతలు, 2007 అక్టోబర్ 1న బ్రిగేడియర్ గా, 2014 జూన్ 1న లెఫ్టినెంట్ జనరల్ గా నియామకం, 2017 జనవరి 1న చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ గా బాధ్యతలు నిర్వర్తించారు. మిలటరీలోని లోపాలకు సంబంధించి కొత్త అంశాలను ప్రతిపాదించి, లోపాలను సరిదిద్ది, త్రివిధ దళాలను సమన్వయ పరిచే నూతన ప్రక్రియకు ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టారు. ఆర్మీ చీఫ్, నేవీ చీఫ్, ఎయిర్ ఫోర్స్ చీఫ్ వేర్వేరు అధికారులు వారివారి శాఖలకు అధిపతులు. వీరిపై సర్వ సైనాధ్యక్షులుగా రాష్ట్రపతి ఉంటారు.... కంబైన్డ్ చీఫ్ అంటూ ఎవరూ ఉండేవాళ్లు కాదు. అలాంటి పోస్టు ఆవశ్యకతను మోడీ గుర్తించారు. ప్రధాన మంత్రి ప్రతిపాదనకు డిసెంబర్ 24, 2019న కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఆ తర్వాత ఆరు రోజులకు అప్పటి ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్‌ను మొదటి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా నియమిస్తున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించారు. అలా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సైన్యాధి పతిగా విశేష అనుభవం కలిగి ఉన్న రావత్ ను కొత్తగా త్రివిధ దళాధిపతి పోస్ట్ క్రియేట్ చేసి బాధ్యతలు అప్పగించింది... అంటే మన దేశ రక్షణకు అత్యున్నత పదవిలో రావత్ ను నియమించింది. భారత మిలిటరీ వ్యవస్థలో త్రివిధ విభాగాల మధ్య సమన్వయం, మార్గదర్శనం, ప్రణాళిక, కార్యాచరణ కోసం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. త్రివిధ దళాలకు సంబంధించిన ఆయుధాల కొనుగోలు, శిక్షణ, సిబ్బంది, మిలిటరీ కమాండ్ల వ్యవస్థల మార్పులు, చేర్పులు వంటివి సీడీఎస్ ఆధ్వర్యంలో జరుగడం సదరు పదవి సృష్టి ఉద్దేశం. అనేక పదవుల సమర్థ నిర్వహణ నేపథ్యంలో మొట్ట మొదటి త్రివిధ దళాధిపతిగా 2019 డిసెంబర్ 30న నియమితులయ్యారు రావత్. 2020 జనవరి 1న ఆయన తొలి సి డి ఎస్ గా బాధ్యతలు స్వీకరించారు. బిపిన్ రావత్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి సరిహద్దు విషయాల్లో ఎక్కడా రాజీ పడలేదు. అటు చైనా, పాకిస్తన్ సైనికులు ఎన్ని సార్లు రెచ్చగొడితే అన్ని సార్లు ఆయన బహిరంగంగా తీవ్రంగా హెచ్చరికలు జారీ చేశారు. 40 ఏళ్లుగా దేశ రక్షణలో ఉన్న రావత్ పరమ విశిష్ట సేవా పతకం, ఉత్తమ యుద్ధ సేవా పతకం, అతి విశిష్ట సేవా పతకం, విశిష్ట సేవా పతకం, యుద్ధ సేవా పతకం మరియు సేన పతకాలతో అలంకరించారు. వెల్లింగ్టన్‌లో మిలిటరీ కాలేజీలో లెక్చర్ ఇచ్చేందుకు దిల్లీలోని ప్రత్యేక విమానంలో వెళ్లిన భారత చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్ తమిళనాడులోని నీలగిరి జిల్లాలో అసువులు బాసారు. డిసెంబరు 8, 2021న ఉదయం రావత్ రావత్‌తో పాటు, ఆయన సతీమణి మధులిక రావత్, ఆర్మీ ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యేక విమానంలో దిల్లీ నుంచి తమిళనాడు వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో సూలూరు ఎయిర్‌బేస్ నుంచి ఆర్మీ హెలికాప్టర్‌లో వెల్లింగ్టన్ వెళుతుండగా ప్రమాదవశాత్తూ కుప్పకూలింది. ఈ ఘటనలో హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న 14 మంది మృతి చెందడం దేశానికి తీరని లోటు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494**

# ఆకాశవాణి అగ్రగణ్య కళాకారుడు నేదునూరి

**డిసెంబర్ 8. నేదునూరి కృష్ణమూర్తి వర్ధంతి**



నేదునూరి కృష్ణమూర్తి (1927, అక్టోబరు 10 – 2014, డిసెంబరు 8) కర్ణాటక సంగీత విద్వాంసుడు, సంగీత కళానిధి బిరుదు పొందిన వాడు. మొదట్లో వయొలిన్ మీద ఆసక్తితో ఉన్నా తర్వాత గురువుల సలహాపై గాత్ర సంగీతం వైపు మొగ్గు చూపాడు. శ్రీపాద పినాక పాణి వంటి వారి వద్ద శిష్యరికం చేశాడు. అన్నమాచార్య సంకీర్త నలు, రామదాస కీర్తనలను స్వర పరిచాడు. నాదసుధా తరంగిణి అనే ట్రస్టును ఏర్పాటు చేసి స్వరపరిచిన కీర్తనలను వాటి నొటేషన్లతో సహా ప్రచురించాడు. కృష్ణమూర్తి అక్టోబరు 10, 1927 న తూర్పు గోదావరి జిల్లాలోని కొత్తపల్లి గ్రామంలో రామమూర్తి పంతులు, విజయలక్ష్మి దంపతులకు జన్మించారు. ఇంట్లో అందరికన్నా చిన్నవారు. వీరి తండ్రి పిఠాపురం రాజా వారి సంస్థాన కార్యాలయంలో పనిచేస్తూండే వారు. నేదునూరి 1940 లో విజయనగరం మహారాజా సంగీత కళాశాలలో వయొలిన్, గాత్రంలో ప్రాథమిక శిక్షణ పొందారు. కీర్తిశేషులు ద్వారం నరసింగరావు నాయుడు శిష్యుడిగా ఉన్నారు. 1945 నుంచి సంగీత సభలలో పాల్గొంటూ వచ్చారు. 1949లో ప్రముఖ సంగీత విద్వాంసుడు, సంగీత కళానిధి పద్మభూషణ్ డాక్టర్ శ్రీపాద పినాకపాణి వద్ద చేసి సంగీతంలో గమకాలు, ఇతర మెళకువలలో శిక్షణ పొంది, సంగీత నైపుణ్యానికి మెరుగులు దిద్దారు. ఆల్ ఇండియా రేడియోలో అగ్రగణ్య కళాకారుడిగా వెలుగులోకి వచ్చారు. 1951 నుండి ఐదు దశాబ్దాలకు పైగా మద్రాసు సంగీత అకాడమీలో ప్రదర్శనలు ఇస్తూ వచ్చారు. బాల్యం నుండి ఆయనకు సంగీతంలో మంచి అభిరుచి ఉండేది. అష్టపదులు, తరంగాలు, రామాయణ కృతులు పాడారు. చిన్నతనంలో నేదునూరి గ్రామంలో పెరిగిన ఆయన, విద్వాన్ అప్పా రావు వద్ద వర్ణాలుబీ కల్లూరి వేణు గోపాల రావు వద్ద అష్ట పదులు, తరంగాలు నేర్చు కున్నారు. అప్పల నరసింహం సహాకారంతో విజయ నగరం మహారాజా కాలేజీలో చేరారు. ఆయన అనేక అన్నమయ్య కృతులకు బాణీలు కట్టాడు. "నానాటి బ్రతుకు నాటకము" కీర్తనకు నేదునూరి కట్టిన బాణీని ప్రశంసిస్తూ ఎం. ఎస్. సుబ్బలక్ష్మి "నేదునూరి గారూ, ఆ ఒక్కపాటకు బాణిని కట్టినందుకు మీకు సంగీత కళానిధి ఇవ్వచ్చండి" అని మెచ్చుకున్న సంఘటన. 1991 లో సంగీత కళానిధి పురస్కారం ఇచ్చినప్పుడు సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ ఆయన పేరును ప్రతిపాదించగా, సుబ్బలక్ష్మి ఆ ప్రతి పాదనకు ఆమోద ముద్ర వేశారు. 2013 లో కొప్పరపు కవుల ప్రతిభా పురస్కారానికి కూడా ఎంపికయ్యారు. సంగీత లోకంలో ప్రముఖ స్థానం సంపాయించు కున్నారు. సంగీత అకాడమీలో యాభై యేళ్ళకు పైగా పాడారు. తన సుదీర్ఘ సంగీత యాత్రలో అనేక సంగీత కోవిదు లయిన ద్వారం వెంకట స్వామి నాయుడు, డాక్టర్ శ్రీపాద పినాక పాణి, లాల్గుడి జయరామన్, ఎం ఎస్ సుబ్బులక్ష్మి, పేరి శ్రీరామ మూర్తి (వయొలిన్), ఆల్ ఇండియా రేడియో, సంగీత విభాగ ఆడిషన్ బోర్డ్ సభ్యుడిగా పనిచేసారు. కొంతకాలం ఆంధ్ర విశ్వ విద్యాలయం గౌరవ ఆచార్యుడిగా ఉన్నారు. నేదునూరి కృష్ణమూర్తి స్వర పరచిన కీర్తనలలో – దాశరథి శతకం పద్యాలు, రాగ సుధా రసాలతో భద్రాచల రామదాస కీర్తనలు సీడీల రూపంలో తెచ్చారు. అన్నమాచార్య సంకీర్తనలు, పద కదంబం మీద పలు సీడీలు, కేసెట్లు వెలువరించారు. ఆల్ ఇండియా రేడియో భక్తి రంజనిలో కూర్చిన నారాయణ తీర్థ తరంగాలు, రామదాస కీర్తనలు వాసికెక్కాయి. టీ టీ డీ – ఆస్థాన విద్వాంసులుగా నియమితులైయ్యారు. అన్నమాచార్య కృతులని కూర్చి సంగీత లోకానికి అందించారు. మద్రాసు సంగీత అకాడమి నుండి సంగీత కళానిధి గౌరవం అందు కున్నారు. శ్రీ రాజా లక్ష్మీ పురస్కారం (2002), నేషనల్ ఎమినెన్స్ అవార్డు (2006), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి కళా నీరాజనం పురస్కారం (1995), 2013 లో కొప్పరపు కవుల ప్రతిభా పురస్కారం అవార్డులు, గౌరవ పురస్కారాలు అందుకున్నారు. నేదునూరి ప్రముఖ శిష్యులలో కళాప్రపూర్ణ చిట్టి అబ్బాయి, శ్రీమతి కోక సత్యవతి, శ్రీమతి కె. సరస్వతి వుద్యార్తి, జి. బాలకృష్ణ ప్రసాద్, శ్రీమతి శోభారాజు, మల్లాది సోదరులు (శివరామ ప్రసాద్, రవి కుమార్) ఉన్నారు. నేదునూరి 2014 డిసెంబరు 8న, అనారోగ్యంతో బాధపడుతూ 87 సంవత్సరాల వయసులో దేహం చాలించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**

# సాహిత్య ఉద్యమంలో చలసానిది ప్రత్యేక స్థానం

చలసాని ప్రసాద్ ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు. ఆయన విప్లవ రచయితల సంఘం వ్యవస్థాపక సభ్యులు. విప్లవ రచయితగా, ప్రజా ఉద్యమాలను సమర్థించే కార్యకర్తగానే ఆయన జీవిత మంతా గడిపారు. ఉద్య మాల అణచివేతపై గళమెత్తారు. ఈ క్రమంలో అనేక సార్లు జైలుకు వెళ్లారు. విరసం ప్రస్థానంలో చలసానిది చెరగని ముద్ర. చలసాని ప్రసాద్ స్వస్థలం కృష్ణా జిల్లా లోని భట్ల పెనుమర్రు. డిసెంబరు 8, 1932 న కృష్ణానదీ తీరంలోని చల్లపల్లి దగ్గరిలో నాదెళ్ళవారి పాలెంలో జన్మించారు.



విరసం స్థాపనలో ఆయనది కీలకమైన పాత్ర. అత్యవసర పరిస్థితి కాలంలో ఆయన జైలుకు వెళ్లారు. నమ్మిన విప్లవ సిద్ధాంతానికి కట్టుబడిన ఆయన పలుమార్లు జైలు జీవితం అనుభ వించారు. కవిగా, రచయితగా, విమర్శకుడిగా ఆయనకు మంచి పేరుంది., కొడవటి గంటి కుటుంబ రావు, రావిశాస్త్రి, కెవిఆర్‌లతో ఆయనకు సన్నిహిత సంబంధా లుండేవి. పలు గ్రంథాలను ఆయన సంకలనం చేశారు. శ్రీశ్రీ సాహిత్యంపై ఆయనకు ఎనలేని పట్టు ఉండేది. సాంస్కృతిక, సాహిత్య ఉద్యమాల్లో ఆయన ముఖ్యమైన భూమిక పోషించారు చలసాని ప్రసాద్. విప్లవ సాహిత్యోద్యమంలో ఆయన చివరి శ్వాస వరకు పాల్గొంటూ వచ్చారు. కమ్యూనిస్టు కుటుంబంలో జన్మించిన ఆయన చివరి వరకు కమ్యూనిస్టుగానే కొనసాగారు. కమ్యూనిస్ట్ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన చలసాని ప్రసాద్.. నమ్మిన సిద్ధాంతాలకోసం చాలా మందితో విభేదించారు. కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో ఉన్నారు. ఎమర్జన్సీ కాలంలో చలసాని ప్రసాద్ జైలు శిక్ష అనుభవించారు. సాహితీ విమర్శకుడుగా ఎందరికో స్ఫూర్తి నిచ్చారు. విప్లవ రచయితల సంఘం స్థాపనలో శ్రీశ్రీతో కలిసి పనిచేశారు. ఆయన అనేక విషయాలలో లోతుల వరకు చర్చించేవారు. ఆయన వద్ద ఉన్న పుస్త కాల ఆధారంగా ఎందరో పీహెచ్‌డీలు చేశారు. ఆయన వామపక్ష భావజాలం కలిగి ఉన్నప్పటికీ విశ్వనాథ సత్య నారాయణ సాహిత్య సమా వేశాలకు ఎప్పుడూ హాజరయ్యే వారు. ఆయనకు రచలనంటే ఆసక్తి ఎక్కువ. పద్నాలుగేళ్లు కష్టపడి ఇరవై భాగాలుగా శ్రీశ్రీ సాహితీ సర్వస్వాన్ని ప్రచురించినా, అదే తరగని ఉత్సాహంతో రావిశాస్త్రి, కొడవటిగంటి కుటుంబరావుల సాహిత్య మంతటినీ సంపుటాలుగా వెలువరించినా అది చలసానికే చెల్లింది. కృష్ణా జిల్లా లోని ఓ

**డిసెంబర్ 8...చలసాని ప్రసాద్ జయంతి**

సాధారణ కుటుంబంలో జన్మించిన చలసాని ప్రసాద్ బాల్యం నుంచి కమ్యూనిస్టు ఉద్యమాన్ని చూస్తూ, ఆస్వాదిస్తూ పెరిగారు. తెలంగాణా సాయుధ పోరాటంలో ఆయన కుటుంబం ప్రత్యక్షంగా పాలుపంచుకుంది. కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టి మార్క్సిస్టుగా పెరిగి, విప్లవ రచయితగా స్థిరపడ్డ చలసాని జీవితం ఎన్నో ప్రత్యేకతల సమాహారం. 1970లో విరసం ఏర్పడినప్పటి నుంచి కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు. 1985 నుంచి 88 వరకు మూడేళ్ల పాటు విరసానికి కార్యదర్శి. 1998 నుంచి 2002 వరకు అధ్యక్షులు. అయినా ఆయన సాహిత్యోద్యమంలో తనను తాను కార్యకర్తగానే పరిగణించే వారు. సమ్మెయే మన ఆఖరి ఆయుధమోయ్" అన్న పాటతో మొదలు పెట్టి కవిత్వం, సాహిత్య విమర్శ, ముందు మాటలు, సాహిత్య, రాజకీయ అంశాల మీద వ్యాసాలు దండిగానే రాశారు. చాలా కాలం పాటు ఒకటి రెండు అనువాదాలు తప్ప స్వతంత్ర రచనలుగా ప్రచురించడం మీద ఆయన దృష్టి ఎన్నడూ లేదు. 2008లో "సాహిత్య వ్యాసాలు", 2010లో "చలసాని ప్రసాద్ రచనలు" వెలువడ్డాయి. ఇంగ్లీషును ఎదిరించి నిలిచిన భాష తెలుగు. ఏ భాషా పదాన్నయినా తనలో కలుపుకొని ఎదిగే శక్తి తెలుగుకు ఉంది. అందుకే తెలుగు అజరామరం. తెలుగు భవిష్యత్తు ఉజ్వలం అని చలసాని చెపుతుండే వారు. చలసాని జూలై 25, 2015న విశాఖపట్టణం లోని తన నివాసం లోనే గుండెపోటుతో తుది శ్వాస విడిచారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ

## పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ దంపతులు

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 7 (నినాదం) :** హరి హర సుతనే అయ్యప్ప.. స్వామియే శరణం అయ్యప్ప.. స్వామీ శరణం అయ్యప్ప శరణం.. అంటు అయ్యప్ప శరణు ఘోషతో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ నివాసం మారు మ్రోగింది. శ్రీ అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో "పడిపూజ మహోత్సవాన్ని" బ్రహ్మశ్రీ బల్యపల్లి సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ నివాసంలో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య తదితర దేవత షోడశోపచార పూజ, అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ఠ, పడి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించారు. పడిపూజ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ- ధన్ పాల్. మణిమాలా దంపతులు తో పాటు సకుటుంబ సపరివార సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. పడిపూజ మహోత్సవం వేడుకలు తిలకించడానికి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పడిపూజ సందర్భంగా అయ్యప్ప స్వాములు, భక్తుల కోసం ఎమ్మెల్యే బిక్ష ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురు స్వామి మాట్లాడుతూ ..అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నిజామాబాద్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది.





హిందూ ధర్మ పరిరక్షణ కోసం పాటు పడే నాయకుడు దొరకడం మన అదృష్టం. భక్తుల కోసం ఇంత అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి పడి పూజ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన భారతీయ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థకు ఉన్న విలువ అపారం. సంస్కారం, సేవ, పరస్పర గౌరవం, ప్రేమ ఇవన్నీ మన కుటుంబాన్ని నిలబెట్టే వేర్లు. ఈ విలువల అన్నింటినీ కాపాడుతూ మన సనాతన ధర్మం వేల ఏళ్లుగా నడిచిపోతోంది. ప్రపంచం మారినా, యుగాలు మారినా, మన కుటుంబ వ్యవస్థ మాత్రం ధర్మాధారంగా వెలుగుతూ వస్తుంది. అయ్యప్ప స్వామి భక్తి కూడా అంతే పవిత్రం, ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు 41 రోజుల దీక్ష లో ప్రవేశిస్తారు. ఈ మాల ధారణ అంటే కేవలం ఆచారం కాదు ఇది మనస్సును శుద్ధి చేసే సాధన, శరీరాన్ని నియంత్రించే నియమం, ఆత్మను ఉన్నత స్థితికి చేర్చే మార్గము ఈ 41 రోజులు భక్తులు పాటించే అహింస, సత్యం, సాధన ఇవన్నీ మన సనాతన ధర్మం నేర్పిన విలువలు. ఒకరి మీద ఒకరు గౌరవం, సమానత్వం, అన్నదమ్ముల బంధయ ఇవే అయ్యప్ప స్వామి భక్తి అని తెలిపారు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, కుటుంబాల్లో ఆనందం, ప్రతి ఇంట్లో ఆరోగ్యం, సంపద, శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి , బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కుల చారి ,మల్లారం ఆశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ , గుండయ్య స్వామి,బీజేపీ నాయకులు, ప్రముఖులు, జిల్లా అధికారులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతలు ఏ మొహం పెట్టుకుని

# మహా ధర్నా చేస్తున్నారు

### పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 7 (నినాదం) :** తెలంగాణ గురించి మాట్లాడే నైతిక హక్కు కేంద్ర మంత్రి, బీజేపీమాజీ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి లేదని పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం పీసీసీ చీఫ్ మీడియాతో మాట్లాడుతూ బిజెపి పార్టీ హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న మహా ధర్నా పై సంచలనవ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రిగా ఉండి కూడా రాష్ట్రానికి ఏ ఒక్క అభివృద్ధి పనులు చేపట్టిన అసమర్థత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అని ఆరోపణలు చేశారు. ఏ మొహంపెట్టుకొని బిజెపి పార్టీ నేతలు ఇందిరాపార్కు వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నార ని మండిపడ్డారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం విషయంలో ప్రజలతో శభాష్ పెట్టించుకుంటుందని ఇది చూసి ఓర్వలేక బిజెపి నేతలు మహా ధర్నా పేరిట ప్రజలను ముఖ్యంగా తెలంగాణ ప్రజలను మోసం చేసే కుట్ర పన్నుతున్నారని ఆయన అన్నారు. ఇందుకు ఉదాహరణనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు అని వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కనీసం బీజేపీ పార్టీ డిపాజిట్ దక్కించుకోలేని కిషన్ రెడ్డి ఆలోచించాలన్నారు. గ్లోబల్ సమ్మిట్ గర్వంగా జరుపుకుంటున్నాం అని అన్నారు. ప్రజల మెప్పు పొంది ప్రజల ముందు గర్వం గా నిల్చున్నామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వాకం వల్ల 8 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చారన్నారు. ఒకవైపు వడ్డీలు కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వచ్చే మూడేళ్లలో ఇచ్చిన హామీలు అన్ని తప్పకుండా నెరవేరుస్తామన్నారు. పీసీసీ చీఫ్తో పాటు జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర అధ్యక్షుడు బొబ్బిలి రామక్రిష్ణ తదితరులు ఉన్నారు.

## పంచ పరివర్తన్ కళల మాధ్యమం ద్వారా..

# దేశ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పాలి

### సంస్కారభారతి తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి జేపీ నిరంజన్

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 7 (నినాదం) :** దేశంలో జరుగుతున్న మార్పులు, రాబోయే కాలంలో విద్యా విధానంలో వచ్చే నూతన మార్పుల గురించి పంచ పరివర్తన్, కళల మాధ్యమం ద్వారా దేశ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పాలని సంస్కార భారతితెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి జేపీ నిరంజన్ ఉద్దేశించి అన్నారు. సంస్కార భారతి ఆధ్వర్యంలో ఆనంద్పరివార్ మేళ ఆదివారం స్థానిక సాహితీవిద్యానికేతన్ బోర్గాం ( పి ) లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సంస్కార భారతి తెలంగాణప్రాంత సంఘటన మంత్రి జేపీ నిరంజన్ మాట్లాడుతూ దేశం సంస్కృతి కాపాడేందుకు అందరు కంకణబద్ధులు కావాలని అన్నారు. దానికై వ్యవస్థలో వస్తున్న మార్పులతో పాటువేశ, భాషలు కూడా మనం అర్థం చేసుకోవాలని అన్నారు. మన సంస్కృతి సామాజిక మాధ్యమాలద్వార జరుగుతున్న చెడు ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత కూడా మనదే అన్నారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న



సభ్యులు పాటలతో అలరించారు. మ్యాజిక్ తో రంగనాథ్ అందరినీ అలరించారు. ఈకార్యక్రమంలో సంస్కార భారతి జిల్లా అధ్యక్షుడు రాజకుమార్ సుబేదార్, ప్రాంతకార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి , కన్వీనర్ శంకర్ , కందకుర్తి ఆనంద్ ,సాయి రెడ్డి, ప్రచార ప్రముఖ్ బెజగం శ్రీకాంత్ ,మాతృశక్తి కన్వీనర్ మాధురి, వరలక్ష్మి, శ్రీలత, బున్ని మల్లేష్, సంస్కార భారతిసంస్థ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర బాలోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 07(నినాదం):** బోడేపూడి విజ్ఞాన కేంద్రం, తెలంగా ణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, జన విజ్ఞాన వేదిక, తెలంగాణ ఆల్ పెన్ష నర్స్ అసోసియేషన్, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం లో డిసెంబర్ 10,11,12 తేదీలలో మంచికంటి హాల్ లో ఖమ్మం నగర బాలోత్సవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం బాలోత్సవ్ కన్వీనర్ వై శ్రీనివాసరావు మాట్లా డుతూ విద్యార్థుల సృజనాత్మక తను, ఆలోచనలను పెంపొంది నడానికి ఈ బాలోత్సవ్ ను నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. నగరం లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.విద్యార్థు లకు వివిధ అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్, నృత్య, సంగీ తం, పాటల పోటీలు స్పెల్బీ, ఫ్యాన్సీ డ్రెస్, బెస్ట్ ఫ్రం వేస్ట్, స్టోరీ టెల్లింగ్ వంటి పోటీలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు, విజేతలైన విద్యా ర్థులకు 12వ తేదీన బహుమతులు ప్రదానం చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ బహుమతి ప్రధాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని మరియు జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి వేల్పుల విజేత, టి



పి ఎస్ కే రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి కానూరి హిమబిందు పాల్గొంటారని తెలిపారు. ఈ విలేక రుల సమావేశంలో బి వి కే, టిపి ఎస్కే, జె వి వి, పెన్షనర్స్ అసోసియే షన్, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల జిల్లా బాధ్యులు సామినేని నాగేశ్వ రరావు, ఏడునూతల రవి, ఎన్ గోవిందరావు, వాసిరెడ్డి వీరభద్రం, మోహన్, విప్లవ కుమార్, శ్రీదేవి, మల్లిక, తిరుమలా చార్యులు, వసుంధర, స్వామి, సీత, రామారా వు, అరుణ, కళ్యాణం నాగేశ్వరా వు, ఎం. సుబ్బారావు తదిత రులు పాల్గొన్నారు.

## దాడిచేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి

### టిజిఎస్ ఆర్టీసీ-ఎన్.ఎం.యు నేతలు

**ఖమ్మం ప్రతినిధి,డిసెంబర్ 7 :(నినాదం):** టిజిఎస్ ఆర్టీసీ - ఎన్.ఎం.యు యూనియన్ నాయకులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వినాయకరావు, జిల్లా అధ్యక్షుడు ఆర్.టి.రావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడి యా తో మాట్లాడుతూ.. డిసెంబర్ 5న ఖమ్మం టిజిఎస్ ఆర్టీసీ ఎన్. ఎం.యు ఆఫీస్‌లో జిల్లా రీజినల్ కౌన్సిల్ సమావేశం జరిగిందని, జిల్లాలోని సెక్రటరీలు, ప్రెసిడెంట్లు పాల్గొన్న ఈ సమావేశానికి తెలంగాణ నేషనల్ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ మౌలానా సహా పలువురు రాష్ట్ర నాయకులు, ఇత ర జిల్లాల రీజినల్ కార్యదర్శులు హాజరయ్యారని తెలిపారు. సమావేశం జరుగుతున్న సమయంలో యూనియన్‌కు సంబంధం లేని ఆర్.వి. భద్రం, మరో యూనియ న్‌కు చెందిన రిటైర్డ్ వ్యక్తులను వెంట తీసుకొచ్చి ఆఫీస్‌పై దాడి చేసారని పేర్కొన్నారు. జిల్లా సెక్రటరీ ఎల్.ఆర్.కె.రావుపై దాడి చేయడంతో పాటు ప్రాణహానికి గురిచేస్తామని బెదిరింపులు చేసి నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తె లంగాణ పోరాటంలో ఆస్తుల రక్షణ కోసం పోరాడిన తమ యూనియ న్‌కు చెందిన ఆస్తులను ఆంధ్ర వ్యక్తులకు అప్పగించేందుకు కొంద రు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వినాయ కరావు, జిల్లా అధ్యక్షుడు ఆర్. టి. రావుతో పాటు జిల్లా డిపో అధ్యక్ష, కార్యదర్శులు డిమాండ్ చేశారు.

## ఏకగ్రీవమైన పంచాయతీ సర్పంచ్‌లు ప్రమాణ స్వీకారం



**పాలేరు, డిసెంబర్ 07 (నినాదం):** అజయ్ తండాలో కోరుకోవటం లేక వాయిదా పడ్డ ఉప సర్పంచ్ ఎన్నిక నేలకొండపల్లి, మండలం పంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్లు ఆదివారం ప్రమాణ స్వీకారం చేయించారు. మండలంలోని ఆచార్లగూడెం పంచాయతీలో ఆదివారం ప్రత్యేక సమావేశంను నిర్వహించారు.తొలుత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.నాగేశ్వరరావు సమక్షంలో ఎన్నిక నిర్వహించారు.పంచాయతీ వార్డు సభ్యుడు ఆనం బస్విరెడ్డి నామినేషన్ వేశారు.4 వ వార్డు సభ్యుడు పులిమి వీరారెడ్డి ప్రతిపాధించారు.7 వ వార్డు సభ్యుడు గోళ్ల హనుమంత్ బలపరిచారు. దీంతో ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు.సర్పంచ్ ఉప్పలమ్మ తో పాటు, సభ్యులు కూడ ప్రమాణాస్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో అమరబోయిన బిక్షం.మార్తి గురవయ్య,సైదులు,రామయ్య,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అజయ్ తండా,ఉప సర్పంచ్ ఎన్నిక కు కోరుకోవటం లేక వాయిదా పడింది.సర్పంచ్ తేజావత్ శివాజీ ప్రమాణా స్వీకారం చేశారు. కట్టుకాచారంలో ఉప సర్పంచ్ గా నెల్లూరి మోహన్రావు ను ఎన్నుకున్నారు.సర్పంచ్ బాణావత్ సైదులు ప్రమాణాస్వీకారం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం..

# పనిచేసే వారిని గెలిపించండి

### సీపీఐ జాతీయ నాయకులు భాగం హేమంతరావు



**పాలేరు, డిసెంబర్ 07 (నినాదం):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే వారిని సర్పంచ్ గా గెలిపించాలని సీపీఐ జాతీయ నాయకులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు.మండలం లోని మోటాపురంలో కూటమి అభ్యర్థి,ఏలూరి రామారావు విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రజల కోసం పాటుపడే కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. గ్రామాభివృద్ధి కావాలంటే మాయమాటలు నమ్మవద్దని సూచించారు. స్థానిక సంస్థల బలోపేతం కావాలంటే కూటమి నాయకులకు అధికారం కావాలని సూచించారు. ఇచ్చిన ప్రతీ హామీ ని అమలు చేసేందుకు కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చావా కిరణ్. నున్నా రవికుమార్,బండి రమేష్,సూచించారు.స్థానిక సంస్థల బలోపేతం కావాలంటే కూటమి నాయకులకు అధికారం కావాలని సూచించారు. ఇచ్చిన ప్రతీ హామీ ని అమలు చేసేందుకు కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చావా కిరణ్, నున్నా రవికుమార్, బండి రమేష్,రావెళ్ల కృష్ణారావు, బెల్లం పుల్లయ్య, బెల్లం వాసు,తాల్లూరి నాగేశ్వరరావు,భాగం మురళీ,ఇంటూరి ఆశోక్, రంగారావు, గుగులోత్ వీరు, చావా రామయ్య,ఏలూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తారు శ్రీహరి యాదవ్ సేవలు మరువలేనివి

### మేకల మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్

**ఖమ్మం, డిసెంబర్ 07(నినాదం):** చిత్తారు శ్రీహరి యాదవ్ బీసీ ఎస్సీ ఎస్టీలతోపాటు జిల్లాలోని యాదవులకు చేసిన సేవలు ఎన్నటికీ మర్చిపోలేమని, జిల్లా అఖిల భారత యాదవ మహాసభకు వారే మార్గదర్శకులని, వారి ఆశయాలని సాధిస్తామని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లోడిగ వెంకన్న యాదవ్, దుబాకుల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. చిత్తారు శ్రీహరి యాదవ్ 14వ వర్ధంతి వేడుకలు చింతకాని మండలం అష్టగుర్తి గ్రామంలో, కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ శ్రీహరి యాదవ్ కీర్తిశేషులై సుదీర్ఘకాలం అయినప్పటికీ వారి స్మృతులను ఎప్పటికీ మర్చిపోలేమని, అతి చిన్న వయసులోనే రాష్ట్రస్థాయి నాయకత్వానికి ఎదిగారని, ఆ రోజులలో ఎవరికి ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చి కబురు వస్తే క్షణం పాటు కూడా ఆలోచించకుండా సమస్యను పరిష్కరించే వారని అలాంటి నాయకులను చిన్న వయసులో కోల్పోవడం అఖిల భారత యాదవ మహాసభకు, జిల్లా యాదవులకు ఇప్పటికీ లోటుగా కనిపిస్తుందని విచారం వ్యక్తం చేశారు. అఖిల భారత యాదవ మహాసభ



జిల్లా నాయకులు సింహాద్రి యాదవ్ తో పాటు వక్తలు మాట్లాడుతూ వారు యాదవుల అభివృద్ధి గురించి ఆలోచించే వారని, రాజకీయాలు వర్గాలు లేకుండా యాదవులు ఐక్యంగా ఉండాలని, ఐక్యంగా ఉంటే ఎవరికి బానిసత్వం చేయాల్సిన అవసరం లేదని ప్రతిసారి చెప్పుండేవారని, వారి ఆశయాన్ని సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యాదవులు " శ్రీహరి యాదవ్ ఆశయాలు సాధిస్తాం సాధిస్తాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు, బండారు ప్రభాకర్ కనకబండి విజయలక్ష్మి నన్నే బోయిన పద్మ, పొదిల సతీష్, పొదిల పాపారావు, శీలం పుల్లయ్య, గుండ్ల మన్మథరావు కొమ్మినేని అప్పారావు, ఎస్.కె రబ్బానీ పాషా, ధరావత్ లాలు, నగేష్, చిత్తారు పెద్ద పుల్లయ్య చిత్తారు మల్లేశం, గంగదేవుల రమేష్ గంగదేవుల రంగయ్య, వాకదాని కోటేశ్వరరావు రాగం కోటేశ్వరరావు, ఇమ్మడి రామారావు సింగాల సత్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండి హోటల్ ప్రారంభం



**అల్వాల్, డిసెంబర్ 7 (నినాదం):** రుచికరమైన నాణ్యమైన ఆహార పదార్థాలు ప్రజలకు అందించి ప్రజల మన్నలను పొందాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఓల్డ్ ఆల్వాల్ ఇందిరాగాంధీ చౌరస్తాలో మండి హోటల్ ను ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, సుశీల్ కుమార్ సందీప్ వెంకటేష్. నిర్వహకుల తో కలిసి ప్రారంభించారు. అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ శుభ్రత రుచి కరమైన ఆహారాన్ని అందించి వినియోగదారుల మన్నలను పొందాలని నిర్వాహకులను కోరారు నిర్వాహకులు మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా వినియోగదారులకు మండి చైనీస్ బిర్యాని వంటి రుచికరమైన ఆహారము అందించుట ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు మమత, ఇందు, వెంకీ, సందీప్ ,స్థానిక టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను మతసామరస్యానికి ప్రతీకగా అభివృద్ధిపరుస్తాం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో నూతనంగా నిర్మించిన మస్జిద్-ఈ-మెహబూబున్నిస బేగం, మెహబూబా అక్తారి మస్జిద్‌ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో అన్నీ వర్గాల ప్రజల మనోభావాలను గౌరవిస్తూ మతసామరస్యానికి ప్రతీకగా ప్రార్థన మందిరాలను నిర్మించుకునేలా స్థలాన్ని కేటాయింపచేస్తూ అభివృద్ధి పరుస్తామన్నారు. అనంతరం మస్జిద్ లో ప్రారంభోత్సవ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణా యాదవ్, సాయి యాదవ్, పాక్స్ డైరెక్టర్ వెంకటేష్, కమిటీ సభ్యులు మహమ్మద్ నయ్యర్ సాబ్, ఎండీ.రాహత్ అలీ, షేక్ గౌస్, మహమ్మద్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# లివర్ క్యాన్సర్ నివారణ అంశంలో అశోక్‌కు పేటెంట్ హక్కులు

### అశోక్‌ను సన్మానించిన ఓయూ ప్రొఫెసర్లు

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 7 (నినాదం) :** కమ్మరపల్లి మండలం లోహాస కొత్తూరు గ్రామానికి చెందిన బాస అశోక్ కు లివర్ క్యాన్సర్ నివారణకు రూపొందించిన నానో కంపోసిట్ ల పై రెండు దేశాలలో పేటెంట్ హక్కులు లభించాయి. గతంలో థాయిలాండ్ దేశంలో పేటెంట్ హక్కులు పొందిన అశోక్ ను తాజాగా మన భారత దేశం లోనూ పేటెంట్ హక్కులు పొందడంతో ఉస్మానియా యూనివర్సిటీ లో వివిధ విభాగాల అధిపతులు ప్రొఫెసర్లు ఆయనను నుసన్మానించి అభినందించారు. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ఫిజిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న అశోక్ నూతన పరిశోధనలు అంటే అమిత ఆసక్తి. ఉస్మానియా యూనివర్సిటీ లో ఎమ్మెస్



ఫిజిక్స్ చేసిన అక్కడే పిహెచ్ డి చేసారు. ప్రేపరషన్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ సమ్ పాలిమర్ గ్రీన్ కాంపోసైట్ యూసింగ్బయో ఫీలర్స్ అనే అంశం లో గౌరవ డాక్టరేట్ పట్టా పొందారు. దేశం లో కాలేయ క్యాన్సర్ఎక్కువ ఇబ్బందులకు గురి చేస్తున్న నేపథ్యంలో దాన్ని నివారించడానికి అశోక్ నానోకాంపోసిట్ టర్మరిక్ పౌడర్ విత్ ఇన్ ఎస్ ఐ టీ యూ జనరేటెడ్ మెటల్ నానోపార్టికల్స్అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం లేబరేటరీ సెల్ లైన్ స్టడీస్ ఇండికేటడ్ ఇట్స్ఏ ఫిసైన్సీ ఇన్ ఇంచి బిటింగ్ , అపోపీతోసిస్ ఆఫ్ హేపీజీ 2 కాన్సర్ సెల్స్ అని, లివర్ క్యాన్సర్ ని నివారించడానికి ఎంతో ఉపయోగంపడుతుందని బాస అశోక్ తెలిపారు. ఈ అంశం విషయంలో ఇప్పటికే థాయిలాండ్ దేశం లో పేటెంట్ పొందిన అశోక్ మన దేశం లో కూడా పేటెంట్ పొందారు. రెండు దేశాల్లో పేటెంట్ హక్కులు పొందడంతో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ లు సిబ్బంది అశోక్ ను ఘనంగా సన్మానించారు. గడిచిన వంద సంవత్సరాలలో యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ లో ఎవరికీ పేటెంట్ హక్కులు పొందలేదు. చిన్ననాటి నుండి చదువు అంటే ఆసక్తి చూపిన అశోక్ హాస కొత్తూరు ఉన్నత పాఠశాలలో పిల్లలకు విద్యా వాలంటీర్ గా ఫిజిక్స్ పాఠాలు చెప్పారు. ఉన్నత చదువులుచదివిన అశోక్ వివిధ అంశాలలో రాసిన ఆర్టికల్ లు అంతర్జాతీయ జర్నల్ లలో ప్రచురణకు ఎంపికయ్యాయి. ఎందరో ఉన్నత విద్యావంతులు ఉన్నత శ్రేణి అధికారులు ఉన్న ఈ గ్రామంలో జన్మించిన బాస అశోక్ అదే స్థాయిలో పరిశోధనలు చేస్తూ ప్రశంసలు పొందడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిజామాబాద్ స్టాపర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 7 (నినాదం) :** నిజామాబాద్ స్టాపర్స్ అసోసియేషన్ అత్యవసర సమావేశం ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ అధ్యక్షతన ఆదివారం ఆర్అండ్‌బి అతిథిగృహంలో జరిగింది.ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించడం జరిగింది. కమిటీ మార్పు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ మేరకు మెజార్టీ సభ్యుల నిర్ణయం మేరకు అసోసియేషన్ అధ్యక్షులుగా గుండాజీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా షేక్ హైమాద్, కోశాధికారిగా పుట్టనతి కిషోర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా హరికృష్ణ, ఉపాధ్యక్షులుగా సదానంద్, కొక్కు రవికుమార్, జాయింట్ సెక్రెటరీగా కొట్టూరి ప్రమోద్ ,గౌరవ అధ్యక్షులుగా కొట్టూరు శ్రీనివాస్, సలహాదారులుగా మల్లెపూల నరసయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఏడాది కాలం పాటు కొనసాగుతుందని కమిటీ నిర్ణయం తీసుకుంది. అనంతరం నూతన



కమిటీని అసోసియేషన్ సభ్యులు శాలువాలు, పూలదండలతో సన్మానం చేసి అభినందించారు. ఈ సమావేశంలో బ్యాగరి శ్రీనివాస్, తంగేళ్ల ప్రకాష్, రోండ్ల శ్రీనివాస్ రెడ్డి, మల్లెపూల నవీన్ పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 426 మందిపై కేసులు

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా ఆదివారం సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా చేపట్టిన స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 426 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 323 ద్విచక్ర వాహనదారులు, 17 ఆటోలు, 85 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే భారతీయ న్యాయ సంహిత %--%2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠ శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం మొత్తం 410 డ్రంక్ డ్రైవింగ్ కేసులను



కోర్టులు పరిష్కరించాయని, వీరిలో 41 మందికి జరిమానా, జైలు శిక్ష, 21 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 348 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# గోవా అర్పోరా ఘటన బాధ కలిగించింది

### సీఎం చంద్రబాబు

**అమరావతి, (నినాదం):** గోవాలోని ఉత్తర గోవా జిల్లాలో ఉన్న అర్పోరా గ్రామంలోని ఓ నైట్‌క్లబ్‌లో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, మనసుకు బాధను కలిగించిందని ఆయన తెలిపారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. శనివారం అర్ధరాత్రి 'బిర్చ్ బై రోమియో లేన్' అనే నైట్‌క్లబ్‌లో సిలిండర్ పేలుడు కారణంగా ఈ అగ్నిప్రమాదం జరిగిందని, ఈ ఘటనలో ఇప్పటివరకు 25 మంది మృతి చెందినట్లు, మరో ఆరుగురు గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. మరణించినవారిలో నలుగురు పర్యాటకులు, 14 మంది నైట్‌క్లబ్ సిబ్బంది ఉన్నారని గుర్తించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందిస్తూ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉత్తర గోవాలోని అర్పోరాలో జరిగిన అగ్నిప్రమాదం చాలా బాధాకరం. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను అని ఆయన సామాజిక మాధ్యమం వేదికగా సందేశాన్ని పంపారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. ఈ దారుణ ఘటనపై గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. మృతుల్లో ఎక్కువ మంది ఊపిరాడక మరణించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. గోవా ముఖ్యమంత్రి సావంత్ సంఘటనా స్థలాన్ని సందర్శించి, దీనిపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఈ నైట్‌క్లబ్ అగ్నిమాపక భద్రతా నిబంధనలను పాటించలేదని ప్రాథమిక సమాచారం మేరకు తెలుస్తోంది. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని గోవా ప్రభుత్వం హామీ ఇచ్చింది. దేశవ్యాప్తంగా విషాదం నింపిన ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా తీవ్ర విచారం వ్యక్తం చేసి, గోవా ముఖ్యమంత్రితో మాట్లాడారు.



### సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామిని
# దర్శించుకున్న విరాట్ కోహ్లీ



**విశాఖపట్నం, (నినాదం):** విశాఖపట్నం సింహాచలంలో కొలువుదీరిన వరాహ లక్ష్మీనరసింహ స్వామికి ప్రముఖ భారత క్రికెటర్ విరాట్ కోహ్లీ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు కోహ్లీకి ఘన స్వాగతం పలికారు. దేవాలయాన్ని సందర్శింపజేశారు. స్వామివారిని దర్శింప చేయించి తీర్థప్రసాదాలను ఇవ్వగా వాటిని విరాట్ కోహ్లీ స్వీకరించారు. దర్శనానంతరం ఆలయ ఆవరణలోని మండపంలో కోహ్లీ ఆసీనులయ్యారు. ఈ క్రమంలో దేవాలయ అధికారులను కోహ్లీని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పరమ పవిత్రమైన స్వామి వారికి చిత్రపటాన్ని భారత్ క్రికెట్ ఆటగాడైన విరాట్ కోహ్లీకి అందజేశారు. స్వామి వారిని దర్శించుకున్న సందర్భంగా ఎంతో పారవశ్యానికి లోనైనట్లు విరాట్ పేర్కొన్నారు. దర్శనం చేయించినందుకు, తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి పరమ పవిత్రమైన చిత్రపటాన్ని అందించినందుకు గానూ దేవాలయ అధికారులకు ధన్యవాదాలను తెలియజేశారు. అయితే విశాఖపట్నం వేదికగా సౌత్ ఆఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్ లో భారత టీం ఘన విజయం సాధించిన ఉత్సాహంలో ఉంది. భారత జట్టుకు విశాఖపట్నం ప్రతిసారి కలిసొస్తోంది. రెండేళ్లకు పైగా వరుసగా 20 వన్డేల్లో కలిసిరాని టాస్ ఇక్కడ టీమిండియాను వరించిన విషయం తెలిసిందే. భారీ స్కోరు చేసేలా కనిపించిన ప్రత్యర్థి బాట్స్ మెన్లను బౌలర్లు కట్టడి చేశారు. బ్యాటింగ్ సెషన్ లో కూడా ఎక్కడా తగ్గేది లేదన్నట్లుగా రెచ్చిపోయారు. వన్డేల్లో తొలిసారి యశస్వి జైస్వాల్ సెంచరీ పూర్తి చేయగా, వెటరన్ స్టార్లు అయిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జోరు కొనసాగించి సెంచరీలను కొట్టారు. ఇలా తిరుగులేని విజయంతో వన్డే సిరీస్ సొంతం చేసుకున్న తరువాత విరాట్ కోహ్లీ సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం పట్ల జిల్లా వాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### ప్రవాసాంధ్రులను
# గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం
### మంత్రి నారా లోకేష్





**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ విదేశీ పెట్టుబడులే లక్ష్యంగా విదేశీ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా డల్లాస్ చేరుకున్న ఆయనకు అక్కడ ప్రవాసాంధ్రులు ఆత్మీయ స్వాగతం పలికారు. నాలుగు రోజులపాటు అమెరికాలో పర్యటించనున్న లోకేష్ నేడు డల్లాస్ లో తెలుగు డయాస్పొరా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. డల్లాస్ నగరంలో వేలాది మంది తెలుగు ప్రవాసులను ఉద్దేశిస్తూ మంత్రి నారా లోకేష్ భావోద్వేగంగా మాట్లాడారు. కష్ట సమయంలో పార్టీకి అండగా నిలిచిన ఎన్ఆర్ఐలను 'Most Reliable Indians - MRIs'గా అభివర్ణించారు. ఎన్డీఏకి ఆంధ్రప్రదేశ్‌లో 175 సీట్లలో 164 సీట్ల చారిత్రాత్మక విజయం సాధించడంలో ప్రవాసుల పాత్ర అమూల్యమని కొనియాడారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ముందుకు వెళ్తోందని, "స్పీడ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఏపీ నిలుస్తోంది" అని అన్నారు. 8 కీలక పరిశ్రమల, సాంకేతిక రంగాల్లో వికేంద్రీకృత అభివృద్ధి ఊపందుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం 5 సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాల సృష్టినే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని, ఇప్పటికే 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, వాటితో 16 లక్షల ఉద్యోగావకాశాలు లభించే స్థితికి వచ్చామని వెల్లడించారు. విదేశాల్లో ఉన్న తెలుగు విద్యార్థుల కోసం వచ్చే ఏడాది నుంచి 'కలలకు రెక్కలు' పథకాన్ని అమలు చేస్తామని, విదేశాల్లోని ప్రతి తెలుగు కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా APNRT పూర్తిగా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. యువత ఉద్యోగాల కోసం తిరిగేవారిగా కాకుండా, ఉద్యోగాలు కల్పించే నాయకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అలాగే, ఎన్డీఏ ప్రభుత్వం కనీసం 15 ఏళ్ల పాటు అంతరాయం లేకుండా స్థిరమైన పాలనతో రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. మహిళలను అవమానించిన వారందరికీ తప్పకుండా శిక్ష పడుతుందని, అయితే ప్రభుత్వం ప్రధాన దృష్టి పూర్తిగా అభివృద్ధి, సంక్షేమంపైనే ఉంటుందని స్పష్టం చేశారు.

# ఇండిగో సమస్య పరిష్కారానికి క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్

**అమరావతి, (నినాదం):** ఇండిగో విమానాల రద్దు సమస్యను పరిష్కరించేందుకు ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు సమావేశమయ్యారు. సంక్షోభానికి దారి తీసిన కారణాలపై వారు సమావేశంలో చర్చించారు. సమస్యకు కారణాలేమిటి? అసలెందుకు సమస్య తలెత్తింది? సమస్యకు చూపగల తక్షణ పరిష్కారాలేమిటి అనే అంశంపై సమావేశంలో సమీక్షించారు. వివాదం రోజురోజుకు ముదురుతూ ఉండడంతో సమస్య పరిష్కారం కోసం చైర్మన్, సీఈఓ, బోర్డు సభ్యులతో కలిపి క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అయితే ఇండిగో విమాన సర్వీసుల పునరుద్ధరణకు ఈ గ్రూప్ చర్యలు తీసుకోనుందని బోర్డు సభ్యులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ప్రయాణికుల టిక్కెట్ సొమ్మును వెనక్కి ఇచ్చేందుకు సంస్థ చర్యలను వేగవంతం చేసినట్లు ఇండిగో డైరెక్టర్ల సమావేశంలో తెలిపారని సంస్థ ప్రకటించింది.

**గుత్తాధిపత్యం వల్లనేనా?**
రవాణా రంగంలో గుత్తాధిపత్యం ఎన్ని అనర్థాలు దారి తీస్తుందో ఇండిగో వ్యవహారాన్ని చూస్తే అర్థమవుతుందని నిపుణులు అంటున్నారు. కేవలం ఒకే ఒక విమానయాన సంస్థ ఎంత అల్లకల్లోలం సృష్టిస్తుందో స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ఇండిగో ఎయిర్లైన్స్ అసమర్థత, అవకతవకలు, నిర్లక్ష్యం , నిరంకుశత్వం అందుకు తాజా నిదర్శనాలుగా అభివర్ణిస్తున్నారు. దేశంలో దాదాపు 1200 విమాన సర్వీసులతో 63 శాతం మార్కెట్ షేర్ తో దేశ, విదేశీ విమానయాన రంగంలో ఇండిగో నిలిచింది. గత ఏడేళ్లుగా దీని విస్తరణ విపరీతంగా పెరిగిపోయినట్లు తెలుస్తోంది. ఇండిగో ఎయిర్ లైన్స్ నిర్వహణ కూడా ఏకపక్షంగా గుత్తాధిపత్యం సాగిపోయిందని అభిప్రాయాలు కూడా ప్రస్తుతం వ్యక్తమవుతున్నాయి.

**బాధ్యతారాహిత్యం కూడా!**
సమయపాలన లేకపోవడం, ప్రయాణికుల పట్ల బాధ్యతగా వ్యవహరించక పోవడం, విమానయాన రంగంలో పాటించాల్సిన కనీస ప్రమాణాలను కూడా పాటించకపోవడం, బాధ్యత రాహిత్యం ఇలా అన్ని రంగాల్లోనూ ఇండిగో విఫలం అయిందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే తాజాగా విమాన సర్వీసులు రద్దుతో



అల్లకల్లోలం సృష్టించిందనే భిన్నాభిప్రాయాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని ప్రధాన విమానాశ్రయాలన్నీ కూడా కూడా విమానాల రద్దు కారణంగా ప్రయాణికులతో కిటికిటలాడుతూ కనిపిస్తున్నాయి. విమాన సర్వీసులు విషయంలో ప్రయాణికులకు సమాచారం చేరవేయడంలో ఇండిగో నిర్లక్ష్య ధోరణి ఈనాటిది కాదని నిపుణులు అంటున్నారు.

**అవి నిజం కాకపోవచ్చు**
పైలట్ల డ్యూటీ వేళల్లో మార్పులు వలన, సాఫ్ట్వేర్ లో చిన్న లోపం వల్ల ఇదంతా జరిగిందని సంస్థ చెబుతున్నప్పటికీ అవి ఏవి నిజం కాదని మార్కెట్ రంగ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇండిగో గత త్రైమాసికంలో 2562 కోట్ల రూపాయలు నష్టాలను చవి చూసిందంటున్నారు. దీంతో ఆ నష్టాలను పూడ్చుకునే ప్రయత్నంలో పొదుపు చర్యలకు ఉపక్రమించి ఇంత అనర్థానికి దారి తీసింది అనే వాదనను తెరపైకి తెస్తున్నారు. వేల మంది ప్రయాణికులను విమానాశ్రయాల్లో రోజుల తరబడి కూలవేసే పరిస్థితి వచ్చినప్పటికీ ఇండిగో నుంచి కనీస స్పందన కూడా లేకపోవడం విచారకరం. ప్రభుత్వం జోక్యం చేసుకునే వరకు డబ్బులు తిరిగి ఇప్పించే పరిస్థితి లేకపోవడం అత్యంత బాధాకరం. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయాలతో, భవిష్యత్తులో ఇటువంటి సంక్షోభాలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# నేడు ఉడిపిని సందర్శించనున్న
# డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్




**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నేడు కర్ణాటక రాష్ట్రంలో పర్యటించనున్నారు. తన పర్యటనలో ప్రధానంగా ఉడిపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించనున్నారు. సందర్శనలో భాగంగా స్వామివారిని దర్శించుకోనున్నారు. పర్యాయ పుట్టిగే శ్రీకృష్ణ మఠం మఠాధిపతి పరమ పూజ్య శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆహ్వానం మేరకు 'బృహత్ గీతోత్సవ'లో పాల్గొని ప్రసంగించనున్నారు. భగవద్గీతలోని అంశాలను ప్రత్యేకంగా స్మరించుకునేందుకు, నేటి తరానికి భగవద్గీత గొప్పతనాన్ని వివరించేందుకు ఉడుపిలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ ఉడుపిలో పర్యటించి బృహత్ గీతోత్సవలో పాల్గొన్నారు. లక్షలాది మంది పాల్గొనే ఆదివారం నాటి కార్యక్రమానికి ఉప డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారు. ఈ ఆధ్యాత్మిక యాత్రకు ఆయన ప్రత్యేకంగా సమయం కేటాయించినట్టు తెలుస్తోంది. కాసేపట్లో గుంటూరు జిల్లాలోని మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి ఆయన బయలుదేరి కర్ణాటకకు పయనం కానున్నారు. డిప్యూటీ సీఎంగా, అలాగే చలనచిత్ర నటుడిగా ఉన్న పవన్ కళ్యాణ్ కు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో కూడా భారీ సంఖ్యలో అభిమానులున్నారు. పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా ఉడిపిలోని అభిమానులు, పార్టీ శ్రేణులు ఆయనకు పెద్ద ఎత్తున స్వాగతం పలకడానికి సిద్ధమవుతున్నారు. ఈ పర్యటన పూర్తిగా వ్యక్తిగతమైన, ఆధ్యాత్మిక అంశాలకు సంబంధించినదిగా పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్శన ద్వారా ఆయన ఉడిపి సంస్కృతిని, ఆలయ చరిత్రను తెలుసుకునేందుకు కూడా డిప్యూటీ సీఎం ఆసక్తి చూపినట్లు సమాచారం. డిప్యూటీ సీఎం హోదాలో ఉన్నప్పటికీ, తన వ్యక్తిగత ఆచారాలకు, ఆధ్యాత్మిక విషయాలకు పవన్ కళ్యాణ్ ప్రాధాన్యత ఇస్తుంటారనే విషయం తెలిసిందే. ఈ మఠం సందర్శన అనంతరం ఆయన తిరిగి ఆంధ్రప్రదేశ్ కు తిరుగు పయనం అవుతారు.

# తిరుమలలో భక్తుల రద్దీ..

### 20 కంపార్టుమెంట్లలో దర్శనం కోసం వేయిటింగ్

**తిరుమల, (నినాదం):** వరుస సెలవులు కావడంతో తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శుక్రవారం సాయంత్రం నుంచి తిరుమలకు భక్తుల తాకిడి పెరిగింది. చలి తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో.. ఆదివారం ఉదయం శ్రీవారి దర్శనం కోసం 20 కంపార్ట్మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. దీంతో టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనం పూర్తి కావడానికి సుమారు 12 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులు తగిన ఏర్పాట్లతో రావాలని సూచిస్తున్నారు. ఇదిలా ఉంటే నిన్న ఒక్కరోజే మొత్తం 82,007 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారికి భక్తులు సమర్పించిన కానుకలు, మొక్కుల వివరాలు కూడా గణనీయంగా నమోదయ్యాయి. నిన్న స్వామివారికి మొత్తం 39,154 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.13 కోట్లుగా



నమోదైంది. సాధారణంగా సెలవు దినాలు, శుభకార్యాలు ఎక్కువగా ఉండే రోజుల్లో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున, భక్తులు ఆలస్యాన్ని దృష్టిలో ఉంచుకుని తమ ప్రయాణాలను ప్రణాళిక చేసుకోవాలని టీటీడీ కోరింది. ఇదిలా ఉంటే తిరుమల కొండల అందాలు భక్తులను పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా ఉదయాన్నే మంచు పొరల్లో ఏడుకొండల అందాలు చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.

# గుంటూరు జిజిహెచ్‌లో స్క్రబ్ టైఫస్ మరణం

**గుంటూరు, (నినాదం):** గుంటూరులోని జిజిహెచ్ లో మరో స్క్రబ్ టైఫస్ మరణం వెలుగు చూసింది. వ్యాధికి చికిత్స పొందుతూ ఓ వృద్ధురాలు ప్రాణాలు విడిచింది. వివరాల్లోకి వెళ్తే ప్రకాశం జిల్లా ఎర్రగొండకు చెందిన ధనమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. స్థానికంగా చికిత్స పొందుతున్నా ఆరోగ్యం కుదుటనపడలేదు. స్క్రాబ్ టైఫస్ గా అనుమానించి వైద్యులు ఆమెను గుంటూరులోని జిజిహెచ్ కు తరలించారు. తీవ్ర జ్వరం, ఇతర అనారోగ్య లక్షణాలతో ఆమెను జీజీహెచ్‌కు తీసుకురాగా, చికిత్స పొందుతూ మరణించినట్లు సమాచారం. ఈ మరణం స్థానికులలో ముఖ్యంగా వ్యవసాయ పనులు చేసే వారిలో ఆందోళన కలిగిస్తోంది. ఇది చిన్న నల్లి పురుగు (చైగర్ మైట్) కాటు ద్వారా సంక్రమించే ప్రమాదకరమైన బ్యాక్టీరియా వ్యాధి కావడం వల్ల ఆందోళన మరింత పెరుగుతోంది.

**జీజీహెచ్‌లో ప్రత్యేక చర్యలు**
స్క్రబ్ టైఫస్ కేసుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అప్రమత్తమైంది. గుంటూరు జీజీహెచ్ లో వైద్యం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లను చేసింది. స్క్రబ్ టైఫస్ వ్యాధి బారిన పడిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు (స్పెషల్ వార్డు) ను ఏర్పాటు చేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణ తెలిపారు. ప్రస్తుతం పల్నాడు, బాపట్ల జిల్లాల నుంచి కూడా ఈ వ్యాధి లక్షణాలతో బాధితులు జీజీహెచ్‌కు వస్తున్నట్లు పేర్కొన్నారు. వారికి తక్షణ, సమర్థవంతమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. వ్యాధిని గుర్తించడానికి రక్తపరీక్షలను చేస్తున్నారు. ప్రాథమిక దశలోనే గుర్తిస్తే డాక్సీసైక్లిన్ వంటి యాంటీబయాటిక్స్‌తో సులభంగా నయం చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు. తీవ్రమైన కేసులలో అవయవాల వైఫల్యం (ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు, మెదడు) వంటి సమస్యలు రాకుండా ఉండేందుకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు. జీజీహెచ్‌లో



చికిత్సతో పాటు, వ్యాధి నియంత్రణకు అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. పొలాలు, పొదలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లేవారు పురుగుల నివారిణి (ఇన్సెక్ట్ రిపెలెంట్) వాడాలని, పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, గడ్డి లేదా పొదలు పెరగకుండా చూసుకోవడం వంటి నివారణ చర్యలను పాటించాలని ప్రజలకు తెలియజేస్తున్నారు.

**ముందస్తు జాగ్రత్తలు అవసరం**
గత నెల రోజుల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇప్పటికే జ్యోతి, నాగమ్మ అనే ఇద్దరు మహిళలు ప్రాణాలు విడిచారు. ధనమ్మ మరణం ఈ వ్యాధి తీవ్రతను మరోసారి గుర్తు చేసింది. ఈ వ్యాధికి సరైన సమయంలో చికిత్స అందకపోతే మరణాల రేటు 30శాతం వరకు పెరిగే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి మూడు రోజులకు మించి జ్వరం తగ్గకపోతే వెంటనే సమీప ఆసుపత్రిలో స్క్రబ్ టైఫస్ పరీక్ష చేయించుకోవడం అత్యవసరం అని నిపుణులు సూచిస్తున్నారు.

# అన్నమయ్య జిల్లా కేంద్రంపై ఉత్కంఠకు తెర..

### మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

**అన్నమయ్య, (నినాదం):** ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అలాగే గతంలో ఏర్పాటైన జిల్లాల కేంద్రాలపై పలు వివాదాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా కేంద్రం విషయంలో నెలకొన్న వివాదం నేటికి కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మాత్రమే ఉంటుందని, ఈ నిర్ణయంలో ఎటువంటి మార్పు ఉండదని తేల్చి చెప్పారు. జిల్లా కేంద్రం ఎక్కడ ఉండాలనే దానిపై జరుగుతున్న చర్చ, ఊహాగానాలకు చెక్ పెడుతూ.. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గెజిట్ కూడా జారీ చేసిందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం, జిల్లా కేంద్రం మార్పుపై రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాల ప్రజలు వ్యక్తం చేస్తున్న అసంతృప్తి గురించి మంత్రి ఇలా మాట్లాడారు. తమ ప్రాంతం అభివృద్ధి చెందాలనుకోవడం, జిల్లా కేంద్రం తమ ప్రాంతంలో ఉండాలని కోరుకోవడం వారి ఆకాంక్ష అని, అందులో తప్పు లేదని ఆయన పేర్కొన్నారు. అయితే, జిల్లా కేంద్రం ఎక్కడ ఉందనే దానికంటే, మొత్తం జిల్లా ఎంత అభివృద్ధి చెందుతుంది అనే లక్ష్యం ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు.



రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రి ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వివరించారు. ఈ వ్యాఖ్యల ద్వారా అన్నమయ్య జిల్లా కేంద్రం విషయంలో నిర్ణయం ఖరారైందని, భవిష్యత్తులో అందరి దృష్టి ప్రాంతీయ అభివృద్ధిపైనే ఉండాలని మంత్రి పరోక్షంగా ప్రజలకు సందేశం అందించారు.

# ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి కందుల దుర్గేష్

**నిడదవోలు, (నినాదం):** నిడదవోలు నియోజకవర్గ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి, స్థానిక శాసనసభ్యుడు కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఈ క్రమంలో నిడదవోలులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నేరుగా ప్రజలను కలిసి వారి నుంచి వినతులను స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రజా దర్బార్ కు హాజరయ్యారు. మంత్రి వద్ద తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించి వాటికి పరిష్కారం చూపించాలని కోరారు. వ్యక్తిగత, సామాజిక సమస్యల వంటివి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భూ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల లోపాలు, వివిధ రకాల సమస్యల గురించి తెలిపారు. వాటికి పరిష్కారం చూపించి తమకు, తమ ప్రాంతానికి న్యాయం చేయాలని ప్రజలు కోరారు. వారి వినతులపై రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా స్పందించారు. ఎంతో ఓర్పుగా వారి ఫిర్యాదులను స్వీకరించారు. వాటి గురించిన సమగ్ర సమాచారాన్ని అక్కడికక్కడే సేకరించారు. సమస్య ప్రాధాన్యం బట్టి వాటికి అవసరమైన తక్షణ చర్యలకు ఉపక్రమించారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఫోన్ కాల్ చేసి సమస్యల గురించి వివరించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మంత్రి




ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయకుండా, నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసి, ప్రజలకు ఉపశమనం కలిగించాలని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ముఖ్యంగా నిడదవోలు నియోజకవర్గాన్ని సమగ్రాభివృద్ధి దిశగా తీర్చిదిద్దడానికి ఇప్పటికే కోట్ల రూపాయల నిధులతో పనులు జరుగుతున్నాయని, ప్రతి సమస్యను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు. నిడదవోలు అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తాను కట్టుబడి ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు.

# చింతపల్లిలో 9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

### అల్లూరి జిల్లా చింతపల్లిలో 9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

**అల్లూరి, (నినాదం):** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలను చలి పులి ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కొండ ప్రాంతాల నుంచి వీస్తున్న చల్లటి గాలుల కారణంగా రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యంత శీతలంగా ఉండే చింతపల్లిలో కనిష్ట ఉష్ణోగ్రత సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో స్థానికులు చలికి వణికిపోతున్నారు. తాజాగా చింతపల్లిలో 9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. కేవలం చింతపల్లిలోనే కాకుండా, లంబసింగి, అరకులోయ, పాడేరు, జీకే వీధి వంటి ఇతర ఏజెన్సీ మండలాల్లో కూడా కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపు నమోదవుతున్నాయి. సముద్ర మట్టానికి సుమారు 3600 అడుగుల ఎత్తులో ఉండే ఈ ప్రాంతాల్లో, సాధారణంగా అక్టోబర్ నుంచి జనవరి మధ్య చలి తీవ్రత పెరుగుతుంది. ఈ అనూహ్య ఉష్ణోగ్రతల పతనం కారణంగా ఉదయం 10 గంటల వరకు కూడా దట్టమైన పొగమంచు కమ్ముకుంటోంది.



**పొగమంచు ప్రభావం**
అల్లూరి జిల్లాలోని మన్యం ప్రాంతాలలో దట్టంగా కురుస్తున్న పొగమంచు జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా ఉదయం వేళల్లో రహదారులపై పొగమంచు కమ్మేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దృష్టి గోచరత (విజిబిలిటీ) తగ్గడంతో వాహనాలు నెమ్మదిగా లైట్లు వేసుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ చలి తీవ్రత వల్ల వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారు. చలి నుంచి ఉపశమనం పొందేందుకు గిరిజనులు, స్థానికులు చలిమంటలు వేసుకుంటున్నారు. అయితే, ఈ గడ్డకట్టే చలి మరియు పొగమంచు పరిస్థితులు పర్యాటకులను మాత్రం విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

ఆంధ్ర కశ్మీర్‌గా పేరుగాంచిన లంబసింగి, అరకులోయ, చెరువులవెనం వంటి పర్యాటక ప్రాంతాలకు సందర్శకుల తాకిడి పెరుగుతోంది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.



# జలాంతర్గాముల నిర్మాణంలో భారత్ ప్రగతి

## డిసెంబర్ 8... జలాంతర్గామి దినం

ఎడిటోరియల్

భారత దేశములో జలాంతర్గామి దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబరు 8 వ తేదీన జరుపు తారు. డిసెంబర్ 1967 లో భారత నౌకాదళంలో ప్రవేశపెట్ట బడిన తొలి జలాంతర్గామి – ఐ ఎన్ ఏస్ కల్వరి. కల్వరిని భారత నౌకాదళంలో ప్రవేశ పెట్టబడిన రోజైన డిసెంబర్ 8న జలాంతర్గామి దినంగా భారత నావికాదళం జరుపు కుంటుంది. జలాంతర్గామి నీటిలో మునిగి ప్రయాణం చెయ్యగల వాహనం. వివిధ దేశాల నావికా రక్షణ దళాల్లో జలాంతర్గామి ఒక ముఖ్య భాగం. జలాంతర్గామిని మొదటగా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విస్తృతంగా ఉపయోగించారు. ప్రత్యర్థులు జలగర్భ మార్గాల ద్వారా దొంగదెబ్బ తీసే అవకాశం ఉందని క్రీ.పూ. 332లోనే గుర్తించాడు అలెగ్జాండర్. అందుకే జలాల కింద కూడా పహారా కాయాలని అనుచరులను ఆదేశించాడు. ఓ అమోఘమైన ఘంటజాడీ (డైవింగ్ బెల్) ని రూపొందించి దాన్లో ఆయనే స్వయంగా జలాల్లోకి దిగినట్టు ప్రచారంలో ఉంది. పదిహేనో శతాబ్దం చివర్లో.. విఖ్యాత దార్శనికుడైన లియోనార్డో డావిన్సీ.. జల మధ్యంలోకి దూసుకుపోయే సైనిక పాటవం గురించి ప్రస్తావించాడు.

ఇంగ్లండ్‌లో ఉంటున్న డచ్ వైద్యుడు కొర్నీలియస్ డ్రబ్బెల్ 1620లో ఎక్కువ సమయం నీటిలోపల ఉండి గొర్రె తోలుతో కప్పిన చెక్క పెట్టెలాంటి దీనిలో– తెడ్డువేసే వారితో సహా మొత్తం 20 మంది ప్రయాణించేందుకు వీలైన తొలి జలాంతర గమన వాహనం సిద్ధం చేశాడు. 1776 సెప్టెంబరులో న్యూయార్క్ ఓడరేవులో మోహరించిన బ్రిటన్ యుద్ధనౌకలపై 'దొంగదాడి'కి అమెరికా సిద్ధం కాగా, ప్రత్యర్థుల కళ్లు గప్పి, వాళ్ల ఓడలకు రంధ్రాలు చేసి, వాటిని ముంచెయ్యటం లక్ష్యంగా, యేల్ విశ్వవిద్యాలయం విద్యార్థి డేవిడ్ బుష్‌నెల్ పైకి కనబడకుండా తాబేలులా నీటిలోనే ప్రయాణించే 'టర్టిల్'ను సిద్ధం చేశాడు.

అమెరికాకు చెందిన రాబర్ట్ ఫల్టన్ 1798లో జలాంతర్గామి లోపలి గోడ చుట్టూ మరో పై గోడ నిర్మించి.. మధ్య ఖాళీలో నీరు నింపేలా బలాస్ట్ ట్యాంకులు అమర్చాడు. అమెరికా, రష్యాలు జలాంతర్గాములతోనే ప్రచ్ఛన్న యుద్ధం సాగించిన క్రమంలో... జలాంతర్గాములు డీజిల్ నింపుకోవటం కోసం పైకి రావడం వల్ల శత్రువుల కంట బడటం జరుగగా, ఆ ఇబ్బందిని అధిగమించ డానికి 1954లో అమెరికా మొట్టమొదటి సారిగా అణుఇంధనంతో నెలల తరబడి నీటిలోనే నడిచే 'యుఎస్ఎస్ నాటిలస్'ను, ఆ తర్వాత బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ జలాంతర్గాములను రూపొందించింది.

భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్ర పరచుటలో, అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ – విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ – ముంబాయి దక్షిణ కమాండ్ – కోచి, అండమాన్ నికోబార్ నావల్ – పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి. 1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది. 1987లో భారత నౌకా దళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు. జలాంతర్గాముల నుండి టార్పిడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ – ఐ ఎన్ ఏస్ షల్కి. 1967 లో డిసెంబర్ 8న భారత నౌకాదళంలో తొలి జలాంతర్గామి – ఐ ఎన్ ఏస్ కల్వరి ప్రవేశ పెట్ట బడింది.

ప్రపంచంలో అమెరికా, రష్యా, చైనా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియాతో పాటు భారత దేశం ఏడు దేశాలు అణుశక్తితో నడిచే జలాంతర్గాములను కలిగి ఉన్నాయి.

కల్వరి తరగతి సబ్‌మెరైన్ ప్రాజెక్ట్–75లో జలాంతర్గామి తరగతికి చెందిన ఐఎన్ఎస్ కల్వరి, ఖండేరి, కరంజ్ జలాంతర్గాములను మన దేశంలో ఇప్పటికే ప్రారంభించారు. 2023 నవంబర్ చివరి వారంలో ఫ్రాన్స్‌కు చెందిన నావల్ గ్రూప్‌తో కలిసి ముంబయి లోని మజాగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ నిర్మించిన స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన జలాంత ర్గామి ఐఎన్ఎస్ వేలా నావిక దళంలోకి ముంబైలోని నావల్ డాక్‌యార్డ్‌లో చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ కరంబీర్ సింగ్ సమక్షంలో జలప్రవేశం చేసింది. భారత రెండో అణు జలాంతర్గామి 'ఐఎన్ఎస్ అరిఘాత్' 2024 ఆగస్టు 29న నౌకాదళంలో చేరింది.

అలా కల్వరిని భారత నౌకాదళంలో ప్రవేశ పెట్టబడిన డిసెంబర్ 8న భారత నావికా దళం జలాంతర్గామి దినంగా జరుపు కుంటుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# రాజకీయ రాట్నం

ఇప్పుడు పల్లెలన్నీ రాజకీయ
రాట్నంపై
రంజుగా తిరుగుతున్నయ్
తల్లి పై పిల్ల సమరం
తట్టుకోలేక తల్లి అమరం
అన్న పై తమ్ముడి పదవి పోరాటం
ఎక్కడికి పోయిందో పేగు ఆరాటం
కుటుంబాల మధ్య మొదలైంది గలాటం

పొద్దుగాల మనపొంటి తిరిగినోడు
పొద్దుగూకాక పగోని పంచన
చేర్తాండు
మనోడెవరో మందోడెవరో
గుర్తు పట్టడానికి
బుర్ర కుక్కర్ విజిల్ లా అయితాంది
పచ్చ నోటు పరుగులు పెట్టి
పోటీలో ఉన్న
పెయ్యిలకు కునుకు లేకుండ జేత్తాంది

ఇప్పుడు పల్లెలు సుక్క ముక్క తోటి
సుతారంగా ఊరేగుతున్నయ్
ఆశావాహులు అరెకరం అమ్ముకొని
ఓటర్ల పై బలంగా భరోసా
పెట్టుకుంటాను
ఫలితం రాకపోతే వారు పాడెక్కుడే
ఆలి పుస్తెలమ్ముకొని హర్రాజు
పడ్తాంద్రు
ఫలితం రాకపోతే ఫ్యానుకు ఏలాడుడే
ఉన్నోడికి ఎంతపోయిన ఏమికాదు
సోలెడు గింజల కోసం తండ్లాట పడే
తనువులకు ఎదురు దెబ్బలు తగిలితే
తరం మొత్తం పగటి చుక్కలు
చూడాల్సిందే
బతుకంతా కన్నీళ్ల ఆర్ధ్రత కావాల్సిందే
ఆలోచించి అడుగు వేయండీ
అంధకారంలోకి జారకండి.

**తాటిపాముల రమేశ్ (తార )**
**7981566031**



# రాజకీయ కాలుష్యానికి బలవుతున్న పల్లెబంధాలు

## మానసిక ఒత్తిడిలోకి గ్రామ సమాజం.. రాజకీయ వైరస్ పల్లెల్లోకి
## పల్లె రాజకీయాల్లో విషబీజం.. చీలిపోతున్న మనసులు

**పంచాయతీ ఎన్నికలు: గ్రామాల అభివృద్ధి నుంచి బంధాల విభజన వరకా...**

ఒకప్పుడు పల్లెసీమలు ప్రశాంతతకు, పరస్పర ప్రేమాభిమానాలకు ప్రతీకగా ఉండేవి. కానీ నేడు అదే పల్లెల్లోకి రాజకీయ కాలుష్యపు గాలులు ప్రవేశించాయి. పంచాయతీ ఎన్నికలు గ్రామాభివృద్ధికి పునాది కావాల్సిన సమయంలో, కుటుంబాలను, బంధాలను చీల్చే విభజన సంస్కృతి పెరుగుతోంది. ఈ పరిస్థితి నేడు ప్రతి గ్రామంలో సామాజిక సమస్యగా మాత్రమే కాదు మానసిక ఆరోగ్య సమస్యగా మారింది.

**ఇంటికో పంచాయతీ – ఊరికో యుద్ధం**


ప్రస్తుతం పల్లెల్లో ఇంటికో పంచాయతీ మొదలైంది. అన్నదమ్ములు వేర్వేరు రాజకీయ కండువాలతో పోటీలో నిలబడుతున్నారు. మామా అల్లుండ్లు వేర్వేరు రంగు జెండాలు పట్టుకుంటున్నారు. అక్క చెల్లెళ్ళు వేర్వేరు రాజకీయ పార్టీలు ఎంచుకుంటున్నారు. ఎన్నికల ముందు ప్రేమాభిమానాల వరుసలు కనిపిస్తాయి కానీ ఫలితాల తర్వాత అవి మిగులుతాయా? లేక చెదిరిపోతాయా? ఇదే నేడు గ్రామాల గుండెల్లో నిలిచిన అతిపెద్ద ప్రశ్నగా మారింది. ఈ పరిస్థితి వల్ల ఇళ్లలో నిత్య కలహాలు, అనుమానాలు, కోపావేశాలు, మాటల యుద్ధాలు పెరుగుతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య భద్రత, విశ్వాసం తగ్గిపోతుండడం ఒక మానసిక సంక్షోభానికి దారి తీస్తోంది.

**పిల్లల మనసులపై పడుతున్న గాయాలు**

ఎన్నికల హింస, గొడవలు, కోపావేశాలు చూస్తూ పెరుగుతున్న పిల్లలు భయంతో, అయోమయంతో, అసురక్షిత భావనతో ఎదుగుతున్నారు. ఇలాంటి పిల్లల్లో బూతులు మాట్లాడే అలవాటు, కొట్టుకోవడం. అబద్దాలు చెప్పడం. ద్వేష భావాలు త్వరగా పెరుగుతున్నాయి. రేపటి తరానికి చెందిన ఈ పిల్లలు అసహనశీలతతో కూడిన పౌరులుగా తయారయ్యే ప్రమాదం ఉంది. గ్రామ భవిష్యత్తు పిల్లల చేతుల్లో ఉంటే, ఈ రోజు ప్రవర్తనే రేపటి సమాజాన్ని నిర్ణయిస్తుంది.

**మానవ సంబంధాలను మట్టుపెడుతున్న రాజకీయ వైరస్**

ప్రస్తుతం రాజకీయ పోటీ ఒక వైరస్‌లా మానవ సంబంధాలను మట్టుపెడుతోంది. గెలిచినవారయినా ఓడినవారయినా సరే ఎన్నికలు పూర్తయిన తర్వాత వారిద్దరూ అదే ఊర్లో తిరగాల్సిందే. అదే బావిలో నీళ్లు తాగాలి, అదే పొలంలో పంటలు పండించాలి, అదే దేవాలయంలో పక్కపక్కనే నిలబడి మంగళ హారతి అందుకోవాలి. కానీ మనసుల్లో మాత్రం ద్వేషం, అసూయ, అవమానం, ప్రతీకారం అనే భావనలు నాటుకుపోతున్నాయి. ఇవి క్రమ క్రమంగా డిప్రెషన్, ఆందోళన, నిద్రలేమి, కోప నియంత్రణ లోపం వంటి మానసిక సమస్యలను పెంచుతున్నాయి. అయితే ఈ చిన్న పంచాయతీ పదవుల కోసం



మనిషి మనిషినే కోల్పోవడం ఎంతో దురదృష్టకరం.

**రాజకీయ విభజనతో పెరుగుతున్న మానసిక ఒత్తిడి**

గ్రామాల్లో ఎన్నికల వాతావరణం ప్రస్తుతం కేవలం రాజకీయ ఉద్రిక్తత మాత్రమే కాదు సామూహిక మానసిక ఒత్తిడిగా మారుతోంది. ఎవరు ఏ పార్టీకి ఓటు వేస్తారో తెలుసుకునే వరకు అనుమానం, భయం, కోపం, అపనమ్మకం అనే భావాలు మనుషుల మనసుల్లో పెరిగిపోతున్నాయి. ఇవి క్రమంగా రక్తపోటు, నిద్రలేమి, ఆందోళన రుగ్మతలు, కోప నియంత్రణ లోపం వంటి సమస్యలకు దారి తీస్తున్నది.

**ఐదేళ్ల పదవీ – నూరేళ్ల బంధం ఏదీ ముఖ్యం**

పదవి ఉండేది కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే. కానీ మనిషి జీవితంతో వచ్చే బంధం మాత్రం నూరేళ్లు, అమూల్యం, అద్భుత జ్ఞాపకాలు శాశ్వతము. రాజకీయాల వల్ల చీలిపోయే గ్రామం అసలు అభివృద్ధి చెందదు. అది ఓడిపోయిన అభ్యుదయం. అది గెలిచిన ద్వేషం. పంచాయతీ ఎన్నికలు పోటీదారుల మధ్య ఉండాలి. కానీ అవి మనిషి మనిషి కి మధ్య యుద్ధంగా మారకూడదు. మనసులు చీలిన చోట అభివృద్ధి వచ్చినా, ఆనందం సంతోషం మాత్రం పుట్టదు.

**తప్పు నాయకుల్లో కాదు, మనలోనే....**

రంగులు, వర్గాలు, మతాలు, గుంపుల పేరుతో విభజించే నాయకులకంటే, మన ప్రేమాభిమానాలను రాజకీయ పదవుల కోసం పణంగా పెట్టే మనమే పెద్ద తప్పు చేస్తున్నాం. నాయకుడు ఓటు కోసం వస్తాడు కానీ మనసు విరగడానికి కారణం చాలా సార్లు మన అతి ఆత్మాభిమానం, అహంకారం, పట్టుదలే అవుతాయి. పదవి వస్తుంది, పోతుంది కానీ బంధాలు తెగిపోతే అవి తిరిగి రావు. బంధాల బాధ జీవితాంతం మనసును బాధిస్తూ ఉంటుంది.

**గ్రామ సమాజం సరైన నిర్ణయం తీసుకోవాలి**

పంచాయతీలు గెలవాలి కానీ పల్లెగుండెలు చీల్చకూడదు. రాజకీయాలు రావాలి కానీ మనిషి బంధం పోకూడదు. ఎన్నికలు ముగిశాక కూడా గ్రామంలో మాట్లాడుకునే మనుషులు ఉండాలి, పలకరించే హృదయాలు ఉండాలి, కలిసి పండుగలు చేసుకునే బంధాలు నిలబడి ఉండాలి. అప్పుడే నిజమైన అభివృద్ధి. అదే నిజమైన విజయం. అదే అసలు సిసలు పంచాయతీ.

**మహిళల పై పడుతున్న మౌన భారము**

భర్తల రాజకీయ గొడవల వల్ల ఇంట్లో భద్రత లేకుండా పోతోంది. మానసిక హింస, మాటల దాడులు పెరుగుతున్నాయి. ఎన్నికల సమయంలో గ్రామ మహిళలు భయంతో, మౌనంగా, ఒత్తిడితో బ్రతుకుతున్నారు. కానీ చాలా సార్లు ఈ మానసిక బాధ బయటికి చెప్పుకునే అవకాశమే ఉండదు.

**పదవి కంటే బంధమే గొప్పది- మానసిక ఆరోగ్యానికి అదే రక్ష**

పదవులను మనిషి అలంకరిస్తాడు కానీ బంధాలే మనిషికి నిజమైన ఆనందాన్ని, మానసిక ప్రశాంతత ఇస్తాయి. బంధాలు బలంగా ఉంటే మనిషి విపత్తుల్ని తట్టుకునే శక్తిని పొందుతాడు. బంధాలు బలహీనమైతే అదే మనిషి ఒంటరితనం, డిప్రెషన్, నిరాశలోకి జారిపోతాడు. అందుకే పదవుల కోసం బంధాలను బలి చేసుకోవద్దు. గెలుపు సంతోషాన్ని ఇవ్వాలి కాని మనుషుల మధ్య విషాదాన్ని మిగిల్చకూడదు విద్వేషం ను రెచ్చగొట్ట కూడదు. విడి విడిగా పోటీ పడండి గెలిచాక కలిసి బంధాలను నిలుపుకోవాలి. అదే గ్రామానికి నిజమైన మానసిక ఆరోగ్యం. ఎన్నికలు తాత్కాలికం, కానీ మానసిక గాయాలు శాశ్వతం. ఎన్నికల్లో గెలిస్తే పదవి రావచ్చు కానీ బంధాలు పోతే జీవితాంతం పశ్చాత్తాపమే మిగులుతుంది.

**- డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి,**
**రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్**
**9703935321**



# చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన గౌతమ బుద్ధుడు



## (08 డిసెంబర్ "బోధి దినోత్సవం" సందర్భంగా)

క్రీ. పూ. 623లో రాణి మాయాదేవి–శుద్ధోదనుడు దంపతులకు నేపాల్‌లోని లుంబినీలో సిద్ధార్థ గౌతముడు జన్మించాడు బుద్ధుడు. లుంబినిలో బుద్ధుడి జననానికి రుజువుగా మాయా దేవి ఆలయం, దాని పరిసర తోటలు, నాటి అశోక స్తంభం నిలుస్తున్నాయి. బుద్ధుడి జన్మదినం విషయంలో చాంద్రసౌర/బౌద్ధ క్యాలండర్ల ప్రకారం పలు వాదనలు, తేదీలు ఉన్నప్పటికీ బుద్ధ పూర్ణిమ రోజున జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. బుద్ధుడి జననంతో పాటు బుద్ధుడి జ్ఞానోదయం, మహాపరా నిర్మాణాలను కూడా ఈ రోజు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నాయి. బుద్ధుడి జన్మదినం తేదీలోనే ఆయన 80వ ఏట మహానిర్యాణం బీహార్‌లోకి ఖుషీనగర్‌లో జరిగినట్లు చరిత్ర చెబుతోంది. బుద్ధుడి జననం నేపాల్‌లోని లుంబినిలో జరిగిందని, నేటి బీహార్‌లోని బోధ్ గయలో బోధి వృక్షం కింద 08 డిసెంబర్ రోజు మోక్ష – జ్ఞానోదయం జరిగిందని నమ్ముతారు. గౌతమ బుద్ధుడిని విష్ణు భగవానుడి 9వ అవతారంగా (8వ అవతారంగా బలరాముడు) కూడా నమ్ముతారు.

**భగవాన్ బుద్ధుడికి పలు నామాలు:**

'బోధి' అనగా 'జ్ఞానోదయమైన వివేకవంతుడు' అని అర్థం. గౌతమ బుద్ధుడు తనను తాను "తథాగతుడు"గా అభివర్ణించుకున్నాడు. అథాగతుడు అనగా "అలా వెళ్లిన వాడు", "సత్యాన్ని కనుగొన్న వాడు" లేదా "పరిపూర్ణత పొందిన వాడు" అని అర్థం. 'శఖ్యముని(రుషి)'గా కూడా బుద్ధుడిని పిలవడం జరుగుతున్నది. భగవాన్ గౌతమ బుద్ధుడికి లోకవీడు(జ్ఞాని), సుగటొ(సుభాషి), సమ్మసం బుద్ధో(జ్ఞానోదయం అయిన వాడు), భగవతి(దీవెనలు పొందిన వాడు), అనుత్తరో పురుష–దమ్మ–సారథి (మహా శిక్షకుడు), సత్వదేవ–మనుస్సనమ్(మానవ సురుల బోధకుడు), అరహమ్(అపార గౌరవమైనా వ్యక్తి), విజ్జికా–కర్బన–సంపనొ(సత్ప్రవర్తన/ఆదర్శ ప్రవర్తన కలిగిన వాడు) అను పలు నామాలు ఉన్నాయి. 'సిద్ధార్థుడు' అనగా "లక్ష్య సాధకుడు" అని అర్థం.

**ధర్మచక్రం - లార్డ్ బుద్ధుడి అష్ట సద్గుణాలు:**

వైశాఖ మాసంలో వచ్చే పవిత్ర బుద్ధ పౌర్ణమి, 08 డిసెంబర్ రోజు బోధి దినంగా ప్రపంచ మానవాళి భగవాన్ బుద్ధుడి బోధనలను మరోసారి గుర్తు చేస్తున్నది. బౌద్ధ మతస్థుల్లో బుద్ధుడి జననం, జ్ఞానోదయం, మరణం అనే మూడు ముఖ్య అంశాలను ఒకే రోజు జరుపుకోవడం విశేషం. భగవాన్ గౌతమ బుద్ధుడు శాంతికి ప్రతిరూపం. పేదల పట్ల కరుణ, దయ కుమ్మరించే ఆపన్నహస్తం. ఎనిమిది చువ్వలతో కూడిన ధర్మచక్రం ఆధారంగా చక్కటి చూపు, చక్కటి మాట, ఉత్తమ వ్యక్తిత్వ ప్రవర్తన, జీవనోపాధి హక్కు, అవసర ప్రయత్నం, బుద్ధిపూర్వక సన్మార్గం, ఉత్తమ పరిష్కార గుణం, పరమాత్మమ సమాధి అను ఎనిమిది భగవాన్ బుద్ధుడి బోధనలు మానవాళికి అందించారు. సిద్ధార్థ గౌతముడిగా జన్మ ప్రారంభించిన ఆధ్యాత్మిక నాయకుడు, తత్వవేత్తగా ప్రపంచ శాంతి, అహింస, దయాగుణం, ప్రేమ, సత్యధర్మాలు లాంటి మానవీయ విలువలను బోధించి మానవాళికి దారినదీపంగా నిలిచారు.

**సిద్ధార్థుడి వ్యక్తిగత జీవితం:**

రాజవంశంలో పుట్టి విలాసాల మధ్య ఎదిగాడు సిద్ధార్థ గౌతముడు. తన జీవితంలోని 29వ ఏట ప్రపంచ మానవాళి కష్టనష్టాలను తెలుసుకోవడానికి, విలాసాలు/రాజ్యపాలన వదిలి బయటి ప్రపంచంలోకి అడుగిడినాడు. ఈ పర్యటనలో వృద్ధులు, రోగులు, శవాలను చూసి చలించి పోయారు. ఈ లోక సంచార యాత్ర చివరలో ఒక మానవతామూర్తి అయిన రుషి బోధనలు విని ప్రభావితం అయ్యారు. వీటన్నింటినీ జీర్ణించుకున్న సిద్ధార్థుడు తన రాజ విలాసాలను వదిలి సంచార సన్యాసిగా మారి పోయారు. వీటితో సంతృప్తి చెందక ఏండ్ల పాటు ధ్యానం చేసి జ్ఞానోదయం కోసం పరితపించి తుదకు కృతకృత్యులయ్యారు. తినడానికి అన్నం ఉన్న వాడు ధనవంతుడైతే ఆ తిండి గింజలను పండించే వాడు అత్యంత ధన గుణవంతుడు అని బోధించాడు గౌతముడు.

ఇండియా, నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్, ఇండోనేషియా, మియాన్మార్ దేశాల్లో బోధి దినం ఒక పవిత్ర పండుగగా నిర్వహించుతుంటారు. ఈ రోజున బుద్ధుడి కేంద్రాల సందర్శనలు, ప్రత్యేక పూజలు, పూలు/దీపాలు/సుగంధ ద్రవ్యాలతో ప్రార్థనలు, ధ్యానయోగాలు, పేదలకు చేయూత ఇవ్వడం, పశుపక్షాదుల స్వేచ్ఛ పట్ల ప్రచారాలు నిర్వహించుకోవడం కొనసాగుతున్నది. అజ్ఞాన అంధకారంలో మునిగి చీకటి బతుకులు బతుకుతున్న విశ్వ మానవాళిని జాగృతం చేయడానికి రాజభోగాలను త్యాగం చేసిన భగవాన్ గౌతమ బుద్ధుడి బోధనలను మన జీవిత సన్మార్గ ప్రయాణానికి వినియోగించుకుందాం, జ్ఞానోదయం పొందే ప్రయత్నాలు చేద్దాం.

**డా బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**


### అంజీర పండ్లు

# శాఖాహారమా లేక మాంసాహారమా..?



శీతాకాలంలో ప్రజలు డ్రైఫ్రూట్స్‌ని ఎక్కువగా తింటారు. అలాంటి ఎండిన పండ్లలో అంజీర్ పండ్లు కూడా ఒకటి. అవి డ్రైఫ్రూట్‌గా, ఫ్రూట్‌గా కూడా తినొచ్చు. అవి రుచికరమైనవి. అనేక పోషకాలతో నిండి ఉంటాయి. అయితే, అంజీర్ పండ్లు శాఖాహారమా లేదా మాంసాహారమా? ఈ సందేహం మీకు కూడా ఎప్పుడైనా వచ్చిందా..? చాలా మంది వాటి లోపల ఉండే క్రంచీ భాగాలను చూసి గందరగోళానికి గురవుతారు. అవి మాంసాహారం అని కూడా అనుకుంటారు. మీరు కూడా ఈ గందరగోళంలో పడిపోయి ఉంటే.. అంజీర్ పండ్ల వాస్తవికతను, వాటిని శాఖాహారులు తినవచ్చో లేదో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం..

భారతదేశంలో గుజరాత్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులలో అంజీర్లను పండిస్తారు. కానీ, మహారాష్ట్ర అతిపెద్ద ఉత్పత్తిదారు. పూణే, దాని చుట్టుపక్కల దాదాపు 900 హెక్టార్లలో పండిస్తారు. ఇక్కడ పండించే పూనా అంజీర్ దాని తీపి రుచి, మృదువైన ఆకృతి, ఎక్కువ కాలం నిల్వ ఉండటం వల్ల దేశవ్యాప్తంగా బాగా డిమాండ్ చేయబడింది. ప్రపంచంలోనే అత్యంత పురాతంగా పండిస్తున్న పండ్లలో అంజీర్ పండ్లు ఒకటి. ఇవి క్రి. పూ. 9400-9200నాటివి. లోపల ఉండే క్రంచీ భాగాలు వాస్తవానికి విత్తనాలు. వీటిని అకీన్స్ అని పిలుస్తారు. ప్రాచీన గ్రీకులు వాటిని పవిత్రంగా భావించారు. ఒలింపిక్ విజేతలకు అంజూర పండ్లను బహుమతులుగా ఇచ్చేవారు. ఈ పండు పొడి వాతావరణంలో బాగా పెరుగుతుంది. అంజూర పండు మూసి ఉన్న పువ్వు లోపల ఏర్పడుతుంది. ఇక్కడ గాలి లేదా తేనెటీగల ద్వారా పరాగసంపర్కం జరగదు.. ఒక ప్రత్యేక రకం కందిరీగ పువ్వులోకి ప్రవేశిస్తుంది. కానీ, తప్పించుకోలేక చనిపోతుంది. అంజూరపు ఫైసిన్ ఎంజైమ్ తరువాత పండ్లను ప్రోటీన్‌గా మారుస్తుంది. అంజూర పండ్లు మాంసాహారమని ప్రజలను ఒప్పించడానికి ఈ సహజ ప్రక్రియను తరచుగా ఉపయోగిస్తారు. కానీ ప్రతి అంజూరపు విషయంలో ఇది జరగదు. ఈ పరాగసంపర్కం కొన్ని రకాల అంజూర పండ్లలో మాత్రమే జరుగుతుందని నిపుణులు అంటున్నారు. పండించిన చాలా రకాలకు కందిరీగ పరాగసంపర్కం అవసరం లేదు. వాణిజ్యపరంగా లభించే 99శాతం ఎండిన అంజూర పండ్లలో ఈ ప్రక్రియ ఉండదు. అందువల్ల లోపల ఉండే ధాన్యాలు కీటకాల అవశేషాలు కాదు. కేవలం విత్తనాలు మాత్రమే. vegan food and living ప్రకారం, అంజీర్ పండ్లను పూర్తిగా శాఖాహారంగా పరిగణిస్తారు. వాటి క్రంచీ భాగాలు కేవలం సహజ విత్తనాలు. మత విశ్వాసాల కారణంగా ఎవరైనా అసౌకర్యంగా భావిస్తే, వాటిని నివారించడం వ్యక్తిగత నిర్ణయం కావచ్చు. అయితే, శాస్త్రీయంగా చెప్పాలంటే, అంజీర్ పండ్లు శాఖాహారులకు పూర్తిగా సురక్షితమైన, పోషకమైన డ్రై ఫ్రూట్.



# జామపండు మీ హెల్త్ గేమ్ ఛేంజర్



### రోజు ఒకటి తినడం వల్ల కలిగే ఉపయోగాలు తెలిస్తే...

జామపండ్లలో డైటరీ ఫైబర్ ఉంటుంది. ముఖ్యంగా తొక్కతో తింటే మరీ మంచిది. ఇది పేగు కదలికలను మెరుగుపర్చి మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. జామపండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి శరీర కణాలు డ్యామేజ్ కాకుండా కాపాడుతాయి. తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ల బారినపడకుండా చూసుకోవచ్చు. జామపండ్లలోని ఫైబర్ రక్తంలో షుగర్ ఒక్కసారిగా పెరగకుండా కాపాడుతుంది. షుగర్ నెమ్మదిగా రిలీజ్ కావడం వల్ల ఎనర్జీ కూడా ఎక్కువసేపు ఉంటుంది. డయాబెటిస్ రాకుండా కాపాడుకోవచ్చు. జామపండ్లలోని పొటాషియం, ఫైబర్ వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరాయిడ్స్ ఎక్కువగా ఉన్నవారు ఈ జామ పండ్లు తింటే సమస్య తొందరగా తగ్గుతుంది. జామపండ్లలో కేలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. తద్వారా తొందరగా కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. ఆకలి అదుపులో ఉంచి బరువు తగ్గేలా చేస్తుంది. జామపండ్లలోని ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్స్, టానిన్స్ ఉంటాయి. వీటిలోని యాంటీ ఇంఫ్లమేటరీ గుణాలు కీళ్లలో మంట, వాపు వంటి సమస్యలు రాకుండా కాపాడుతాయి. తద్వారా ఆర్థరైటిస్ రాకుండా కాపాడుకోవచ్చు. జామపండ్లలోని పోషకాలు కంటికి కావాల్సిన పోషకాలను అందిస్తాయి. తద్వారా వయసు పెరిగినా కంటి సంబంధ సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. జామపండ్లలో విటమిన్ సి ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మ సౌందర్యాన్ని మెరుగుపరుస్తుంది. రోజుకు ఒక జామ పండు తింటే ఎల్లపుడూ యవ్వనంగా కనిపించొచ్చు. జామపండ్లలో పాలిఫినాల్స్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయి. ముఖ్యంగా పేగు క్యాన్సర్ రాకుండా కాపాడుకోవచ్చు.

### ఉదయాన్నే టీ, కాఫీలు వద్దు..

# చియాసీడ్ వాటర్‌తో సమస్యలన్నీ దూరం!



శీతాకాలంలో మన శరీరాలను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మనం వివిధ రకాల ఆహారాలను తీసుకుంటాం.. ఆరోగ్యకరమైన ఆహారాలతో ఉదయం ప్రారంభించడం వల్ల రోజు మాత్రమే కాకుండా మన ఆరోగ్యం కూడా మెరుగుపడు తుందని చెబుతారు. అయితే, చాలా మంది తమ రోజును టీ, కాఫీతో ప్రారంభించడానికి ఇష్టపడ తారు. ఇవి వారి ఆరోగ్యానికి హానికరం. మీరు మీ రోజును ప్రారంభించడానికి ఆరోగ్యకరమైన పానీయం కోసం చూస్తున్నట్లయితే, మీరు చియా గింజల నీటిని తీసుకోవడం మంచిది. ఇవి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. వాటిలో ఫైబర్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్, యాంటీ ఆక్సిడెంట్లు, కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం వంటి లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరాన్ని అనేక ఆరోగ్య సమస్యల నుండి రక్షించడంలో సహాయపడ తాయి. కాబట్టి ప్రతి రోజూ చియా సీడ్స్ నానబెట్టిన నీటిని తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం.. బరువు తగ్గాలని చూసే వారు ప్రతిరోజూ చియా సీడ్స్ వాటర్ తాగడం చాలా మంచిది. వీటిలోని ఫైబర్ కడుపు నిండిన ఫీలింగ్ కలిగించి ఆకలి తగ్గిస్తుంది. దీంతో బరువు తగ్గవచ్చు. చియా సీడ్స్‌లో ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ చియా సీడ్స్ నానబెట్టిన నీళ్లు తాగడం వల్ల పేగులు శుభ్రంగా మారతాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. చియా సీడ్స్‌లోని ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు బాడీలో ఇంఫ్లమేషన్ తగ్గిస్తాయి.

# జుట్టుకే కాదు ఉల్లిపాయ రసంతో మరెన్నో లాభాలు



మొండి సమస్యలకు సంజీవని..! భారతీయ వంటగదిలో లభించే కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు ఆహార రుచిని పెంచడమే కాకుండా శరీరానికి కూడా మేలు చేస్తాయి. ఉల్లిపాయలు వాటిలో ఒకటి వీటిని అనేక విధాలుగా ఆహారంలో చేర్చుకోవచ్చు. సోడియం, పొటాషియం, ఫోలేట్లు, విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్ వంటి ఉల్లిపాయల లక్షణాలు శరీరాన్ని అనేక సమస్యల నుండి రక్షించడంలో సహాయపడతాయి. మీరు శరీరంలో అధిక కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవాలనుకుంటే ఉల్లిపాయ బెస్ట్ రెమిడీ అవుతుంది. కాబట్టి ఆలస్యం చేయకుండా ఉల్లిపాయ జ్యూస్ తాగడం వల్ల కలిగే లాభాలు, దీన్ని ఎవరు ఎక్కువగా తీసుకోవాలో తెలుసుకుందాం.

ఉల్లిపాయ రసం కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో, రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. మీరు అధిక రక్తపోటు సమస్యతో ఆందోళన చెందుతుంటే మీరు ఉల్లిపాయ జ్యూస్ తీసుకోవచ్చు. ఉల్లిపాయలలో క్వెర్సెటిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడే యాంటీఆక్సిడెంట్. ఉల్లిపాయ రసంలో సల్ఫర్ సమ్మేళనాలతో పాటుగా ఫ్లేవనాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి. బీపీ తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఉల్లిపాయ రసంలో తేనె కలిపి తాగడం వల్ల వ్యాధనిరోధశక్తి పెరుగుతుంది. ఉల్లిపాయ రసంలోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు చిన్న చిన్న ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ అందిస్తాయి. ఉల్లిపాయ రసం తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. ఉల్లిపాయ రసంలోని క్రోమియం డయాబెటిస్ నుంచి రక్షణ అందిస్తుంది. ఉల్లిపాయ రసంలో ఫైబర్‌తో పాటుగా ప్రీబయోటిక్స్ ఉంటాయి. ఇవి పేగు ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఉల్లిపాయ రసం తాగితే మలబద్ధకం, అజీర్తి తగ్గుతుంది. ఉల్లిపాయ రసంలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలు పెరగడాన్ని కంట్రోల్ చేస్తాయి. ఉల్లిపాయ రసం తాగితే క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది. ఉల్లిపాయ రసంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి మంట, వాపును కంట్రోల్ చేస్తాయి. ఉల్లిపాయ రసం తాగితే దీర్ఘకాలిక సమస్యలు తగ్గుతాయి. ఉల్లిపాయ రసంలోని పోషకాలు దగ్గు, జలుబు, గొంతు నొప్పిని కంట్రోల్ చేస్తాయి. ఉల్లిపాయ రసం తాగితే శీతాకాలంలో వచ్చే ఈ సమస్యలు తగ్గుతాయి. ఉల్లిపాయ రసంలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఉల్లిపాయ రసం తాగితే ముడతలు తగ్గుతాయి. మచ్చల్లేని చర్మం పొందవచ్చు. ఉల్లిపాయ రసంలో సల్ఫర్ సమ్మేళనాలు ఉంటాయి. ఉల్లిపాయ రసం రాసుకోవడం, తాగడం వల్ల జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.




### మీ కష్టార్జితాన్ని కోట్లుగా మార్చాలంటే..

# ఎలా పెట్టుబడి పెట్టాలి?




చాలా మంది తామ సంపాదనలో ఎంతో కొంత పొదుపు చేయాలని భావిస్తారు. అయితే ఆ పొదుపు చేసే మార్గం సరైంది అయితే మాత్రం వారి కష్టార్జితానికి తగిన ఫలితం దక్కుతుంది. అంటే ఏం లేదు.. సింపుల్‌గా చెప్పాలంటే మీ పొదుపుపై ఎక్కువ వడ్డీ తీసుకోవడం. అయితే ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న పెట్టుబడి మార్గాల్లో (సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) ఒకటి. అయితే సరైన సమాచారం, గైడెన్స్‌తో ప్రారంభించడం దీర్ఘకాలిక సంపదను నిర్మించడానికి సరళమైన, అత్యంత నమ్మదగిన మార్గం అని ఆర్థిక నిపుణులు విశ్వసిస్తున్నారు. ఈ రోజుల్లో యువ సంపాదకులు, విద్యార్థులు కూడా తమ భవిష్యత్తు కోసం సిద్ధం కావడానికి స్వీకరిస్తున్నారు. అందువల్ల సరైన నిధిని ఎలా ఎంచుకోవాలో తెలుసుకోవడం చాలా కీలకం.

**SIPని ఎలా ప్రారంభించాలి?**

SIPని ఎలా ప్రారంభించాలో, ఏ ఫండ్‌ని ఎంపిక చేసుకోవడంపై సరైన అవగాహన కలిగి ఉండాలి. ఆర్థిక నిపుణుడు హర్షవర్ధన్ కొత్తగా SIPలో పెట్టుబడి పెట్టాలని అనుకుంటున్నవారికి కొన్ని సూచనలు ఇచ్చారు. మొదటి పెట్టుబడి అనుభవం చాలా సానుకూలంగా ఉండాలని, తద్వారా కొత్త పెట్టుబడిదారులు అపార్థాలు లేదా తప్పుడు ఉత్పత్తితో నిరుత్సాహపడకుండా నమ్మకంగా ముందుకు సాగవచ్చని ఆయన అన్నారు. నిధిని ఎంచుకునే ముందు ఈ మూడు విషయాలను నిర్ణయించుకోండి. కాల వ్యవధి (ఎంతకాలం పెట్టుబడి పెట్టాలి)రిస్క్ తీసుకోవాలనే తపన (మీరు ఎంత రిస్క్ తీసుకోవచ్చు) ఆర్థిక లక్ష్యాలు (మీ లక్ష్యం ఏమిటి) లక్ష్యం ఉన్నత విద్య అయినా, వివాహం అయినా, ఇల్లు కొనడమైనా లేదా పదవీ విరమణ అయినా, సరైన నిధిని తదనుగు ణంగా ఎంచుకుం టారు.

**స్వల్పకాలిక లక్ష్యాల కోసం డెట్ ఫండ్లు మధ్యకాలిక హైబ్రిడ్ నిధులు**

ఈక్విటీ ఫండ్లు దీర్ఘకాలికంగా ఉత్తమమైనవిగా పరిగణించబడతాయి. యువతకు దీర్ఘ కాలిక పెట్టుబడి అతిపెద్ద ప్రయోజనం కాంపౌండింగ్, ఇది కాలక్రమేణా నిధి వేగంగా వృద్ధి చెందడానికి వీలు కల్పిస్తుంది. SIP మొత్తం ఎంత చిన్నదైనా, ఆర్థిక సలహాదారుని సంప్రదించడం ముఖ్యమని హర్షవర్ధన్ అన్నారు. సరైన నిధిని ఎంచుకోవడానికి, నష్టాలను అర్థం చేసుకోవడానికి, లక్ష్యాలను నిర్దేశించు కోవడానికి మీకు సహాయపడుతుంది. ఇది మీ మొదటి పెట్టుబడి అనుభవాన్ని సురక్షితంగా, సానుకూలంగా చేస్తుంది.

### 5 విషయాలే ధీరూభాయ్ అంబానీ

# సక్సెస్‌కు ప్రధాన కారణం!

ధీరూభాయ్ అంబానీ భారతదేశంలోని అగ్రశ్రేణి వ్యవస్థాపకులలో ఒకరు. ఒక సాధారణ ఉద్యోగంతో ప్రారంభించి దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాలలో ఒకదానిని నిర్మించారు. ప్రతి వ్యాపారవేత్తకు స్ఫూర్తినిచ్చే వ్యూహాల నుండి ఆయన విజయం వచ్చింది. ఇక్కడ ఆయన టాప్ ఐదు వ్యాపార వ్యూహాల గురించి తెలుసుకుందాం.

**ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి:**

ధీరూభాయ్ ఆవిష్కరణల పట్ల ఆసక్తి కలిగి ఉన్నాడు. ముడి పదార్థాల నుండి తుది ఉత్పత్తుల వరకు ప్రతిదానినీ నియంత్రిం చడం ద్వారా వెనుకబడిన సమైక్యత నమూనాను స్వీకరించిన భారతదేశంలో ఆయన మొదటి వ్యక్తి. ఇది ఖర్చులను తగ్గించి నాణ్యతను పెంచింది. ఆయన తాజా సాంకేతిక పరిజ్ఞానాలను పరిచయం చేశారు. పరిశోధన, అభివృద్ధిలో భారీగా పెట్టుబడి పెట్టారు.? "ఈరోజు ఎవరు కొత్త ఆవిష్కరణలు చేస్తారో, వారు రేపు మార్కె ట్‌ను శాసిస్తారు" అనే సామెతను ఆయన బలంగా నమ్మారు.

**అతను నెట్‌వర్కింగ్‌లో నిష్ణాతుడు:**

ధీరూభాయ్‌ను "నెట్‌వర్కింగ్ రాజు" అని పిలవడం తప్పు కాదు. రాజకీయ నాయకులు, అధికా రులు, వ్యాపారవేత్తలు, సాధారణ ప్రజల నుండి అందరితోనూ ఆయన లోతైన సంబంధాలను పెంచుకున్నారు. ఈ సంబంధాలు కేవలం ప్రదర్శన కోసం కాదు, అతని వ్యాపారానికి జీవనాడి. లైసెన్సులు, నిధులు, ప్రభుత్వ ప్రాజెక్టులు - ప్రతిదీ అతని బలమైన నెట్‌వర్క్‌ను నిర్మించారు. రిస్క్ లేకుండా వ్యాపారం లేదు అనేది ధీరూభాయ్ అతిపెద్ద మంత్రం. చిన్న మూలధనంతో ప్రారంభించి అతను దేశంలోనే అతిపెద్ద కంపెనీని నిర్మించాడు.

### ఈ మూడింటిలో

# పెట్టుబడి పెడితే మీరే కింగ్

### వద్దన్నా కోటీశ్వరులు అవ్వుతారు



రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత, ప్రముఖ ఇన్వెస్టర్ రాబర్ట్ కియోసాకి పెట్టుబడులపై అవగాహన కల్పిస్తున్నారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితి దిగజారడం, పలు దేశాలు అర్థిక సంక్షోభంలో చిక్కుకోవడం, బంగారం రేట్లు అమాంతంగా పెరిగిపోతున్న క్రమంలో ఇన్వెస్టర్లకు పలు సూచనలు చేస్తున్నారు. ఎందులో పెట్టుబడులు పెడితే మంచిదనే దానిపై సోషల్ మీడియాలో సలహాలు ఇస్తున్నారు. దీంతో కియోసాకి సూచనలు చాలామంది ఫాలో అవుతుండ టంతో ఆయన పేరు మారుమ్రోగిపోతోంది. ఆయన ఎక్స్ అకౌంట్‌ను కోట్ల మంది ఫాలో అవుతూ ఇన్వెస్ట్‌మెంట్ చిట్కాలు తెలుసుకుం టున్నారు. తాజాగా కియోసాకి ఎక్స్‌లో మరో ఇన్వెస్ట్‌మెంట్ ట్రిక్ చెప్పారు. ట్రంప్ నిర్ణయాలతో యూఎస్ డాలర్ పడిపోతున్న క్రమంలో పెట్టుబడిదారు లకు కీలక సూచన చేశారు, యూఎస్ డాలర్లు పొదుపు చేసుకుంటే నష్టపోతారన్న ఆయన.. బై..బై యూఎస్ డాలర్ అంటూ వ్యాఖ్యానిం చారు. యూఎస్ డాలర్లను కలిగి ఉంటే మీరు తుడుచుకుపెట్టుకుపోతారంటూ తెలిపారు. ఈ గడ్డు పరిస్థితుల్లో డబ్బులు ఎందులో ఇన్వెస్ట్ చేస్తే మంచిదనే దానిపై కియోసాకి పలు సూచనలు చేశారు. బంగారం, వెండి, బిట్ కాయిన్లలో పెట్టుబడి పెడితే మంచిదని సూచించారు. వీటిల్లో పెట్టుబడి పెడితే మీరు నష్టపోయే అవకాశం ఉండదని, యూఎస్ డాలర్లలో పొదుపు చేస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. బంగారం, బిట్ కాయిన్లలో పెట్టుబడులు పెడితే డాలర్ పతనమైనా మీకు ఇబ్బంది ఉండదని కియోసాకి చెప్పుకొచ్చారు. తన బెస్ట్ పెట్టుబడి మార్గాలు అవేనన్నారు. తాను ఇంకా వాటిల్లోనే పెట్టుబడులు పెడుతున్నాన్నట్లు చెప్పారు. బ్రిక్ దేశాలు కొత్త కరెన్సీని ప్రకటించనున్నాయనే వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో జాగ్రత్తగా ఉండాలని కియోసాకి సూచించారు. అయతే ఇటీవల అమెరికా డాలర్ గురించి కియోసాకి వరుసగా విమర్శలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో మరోసారి ఆయన అదే బాటలో నడవడం చర్చనీయాంశంగా మారింది. ఇక బై.. బై డాలర్ అని ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

### కేవలం రూ.10 వేలతో మొదలుపెట్టండి

# కోట్లకు పడగెత్తండి!



**అద్భుతమైన ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్..**

గత కొన్ని సంవత్సరాలుగా మిడ్-క్యాప్ మ్యూచువల్ ఫండ్లు పెట్టుబడి దారులకు మంచి సంపద మార్గాలు గా మారాయి. లార్జ్-క్యాప్ ఫండ్లు స్థిరమైన రాబడిని అందిస్తాయి, స్మాల్-క్యాప్ ఫండ్లు ఎక్కువ రిస్క్ కలిగి ఉంటాయి, మిడ్-క్యాప్ ఫం డ్లు ఈ రెండింటి మధ్య సమతుల్య ఎంపికగా మారా యి. గత దశాబ్దంలో మిడ్-క్యాప్ ఫండ్లు 16.22 శాతం సగటు వార్షిక రాబడితో చాలా ప్రధాన ఈక్విటీ వర్గాలను అధిగమించాయి. ఈ బల మైన పనితీరు మధ్య, మూడు ఫండ్లు SIP పెట్టుబడిదారులకు అత్యధికంగా ప్రయోజనం చేకూర్చాయి.

**టాప్ 3 SIP ఛాంపియన్ ఫండ్స్**

మోతీలాల్ ఓస్వాల్ మిడ్‌క్యాప్ ఫండ్ (22.78 శాతం), ఇన్వెస్కో ఇండి యా మిడ్ క్యాప్ ఫండ్ (22.73 శాతం), ఎడెల్వీస్ మిడ్ క్యాప్ ఫండ్ (22.66 శాతం) 10 సంవత్సరాల SIP రాబడి ర్యాంకింగ్స్‌లో ముందం జలో ఉన్నా యి. ఈ మూడు కూడా తమ పెట్టుబ డిదారులకు దాదాపు ఒకేలాంటి రాబడిని అందించాయి, నెలవారీ రూ.10,000 SIPని దాదాపు రూ.4 మిలియన్లుగా మార్చాయి. ఇది దాదాపు నాలుగు రెట్లు పెరుగుదలను సూచిస్తుంది, ఇది దీర్ఘకాలికంగా క్రమం తప్ప కుండా పెట్టుబడి పెట్టడం వల్ల కలిగే గణనీయమైన ప్రయోజ నాలను ప్రదర్శిస్తుంది.

మోతీలాల్ ఓస్వాల్ మిడ్‌క్యాప్ ఫండ్ టెక్నాలజీ, దేశీయ వినియోగ రంగాల పట్ల పక్షపాతంతో పనిచేస్తుంది. దీని టాప్ హోల్డింగ్‌లు పెర్సిస్టెంట్ సిస్టమ్స్, కోఫోర్జ్, డిక్సన్ టెక్నాలజీస్. ఇన్వెస్కో ఇండియా మిడ్ క్యాప్ ఫండ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, స్విగ్గీ వంటి కంపెనీలతో సహా ఫైనాన్షి యల్స్, కన్స్యూమర్-టెక్‌పై దృష్టి పెడుతుంది. ఎడెల్వీస్ మిడ్ క్యాప్ ఫండ్ మరింత వైవిధ్యమైన పోర్ట్‌ఫోలియోను నిర్వహిస్తుంది, టెక్, హెల్త్‌కేర్, ఫైనాన్షియల్స్‌లో సమానంగా పెట్టుబడి పెడుతుంది. ఈ ఫండ్లు గత 10 సంవత్సరాలుగా మంచి పనితీరు కనబరిచినప్పటికీ, భవిష్యత్తులో ఇలాంటి రాబడికి హామీ లేదు. మిడ్-క్యాప్ ఫండ్లు మార్కెట్ హెచ్చు తగ్గులకు ఎక్కువగా గురవుతాయి. అందువల్ల పెట్టుబడి పెట్టే ముందు మీ రిస్క్ ప్రొఫైల్, లక్ష్యాలు, ఫండ్ స్థిరత్వాన్ని పరిగణ నలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. నిర్ణయం తీసుకునే ముందు సెబీ-రిజిస్టర్డ్ ఆర్థిక సలహాదారుని సంప్ర దించడం ఉత్తమం.

### ట్యాక్స్ ఆదా

# చేసుకోవాలనుకుంటున్నారా..?

### బ్యాంకుల్లో ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్లు.. వడ్డీ రేట్లు ఇలా.




ఉద్యోగం లేదా వ్యాపారం చేస్తూ ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లిస్తున్నారా..? మీ ట్యాక్స్ ఆదా చేసుకోవాలని అనుకుంటున్నారా..? అయితే మీకు మంచి అవకాశం. ఆదాయపు పన్ను ఆదా చేసుకోవడానికి పన్నుదారులు చాలా మార్గాలను అనుసరిస్తూ ఉంటారు. వివిధ వాటిల్లో పెట్టుబడులు పెడుతూ ట్యాక్స్ తగ్గించుకుంటూ ఉంటారు. ఇక మార్కెట్లో ట్యాక్స్ సేవింగ్స్ స్కీమ్ చాలా ఉన్నాయి. ఫిక్స్ డ్ డిపాజిట్‌తో పాటు మ్యూచువల్ ఫండ్స్‌లో ట్యాక్స్ సేవింగ్ స్కీమ్స్ చాలానే ఉన్నాయి. వీటిల్లో పెట్టుబడి పెట్టడం వల్ల మీరు ట్యాక్స్ డబ్బులు ఆదా చేసుకోవచ్చు. ప్రస్తుతం అనేక బ్యాంకులు ఫిక్స్ డ్ డిపాజిట్ ట్యాక్స్ సేవింగ్ స్కీమ్‌ను అందిస్తున్నాయి. వీటిల్లో ఇన్వెస్ట్ చేస్తే ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలను పొందవచ్చు. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు**

ఫిక్స్ డ్ డిపాజిట్ల గురించి మనందికీ తెలిసిందే. బ్యాంకులన్నీ ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. వీటిల్లో డబ్బులు పొదుపు చేసుకుంటే మీకు వడ్డీ చెల్లిస్తారు. సేవింగ్స్ అకౌంట్ కన్నా ఫిక్స్ డ్ డిపాజిట్లలో వడ్డీ అధికంగా ఉంటుంది. ఇక ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్ డ్ డిపాజిట్లు కూడా సాధారణ ఫిక్స్ డ్ డిపాజిట్ల తరహాలోనే ఉంటాయి. అయితే ఈ ఎఫ్‌డీల్లో ఇన్వెస్ట్ చేసినవారికి ట్యాక్స్ బెనిఫిట్ లభిస్తుంది. కానీ ఈ డిపాజిట్లకు 5 సంవత్సరాల లాక్ ఇన్ పీరియడ్ ఉంటుంది. దీని వల్ల మీరు 5 సంవత్సరాలకు ముందే నగదు కావాలంటే తీసుకోవడానికి కుదరదు. అలాగే మీరు ఈ డిపాజిట్లపై లోన్ కూడా పొందలేరు.

**రూ.వెయ్యి నుంచి స్టార్ట్**

మీరు ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్ డ్ డిపాజిట్లలో వెయ్యి నుంచి గరిష్టంగా ఎంతవరకు అయినా ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. పన్ను ప్రయోజనంతో పాటు బ్యాంకులు ఈ ఎఫ్‌డీలపై అధిక వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తున్నాయి. దీని వల్ల మీకు టెన్యూర్ తర్వాత రాబడి కూడా ఎక్కువ లభిస్తుంది.

**బ్యాంకుల వడ్డీ రేట్లు**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 6.50 శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా 6.80 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 7.00 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ 7.00 శాతం, యాక్సిస్ బ్యాంక్ 7 శాతం, యస్ బ్యాంక్ 7.25 శాతం, ఇండస్ ఇండ్ 7.25 శాతం, ఫెడరల్ బ్యాంక్ 7.10 శాతం, కోటక్ మహీంద్రా 6.20 శాతం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 6.50 శాతం వడ్డీ రేటును అందిస్తున్నాయి.

5 విషయాలే ధీరూభాయ్ అంబానీ
సక్సెస్‌కు ప్రధాన కారణం!

ధీరూభాయ్ అంబానీ భారతదేశంలోని అగ్రశ్రేణి వ్యవస్థాపకులలో ఒకరు. ఒక సాధారణ ఉద్యోగంతో ప్రారంభించి దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాలలో ఒకదానిని నిర్మించారు. ప్రతి వ్యాపారవేత్తకు స్ఫూర్తినిచ్చే వ్యూహాల నుండి ఆయన విజయం వచ్చింది. ఇక్కడ ఆయన టాప్ ఐదు వ్యాపార వ్యూహాల గురించి తెలుసుకుందాం. ధీరూభాయ్ ఆవిష్కరణల పట్ల ఆసక్తి కలిగి ఉన్నాడు. ముడి పదార్థాల నుండి తుది ఉత్పత్తుల వరకు ప్రతిదానినీ నియంత్రించడం ద్వారా వెనుకబడిన సమైక్యత నమూనాను స్వీకరించిన భారతదేశంలో ఆయన మొదటి వ్యక్తి. ఇది ఖర్చులను తగ్గించి నాణ్యతను పెంచింది. ఆయన తాజా సాంకేతిక పరిజ్ఞానాలను పరిచయం చేశారు. పరిశోధన, అభివృద్ధిలో భారీగా పెట్టుబడి పెట్టారు.? "ఈరోజు ఎవరు కొత్త ఆవిష్కరణలు చేస్తారో, వారు రేపు మార్కెట్‌ను శాసిస్తారు" అనే సామెతను ఆయన బలంగా నమ్మారు.

## కమ్మ సేవా సమితి కాప్రా ఆధ్వర్యంలో
# 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**కాప్రా, డిసెంబర్ 7 (నినాదం) :** కమ్మ వారి సేవా సమితి కాప్రా ఆధ్వర్యంలో 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ టిఎస్ఐఐసి కాలనీలో ఉన్న లైన్స్‌క్లబ్‌లో కమ్మ వారి సేవా సమితి కాప్రా అధ్యక్షుడు చల్లపల్లి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉత్తమ టీచర్ గా రాష్ట్రపతి అవార్డు అందుకున్న కోగంటి రామమోహనరావు, కాప్రా కమ్మ సంఘం అధ్యక్షుడు పొట్లూరి రామకృష్ణ, జనాభ్యుదయ సంఘం సెక్రటరీ సోమేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ముప్పాళ్ళ సాంబశివరావు (వెట్ ఇండియా) మండవ ప్రేమచంద్, తార్నాక కమ్మ సంఘం నాయకురాలు మన్నే నాగ మల్లీశ్వరి గార్ల చేతుల మీదుగా కమ్మ వారి సేవా సమితి కాప్రా 2026 వ సంవత్సరం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్మ వారి సేవా సమితి కప్రా ఉపాధ్యక్షుడు పాటిబండ్ల నాగేశ్వరావు, జనరల్ సెక్రటరీ మల్లికార్జునరావు, జాయింట్ సెక్రటరీ వెంకటరమణ, ట్రెజరర్ హరనాథ్ బాబు, కమిటీ సభ్యులు హనుమాన్, నరసింహారావు, మాలాద్రి, సుకుమార్, సుబ్బయ్య పరుచూరి పవన్, సజ్జ సత్యనారాయణ, తార్నాక కమ్మ సంఘం సభ్యులు చంద్రమౌళి దేవినేని వెంగబాబు, వాసిరెడ్డి శివ ప్రసాద్, చనుమోలు నాగభూషణం, ఎస్ ఆర్ శ్రీను మరియు కమ్మ సోదరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాపాలన ధ్యేయం


### నెమలి అనిల్ కుమార్



**కాప్రా, డిసెంబర్ 7 (నినాదం) :** బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ లోని స్వామి వివేకానంద నగర్ కాలనీ ఫేజ్-3 లో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కాలనీ వాసులతో కలిసి పర్యటించి కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలను అడిగి తెలిసుకున్నారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో కాలనీ లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సానాల రవికుమార్, ప్రధాన కార్యదర్శి పైళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పల్లె శివ గౌడ్, సంయుక్త కార్యదర్శులు పైళ్ల గౌతమ్, అరుణ్ కుమార్, కాలనీ సభ్యులు రాములు గౌడ్, దయాకర్, నవీన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డోలి రమేష్




**అల్వాల్, డిసెంబర్ 7 (నినాదం):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్‌లో ఎంఈఎస్ కాలనీ నుండి 7 కాలనీలకు సంబంధించి డ్రైనేజీ పనుల కొరకు 4.5 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి డోలి రమేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్‌లో ఎంఈఎస్ నుండి 7 కాలనీలలో డ్రైనేజీ వ్యవస్త అస్తవ్యస్తంగా ఉండేదని ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే సమస్య పరిష్కారానికి 4.5 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు మర్రి రాజశేఖర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 7 కాలనీ వాసులు జగదీశ్ కుమార్,వెంకటేష్, విజయ్ రెడ్డి ,తిరుపతి రెడ్డి, సతీశ్ రెడ్డి,వెంకటేష్ ,పూర్ణచందర్ రెడ్డి, స్థానిక నాయకులు పవన్ ,రాజేందర్, హరిత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలాలు ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు కృషి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




**అల్వాల్, నవంబర్ 7 (నినాదం):** నియోజకవర్గంలో అభివృద్ధి పలాలను ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నానని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. ఎమ్మెల్యే నిరంతర కృషి ఫలితంగా మల్కాజ్గిరి డివిజన్ సఫిల్గూడా ఆర్‌యూబీ మంజూరు కావడంతో, మల్కాజ్గిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ నిర్గొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో సఫిల్గూడా రైల్వే స్టేషన్ సమీపంలో కృతజ్ఞత సభ ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఎమ్మెల్యే తన ప్రసంగంలో మల్కాజ్గిరి అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని వివరించారు. మల్కాజ్గిరిలో ఆర్‌యూబీలు, ఆర్‌ఓబీలు, అదనపు రోడ్లు,ల నిర్మాణం, కోర్టు బిల్డింగ్, ఎలక్ట్రిసిటీ సౌకర్యాల అభివృద్ధి, అలాగే బ్రాహ్మణ కమ్యూనిటీకి ఒక ఎకరం స్థలం కేటాయింపు, గౌతమ్ నగర్ 5 ఎం ఎల్ డి రిజర్వాయర్ నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నా యని తెలిపారు.కృతజ్ఞత సభ అనంతరం, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సఫిల్గుడా నాలా కల్వర్టును ప్రత్యక్షంగా పరిశీలించి, నాలా వెడల్పు పెంపుతోపాటు అవసరమైన మరమ్మతులు, అభివృద్ధి పనులపై అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సఫిల్గూడా, బలరాం నగర్, సీతారామ నగర్ తదితర పరిసర కాలనీల వాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని శాలువాలతో సన్మానించి, ఆర్‌యూబీ మంజూరుకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నిర్గొండ జగదీష్ గౌడ్,సమాజ సేవకులు మండలి రాధాకృష్ణ యాదవ్,కాలనీ అధ్యక్షులు, కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, ఏకే మురుగేష్, శ్రీనివాస్ గౌడ్, మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, హేమంత్ పటేల్, వంశీ ముదిరాజ్, ఉస్మాన్, రాజశేఖర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కైలాసగిరి కాలనీ సంక్షేమ సంఘం
# నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం




**కాప్రా, డిసెంబర్ 7 (నినాదం) :** మీర్పేట్ - హెచ్ బీ కాలనీ డివిజన్ కైలాసగిరి కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యవర్గంను కార్పొరేటర్ ప్రభుదాస్ శాలువాతో సత్కరించి పూలమాలవేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన కార్యవర్గం ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించి గౌరవించుకున్నారు. కాలనీ యొక్క నియమ నిబంధన పట్టికను చదువుకొని కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని సామూహిక ప్రమాణం చేశారు. నూతన కార్యవర్గంలో సంఘం అధ్యక్షులు పంగ యాకయ్య, ఉపాధ్యక్షులు రాందాస్ నాయక్, కార్యదర్శి దామెర కుమార్, సంయుక్త కార్యదర్శి ఎర్ర సామ్ సన్ మరియు కోశాధికారి పాటి రాంరెడ్డి లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఈసీ సతీష్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, కాంగ్రెస్ అధ్యక్షులు పోలేపాక అంజయ్య, మీర్పేట్ - హెచ్ బీ కాలనీ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు మునిగంటి రామ్ ప్రదీప్, కాలనీ మాజీ అధ్యక్షులు జంగా బాలరాజు, కత్తుల రాజ్ కుమార్, పాకాల ఎల్లయ్య, బొల్లం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను.. నీటి పథకంపై మంత్రిని కలిసిన ఫెడరేషన్ల ప్రతినిధులు



**రాజేంద్రనగర్, డిసెంబర్ 7 (నినాదం):** కొత్తగా విలీనం చేయబడిన మున్సిపల్ ప్రాంతాల నివాస సంక్షేమ ఫెడరేషన్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక ప్రతినిధి బృందం ఆదివారం రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వాసంలో తమ సమస్యల గురించి తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్, బండ్లగూడ జాగీర్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్, మరియు మణికొండలోని అన్ని కాలనీల ఆర్‌డబ్ల్యుఏల ఫెడరేషన్ ప్రతినిధులకు బృందం కలిసామన్నారు. . స్పందించిన మంత్రి మీ సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామని ఆయన తెలియజేశారని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమైన మున్సిపాలిటీల పౌర సౌకర్యాలు వార్షిక అద్దె విలువ, యూనిఫాం ఆస్తి పన్ను నిర్మాణాన్ని అమలు చేయాలని , ఉచిత నీటి పథకం పొడిగింపు నివాసితులందరికీ 20,000 లీటర్ల ఉచిత తాగునీటి పథకాన్ని పుడగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, మహేష్, వినయ్ రెడ్డి, నదీమ్, నరేందర్ బాబు, విజయ్ పద్మనాభన్, రాధాకృష్ణ, రవి రాజా, మహేందర్ రెడ్డి, రాజేందర్, ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన జీవితానికి కోడిగుడ్డు తినాలి

### • ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ ఎంఎల్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (నెక్) ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ ను సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావుతో కలిసి బిఆర్ఎస్ ఎల్పీవిప్ ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మర్రి రాజశేఖర్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం సమృద్ధిగా ఉన్న చౌకైన ఆహారం కోడి గుడ్డు అని, ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రతీఒక్కరూ రోజు కోడి గ్రుడ్డు తప్పక తినాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..
# ఉచిత వైద్య శిబిరం





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ డిపోచంపల్లికి చెందిన బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లి ఇందిరామ కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సీఎంఆర్ ఆసుపత్రి వైద్య బృందంతో బికేఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాల ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించిన ఆయన, ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మెడికవర్ వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాధు యాదవ్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, పరశురాం గౌడ్, ధర్మారెడ్డి, రాంబాబు గౌడ్, గోపాల్ రెడ్డి, చారి పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## యాదగిరికి నివాళులర్పించిన నాగిళ్ల బాల్‌రెడ్డి



**కాప్రా, డిసెంబర్ 7 (నినాదం) :** సుబోదయ నగర్ కాలనీ వాసి వెల్దండ యాదగిరి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై పూలు వేసి నివాళులు అర్పంచి వారి కుమారులు రాజు, వెంకటేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్( ఏఎంసీ డైరక్టర్) నాగిళ్ల బాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, నాగిళ్ల నర్సింహ రెడ్డి, నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి, అజయ్ కుమార్, తోటకూర సురేష్ రెడ్డి, రవి కుమార్, రాజిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీనగర్ నెలవారీ సమావేశం




**అల్వాల్, డిసెంబర్ 7 (నినాదం):** శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ ఓల్డ్ ఆల్వాల్ కాలనీ కార్యాలయంలో నెలవారి సమావేశంబి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. కాలనీలో డ్రైనేజీ లైవ్ పూర్తి అయినందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకి కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం కాలనీలో సిసి రోడ్లు వేయవలసి ఉన్నందున. ప్రజాపాలనలో భాగంగాకాలనీ సమస్యలపై డిప్యూటీ కమిషనర్ అల్వాల్ కు డి ఈకి వినతి పత్రం అందించి అభివృద్ధి పనులు అధికారులు పూర్తి చేయవలసిందిగా కమిటీ నిర్మానించారు. కాలనీని శుభ్రంగా ఉంచుకుని ఒకరికొకరు సహకరించుకొని ఉండాలని, కాలిని కమిటీ ఎన్నికలు ఈనెల 21వ తేదీన నిర్వహించుటకు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్ రావు, ఉపాధ్యక్షులు సాయిరాం గౌడ్ ,కోశాధికారి నారాయణ, భాస్కర్ గౌడ్ అనిల్ లింగారెడ్డి శివ ప్రసాద్, రవిశంకర్ ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పరుష కృష్ణయాదవ్ దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

### చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కు చెందిన ఫాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ తండ్రి పరుష కృష్ణ యాదవ్ దశదినకర్మ కార్యక్రమాలు హెచ్ ఏ ఎల్ కాలనీలో వారి స్వగృహంలో పరుష కృష్ణ యాదవ్ కుమారులు కోడండ్లు అల్లుండ్లు, కూతుళ్లు మనుమలు మనుమరాండ్ల ఆధ్వర్యంలో ఆయన సతీమణి పరుష బాలమణి పరుష కుటుంబ సభ్యులు, మనమలు, మనుమరాళ్లతో కలిసి హిందూ సాంప్రదాయం ప్రకారం, శాస్త్రోక్తంగా దశదినకర్మ కార్యక్రమాలను నిర్విఘ్నంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పి, విప్, వివేకానంద్ హాజరై పరుష కృష్ణ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరుష కృష్ణ యాదవ్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని అందించారు. పరుష కృష్ణ యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, పరుష శ్రీనివాస్ యాదవ్ అభిమానులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, ఆత్మీయులు పాల్గొని పరుష కృష్ణ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారందరూ కోరుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు..
# బెంచీల వితరణ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** మియాపూర్ 108 డివిజన్ న్యూ కాలనీలో ప్రభుత్వ పాఠశాలకు ఆదివారం మియాపూర్ 108 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిఎస్ఎన్ కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో తమ సొంత నిధులతో పాఠశాలకు బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యాభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రుల కృషి ఎంతో అవసరం ఉందని అన్నారు. ఉపాధ్యాయుడు అంటేనే నిత్య విద్యార్థి అని, మారుతున్న కాలానికి అనుగుణంగా బోధించాల్సి ఉంటుందని, ఆ దిశగా ప్రభుత్వం సైతం పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి.. బడికి వెళ్లాలనే ఆలోచనను విద్యార్థుల్లో పెంపొందించాలని సూచించారు. అలాగే పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిద్దడంతోపాటు మౌలిక వసతులైన టాయిలెట్స్, తాగునీరు, క్రీడాస్థలాలు, ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, జానీ, శ్రీరామ్ రాజు, వద్దెరాజు, మహేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం : రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** కాంగ్రెస్ పాలనలో అభివృధి శూన్యం, ఇచ్చిన హామీలు మరిచిపోయారని, పాలన గాలికి వదిలేసి, హైడ్రాతో సామాన్యుడిని రోడ్డుపైకి తీసుకొచ్చారని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ విమర్శించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల ప్రజా వంచక పాలనపై నిరసనగా ఇందిరాపార్క్, ధర్నాచౌక్ వద్ద నిర్వహించబోయే మహాధర్నా కార్యక్రమానికి బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భారీసంఖ్యలో శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు, కార్యకర్తలతో బయలుదేరి వెళ్ళి మహాధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 అబద్ధాలు , 66 మోసాలతో గెలిచిన కాంగ్రెస్ పాలనలో అభివృధి శూన్యమని అన్నారు. హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, డబ్బులు వసులు చేస్తున్నారనీ, హెచ్.సి.యు ల్యాండ్స్ కబ్జాకు ప్రభుత్వమే ప్రయత్నించడం దారణమని అన్నారు. తెలంగాణ అమర వీరుల కుటుంబాలకు రూ.25 వేల పింఛను, తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యుల్లో ప్రభుత్వ ఉద్యోగం ఒక్కరికైన ఇచ్చారా అని ప్రశ్నించారు. ఉద్యమకారులపై కేసులు ఎత్తివేసి, 250 గజాల ఇళ్ల స్థలం పంపిణీ చేస్తామన్నారు ఒక్కరికైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. ఆడపిల్లల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం, 2500 ఎక్కడా అని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం గత పదేళ్లగా కృషి చేస్తుంది కేంద్ర ప్రభుత్వమని ప్రధాని మోదీనీ కొనియాడారు. ఎన్నో రకాలుగా రాష్ట్రంలో ఏ ప్రభుత్వమున్న తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తూనే ఉందన్నారు. రాబోయే తరాల భవిషత్తు కోసం ఒక్క అవకాశం బీజేపీకి ఇవ్వాలని కోరారు. రాబోయే ఎంపిటిసి, జెడ్పీటీసీ, జిహెచ్ఎంసి, అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత కాంగ్రెస్, ఉనికి కోల్పోయిన బి.ఆర్.ఎస్ పార్టీలను పక్కకు పెట్టీ బీజేపీనీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ద

# ఆధ్యాత్మికత పెంచుతున్న అయ్యప్పమాల

### • పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** అయ్యప్ప మాల ఆధ్యాత్మికతను పెంచుతున్నదని, సామూహిక పూజలతో సమైక్యతాభవంతో భక్తిభావం వెల్లివిరుస్తున్నదని పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో బాపూజీ స్కూల్స్ చైర్మన్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి అయ్యప్ప స్వాములు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్తవ్యాన్ని ధర్మబద్ధంగా చేయాలని తెలిపేదే అయ్యప్ప తత్వమని, మనలోని దుర్గుణాలను వదిలి సన్మార్గం వైపుగా నడిపేదే అయ్యప్ప దీక్షా అని అన్నారు. 18 మెట్లు అదిరోహించడం ద్వారా అవిద్య, అజ్ఞానం తొలగిపోయి స్వామి అనుగ్రహం లభిస్తుందని దీక్షదారుల నమ్మకమని, ఆధ్యాత్మిక, ఆరోగ్య సూత్రాల మేళవింపు అయ్యప్పదీక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి నర్సయ్య, లక్ష్మినారాయణ, భారతమ్మ, రమేష్, దుర్గ, యాదగిరి, రాజు, మల్లేష్, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తా..

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, నవంబర్ 7 (నినాదం):** తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులుడాక్టర్. ఛీమ. డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మల్కాజిగిరి పరిధిలో ని ఆల్వాల్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, హాజరై ప్రసంగిస్తు ఉద్యమ ఉద్యకారుల సమస్యను అసెంబ్లీలో ప్రస్థావిస్తానని, అదేవిదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కూడా కలసి చర్చిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి,బి. ఆర్. ఎస్. పార్టీ ఇంచార్జిబద్ధం పరశురం రెడ్డి ,పాటోళ్ల సురేందర్ రెడ్డి,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేటరు మురుగేష్,పుట్నాల కృష్ణ, సుధీర్, శోభన్, చంద్రశేఖర్, దొమ్మటి కిరణ్ కుమార్ రావు, బంగారు మల్లేష్ చారీ,రఫీష్,దయానంద్, శివ కుమార్, జగన్ యాదవ్, వీర స్వామి, కొండా స్వామి, దశరాదు, గుప్తా, మురళి యాదవ్, రాజ్ గౌడ్, ఇంద్ర కుమార్, సంజీవ్ రెడ్డి,బి.జె పి. నాయకులు అజయ్ రెడ్డి,మహేష్, జమమహేందర్ ఉద్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్‌లో భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత

**జమ్మికుంట, డిసెంబర్ 7( నినాదం ):** హుజురాబాద్ ప్రజాపంపిణీ వ్యవస్థ కి చెందిన రేషన్ బియ్యం అక్రమ రవాణా పై సివిల్ సప్లై ఎనోర్స్మెంట్ టాస్కో ర్స్ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో భారీగా బియ్యాన్ని పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు ఆదివారం ఉదయం హుజురాబాద్ పట్టణంలోని బోర్నపల్లి శివారులో ఉన్న వీరాంజనేయ రైస్ మిల్లుపై నిఘా ఉంచారు. రెండు ఆటోలలో పీడీఎస్ బియ్యం తరలిస్తున్న సమయంలో అధికారులు వాటిని పట్టుకున్నారు. ఒక్కొక్క ఆటోలో మూడు క్వింటాళ్ల చొప్పున మొత్తం ఆరు క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రైస్ మిల్లులో నిర్వహించిన తనిఖీల్లో 320 క్వింటాళ్ల పీడీఎస్ లూస్ రైస్ ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బియ్యాన్ని హుజురాబాద్లోని రేషన్ స్టాక్ పాయింట్ తరలించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై ఎనోర్స్మెంట్ టాస్కో ర్స్ ఓఎస్ఓ ప్రభాకర్ మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. చిగురు మామిడి మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి రూ. 12 చొప్పున ఈ బియ్యాన్ని కొనుగోలు చేసి ఎడ్ల రమేష్



అనే దళారికి విక్రయిస్తున్నారని తెలిపారు. యజమానులు పేర్కొన్నారని తెలిపారు. ఈ ఘటనపై సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించామని రైస్ మిల్లు యజమానిపై దళారులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసు నమోదు చేయిస్తామని ఓఎస్ఓ ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ దాడుల్లో సివిల్ సప్లై ఎనోర్స్మెంట్, టాస్కో ర్స్ అధికారులు లక్ష్మారెడ్డి, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

### పారమిత హెరిటేజ్ స్కూల్‌లో
## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం):** స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో చార్వి అనే పేరుతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ప్రముఖ విద్యావేత్త, పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చార్వి అనే అంశం ఆధారంగా జరిగిన ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అదుతే ప్రదర్శనలతో అలరించారు. కళ్ళు చెదిరే న ృత్యాలు, హ ృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రక ృతిమాత గొప్పతనాన్ని గురించి ప్రదర్శింపబడిన న ృత్యం, రైతుల యొక్క క ృషి, మానవ జీవితంలో ప్రక ృతి, భూమాత యొక్క గొప్పతనం, మానవులు ప్రక ృతి, ప్రక ృతిలోని జీవులతో మమేకమై, ప్రక ృతిని మిగతా జీవించడమే గురించి ప్రదర్శింప బడిన న ృత్యాలు నిసర్గ అనుభవాన్ని మరింత శోభాయమానంగా మార్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఈ.ప్రసాద్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థుల



క ృషిని అభినందించి, వారి సర్వతోముఖ వికాసానికి క ృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మన జీవితంలో ఆనందాన్ని నింపుకుంటూ మన జీవన ప్రయాణాన్ని అందంగా, సుందరంగా మలచు కోవాలని తెలియజేశారు. ఈ వార్షికోత్సవ వేడుక విద్యార్థులకు ఒక అదుతేమైన అనుభవం మాత్రమే కాదు, వారిలోని స ృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేలా చేసింది. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వియుఎం. ప్రసాద్, హన్మంత రావు, ప్రధానో పాధ్యాయులు గోపీక ృష?, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు, ప్రముఖ విద్యావేత్తలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## జానపద సకల వృత్తి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య గౌడ్**



**జమ్మికుంట, డిసెంబర్ 7 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం జానపద సకల వ ృత్తి కళాకారులకు గుర్తింపు కార్డులు వ ృద్ధ కళాకారులకు పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకున్న తెలంగాణ జానపద సకలవ ృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య గౌడ్. ఆదివారం జమ్మికుంట లోని మోతుకులగూడెం ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ఆవరణలో తెలంగాణ జానపద సకల వ ృత్తి కళాకారుల సంఘం సదస్సు జరిగింది. ఈ కార్యక్రమాన్ని సభాధ్యక్షులు గా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దాట్ల నిర్మల వ్యవహరించారు. ప్రముఖ రచయిత డాక్టర్ అందెశ్రీ కి రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ నివా ళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జానపద సకల వ ృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య వ ృత్తి కళాకారులు ఉద్దేశించి మాట్లా డుతూ, జనం తోడు వచ్చింది జాన పదం ఈ కళలను భావితరాలకు అందించేందుకు ప్రభుత్వం క ృషి చేయాలని ఆమె అన్నారు. పల్లెల్లో పల్లె సిద్దులతో బతకమ్మ బోనాలతో నా అక్కా చెల్లెళ్ల మన సంస్క ృతిని ప్రతిబింబే విధంగా జాతీయ అంతర్జాతీయ వేదికల్లో ప్రదేశం జరుగుతున్నాయని తెలంగాణ మట్టిలో ఆ కల ఉందని ఆమె పేర్కొన్నారు. ఎంతోమంది కళాకా రులు కన్న గడ్డ కరీంనగర్ జిల్లా కరీంనగర్ గడ్డ కలలు కోణాచి మన సంస్క ృతి గొప్ప కళాకారులు తయారైన వారిని స్మరిస్తూ నేటి తరం ముందుకు పోవాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జానపద సకల వ ృత్తి కళాకారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని వ ృద్ధాప్య లకు పెన్షన్లు మంజూరు చేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వచ్చే మార్చి నెలలో ప్రభుత్వం మా సమ స్యలు పరిష్కారం కోసం ఇందిరా పార్క్ వద్ద హలో కళాకారుడా చలో హైదరాబాద్ చేపట్టబోతున్న ట్లు ఆమె తెలిపారు. సకల వ ృత్తి కళాకారులు ఆ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేయాలని ఆమె వేడుకున్నారు. అన్ని జిల్లా లలో సదస్సులు ఏర్పాటు చేస్తామ ని జిల్లా కమిటీలు వేస్తూ అన్ని జిల్లా పర్యటన చేస్తామని ఆమె తెలి పారు. ప్రముఖ సంఘ సేవకులు రాష్ట్ర గవర్నర్ చే రాష్ట్రస్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ, తెలం గాణ రాష్ట్రం ఏర్పాటుకు కళాకా రుల పాత్ర ఎంతో గొప్పదని ఆయ న పేర్కొన్నారు. కళాకారులు లేనిది ఏ కార్యక్రమం జరగదని అలాంటి కళాకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. కళాకారులందరూ ఐక్యతతో సంఘటితంతో ముందు కు పోవాలని అన్నారు. కళాకారు లు తెలంగాణ కోసం ఎన్నో త్యాగా లు చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు కార్డులు పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని న్యాయమని డిమాండ్లు అడుగుతున్నామని వారు పేర్కొన్నారు మనమందరం సంగటితం శక్తిగా ఐక్యతగా ఉంటూ అన్ని జిల్లాలో తెలంగాణ జానపద సకల వ ృత్తి కళాకారుల సంఘం జిల్లా కమిటీ లు నిర్మాణానికి అందరూ ముందుకు రావాలని కళాకారుల కోసం అన్ని జిల్లా కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

## జనవాసాల మధ్య మద్యం దుకాణం

**-రోడ్డు ప్రక్కనే మలమూత్రాలు**
**-ఇబ్బందులు పడుతున్న మహిళలు**
**-వైన్స్ షాప్ తరలించాలని కాలనీవాసుల విజ్ఞప్తి**



**జమ్మికుంట, డిసెంబర్ 7 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వీణవంక రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణం వల్ల చుట్టూ ప్రక్క ప్రాంతాల ప్రజలు మహిళలు ఇబ్బందులు పడుతు న్నారు. ఒకవైపు సినిమా థియేటర్ మరొకవైపు స్కూలు చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ వైన్ షాపు ఆనుకొని గ ృహ నివా నివాసాలు ఉన్నాయి. ఇక్కడ మ ద్యం దుకాణం ఏర్పాటు చేయడం వల్ల మద్యం సేవించిన వారు బహిరంగంగా వచ్చే మహిళలు చూస్తుండగానే మూత్ర విసర్జన చేస్తున్నారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు కానీ సంబంధిత శాఖ అధికారులు కానీ స్పందించకపోవడం వల్ల మహిళ లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . సాయంత్రం పూట ఆరుబయట కూర్చొని మాట్లాడుకునే మహిళలు ఈ మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో మహిళలు కనీసం బయట కూర్చోవడానికి భయప డుతున్నారు. అంతేకాకుండా సాయంత్రం ఏడు తరువాత గతం లో ఈ రహదారి పైన మహిళలు పిల్లలు వ ృద్ధులు వాకింగ్ చేసే వారు. మద్యం దుకాణం ఏర్పాటు చేసిన తర్వాత రాత్రి 11 గంటల వరకు జనంతో ఇక్కడి కిక్కిరిసి ఉండడం వలన వారు ఇండ్లలో నుండి బయటకు రాని పరిస్థితి నెలకొంది. వెంటనే ఇక్కడి నుండి మధ్యాహ్నం దుకాణాన్ని తరలించా లని లేకపోతే భారీ ఎత్తున నిరసన వ్యక్తం చేయాల్సి ఉంటుందని కాలనీవాసులు అంటు న్నారు. ప్రధాన రహదారి పైన ఉన్న వైన్ షాప్ వల్ల మద్యం బాబు లు ఇష్టా రీతిగా వాహనాలను నిలిపివే య డంతో రాకపోకలకు తీవ్ర అంతరా యం కలుగుతుంది. ఆ మార్గం గుండా ప్రయాణించే ప్రయాణి కులు ఇబ్బందులు ఎదు ర్కోవడం తోపాటు మహిళలు రావ డానికి జంకుతున్నారు. కనీస వస తులు లేకుండా మద్యం దుకాణం ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమని అయినా ప్రభు త్వం అనుమతి ఎలా ఇచ్చిందో అర్థం కావడం లేదని ప్రజలు చర్చించు కుంటున్నారు. వైన్ షాపులు నిర్వహించడం చట్ట వ్యతిరేకమని స్థానికులు తెలుపుతున్నారు. ఈ విష యంపై జిల్లా కలెక్టర్ స్పందిం చాలంటున్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ ఎంపీపీ
### -మృతుడి కుటుంబానికి 5000ఆర్థిక సహాయం



**జమ్మికుంట, డిసెంబర్ 7(నినాదం) :** వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శనిగరపు మల్లయ్య గత నెల 28వ తేదీన మ ృతి చెందగా ఆ విషయాన్ని తెలుసుకున్న తిరుపతిరెడ్డి ఆదివారం మ ృతుడి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయానికి అందించి అండగా నిలిచారు. అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, మల్లయ్య మ ృతి ఆ కుటుంబానికి తీరనిలోటు అని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సంది సమ్మిరెడ్డి కర? కంటి శంకర్ రెడ్డి మేకల వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి
### -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం):** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు(పీవో- ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ) 1255, ఇతర పోలింగ్ అధికారులు (ఓపివో )1773లను కేటాయించినట్లు తెలిపారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ కలెక్టర్ కు వివరించారు.

### సిద్ధార్థస్కూల్‌లో తల్లిదండ్రుల కోసం
## పేరెంట్ గేమ్‌ల నిర్వహణ

**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం):** స్థానిక కరీంనగర్లోని సిద్ధార్థ విద్యాసంస్థల యందు మూడు దశా బ్దాల విజయగా ధను పురస్కరించు కొని, తల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా పేరెంట్ గేమ్ గాల -2025 ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డిగారు, డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి , జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, మూడు దశాబ్దాల ప్రయాణంలో మా పాఠశాల అభివ ృద్ధికి ముఖ్య కారణమైన తల్లిదండ్రుల సహకారాన్ని గుర్తిస్తూ, ఈ వినూత్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, తల్లి దండ్రుల మధ్య స్నేహబంధం, క్రీడాస్ఫూర్తి, టీమ్వర్క్ పెంపొందించడానికి అనేక వినోదాత్మక పోటీ గేమ్స్ను రెండు రోజుల పాటు విడివిడిగా రూపొందించడం జరిగింది. తల్లిదండ్రులు చూపిన నమ్మకం, సహకారం. ప్రోత్సాహం మాకు ఎంతో బలం ఇచ్చాయి. ఆ క ృతజ్ఞతను తెలియజేయడానికి కుటుంబంతో కలిసి ఆనందించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు. అందరి సానుకూల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మొదటగా ఆదివారం రోజున ఈ కార్యక్రమంలో మాత ృమూర్తుల కొరకు ప్రధానంగా నిర్వహించబడుతున్న గేమ్స్ త్రోబాల్, టగ్ఆఫ్వర్, స్కిప్పింగ్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్ మొదలైనవి. పోటీలలో పాల్గొని గెలుపొందిన మాత ృమూర్తులకు పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి బహుమతి ప్రధానం చేశారు.



### బండి సంజయ్‌ను కలిసి
## ధన్యవాదాలు తెలిపిన ఏకగ్రీవ సర్పంచ్

**కోహెడ పంచాయతీ ఏకగ్రీవం**
**గ్రామానికి రూ.10 లక్షల నిధులిస్తున్నట్లు ప్రకటించిన కేంద్ర మంత్రి**
**కేంద్ర నిధులతో ఆయా గ్రామాల అబివృద్ధి చేస్తానని హామీ**
**త్వరలోనే పీచుపల్లి, కోహెడ గ్రామాలకు వస్తానని బండి సంజయ్ వెల్లడి**



**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ గ్రామ పంచాయతీ సర్పం చ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఏ గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అవుతుందో ఆ గ్రామా నికి రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులు ఇస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇచ్చిన పిలుపుతో గ్రామస్తులంతా కలిసి బీజేపీ గ్రామ శాఖ పోలింగ్ బూత్ అధ్యక్షులు రాజశేఖర్ భార్య అమూ ల్య రాజశేఖర్ ను సర్పంచ్ గా ఏకగ్రీవం చేయాలని నిర్ణయించా రు. అమూల్య రాజశేఖర్ సైతం గ్రామాభివృద్ధి కోసం తన వంతుగా రూ.9 లక్షలు అందజేశారు. దీంతో అమూల్య రాజశేఖర్ మినహా ఇత రులెవరూ నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో కోహెడ్ సర్పం చ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. సరిగ్గా పక్షం రోజుల క్రితం అమూల్య రాజశేఖర్ ప్రసవించింది. అయిన ప్పటికీ గ్రామస్తుల సూచన మేరకు సర్పంచ్ గా నామినేషన్ వేశారు. సరిగ్గా మూడు రోజుల క్రితం అమూల్య ప్రసవించింది. గ్రామస్తు లంతా కలిసి ఎన్నిక ఏకగ్రీవం చేయడంతో కొద్దిసేపటి క్రితం రాజశేఖర్ గ్రామస్తులతో కలిసి కరీంనగర్‌కు వచ్చి కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిశారు. ఏక గ్రీవ ఎన్నికకు సహకరించిన సంజ య్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ ను శాలువా కప్పి సన్మానించిన బండి సంజయ్ కోహెడకు త్వరలోనే రూ.10 లక్షల ప్రోత్సాహక నిధు లను అందజేస్తానని హామీ ఇచ్చా రు. మరోవైపు గన్నేరువరం మండ లం పీచుపల్లి గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సామ రాజి రెడ్డి సైతం గ్రామస్తులతో కలిసి బండి సంజయ్ ను కలిసి ధన్యవా దాలు తెలిపారు. ఈ సందర్భంగా సామరాజిరెడ్డిని శాలువా కప్పి సన్మానించిన సంజయ్ ఇచ్చిన మాట మేరకు ప్రోత్సాహక నిధుల ను అందిస్తానని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే కోహెడతోపాటు పీచుపల్లి గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులు చేపడతానని హామీ ఇచ్చారు.

### మంచి సమాజ నిర్మాణం కోసం
## సత్సంబంధాలు కల్గి ఉండాలి

**ఫిల్మ్ భవన్ లో సద్భావన ఫోరం ఆధ్వర్యంలో గుడ్ నైబర్స్ గుడ్ సొసైటీ అనే అంశంపై సెమినార్**
**ప్రజ్ఞా వికాస్ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు**





**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం)** స్థానిక ఫిలిం భవన్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగరంలోని వివిధ వర్గాలకు చెందిన ఇంటలెక్చువల్స్, ఎడ్యుకేషనలిస్ట్ లు, సామాజిక కార్యకర్తలు, మత పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.ఫోరం గౌరవ అధ్యక్షులు దిండిగాల మహేష్ వంగపల్లి రాజేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజ్ఞా వికాస్ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, డిస్ట్రిక్ట్ అకాడమిక్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షులు కైరుద్దీన్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లింగంపల్లి నాగరాజు,పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జయరాజ్, రామచంద్ర మిషన్ ప్రతినిధి సింగమ రాజు లు ముఖ్య అతిథులుగా పాల్గొని, ఇరుగుపొరుగు వారు సత్సంబంధాలను ఎలా కలిగి ఉండాలి, మంచి సమాజం రూపుదిద్దుకోవడానికి పౌరులు అనుసరించాల్సిన విధానాలపై, విద్యార్థి దశనుండే అలవర్చుకోవలసిన సుగుణాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు మహమ్మద్ మాజీద్ అలీ, అబ్దుల్ ఖదీర్ ,ఫోరం ప్రతినిధులు దుడ్డేల ప్రశాంత్ ,ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

### రామకోటి ఆధ్వర్యంలో
## శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాల పంపిణీ
### -దుబ్బాక బాలాజీ దేవాలయ కమిటీ

**గజ్వేల్ డిసెంబర్ 7 (నినాదం)** రామకోటి రామరాజు గజ్వేల్ వాసుడు భద్రాచల దేవస్థాన సీతారాముల కళ్యాణానికి 2 సార్లు గోటి తలంబ్రాలు అందించిన ఘనత దుబ్బాక భక్తుల ఘనత అని రామకోటి సంస్థ కొనియాడి తిరిగి భద్రాచల దేవస్థాన శ్రీరామరక్ష స్తోత్రం పుస్తకాలు, ముత్యాల తలంబ్రాలు ఆదివారం బాలాజీ దేవాలయంలో అందజేశారు, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతు లోక కల్యాణర్థం శ్రీరామరక్ష స్తోత్రం పారాయణం చేయాలన్నారు. శాశ్వతమైన రామనామం ప్రతి ఒక్కరు లిఖించి తరించాలన్నారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజును దేవాలయ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోగం అన్నారు. మా చేతులతో గోటి తలంబ్రాలు భద్రాచలం అందించి, తిరిగి ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి ఇవ్వడం రామకోటి రామరాజు నిశ్వార్థ రామభక్తి అభినందనీయం అన్నారు. ఏమి ఆశించకుండా భక్తుల సేవే భగవంతుని సేవగా భావించి చేస్తున్న సేవలు అందరికీ సాధ్యం కాదని రామకోటి రామరాజుకే సాధ్యం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అచ్చి లక్ష్మీ నర్సింహా చార్యులు, చింత నాగేందర్, ఇంగు శివకుమార్ ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారానికి కృషి

**రాజాపేట డిసెంబర్ 7 (నినాదం):** రాజాపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా టీఆర్ ఎస్ మద్దతుతో పోటీ చేస్తున్న ఎర్ర కోకుల జస్వంత్ విజయాన్ని ఆకాంక్షిస్తూ గ్రామంలో పెద్ద ఎత్తున ప్రచార ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి జస్వంత్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మరియు గ్రామ అభివ ృద్ధికి నిరంతరంగా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో అక్రమాలు జరిగాయని నిజమైన లబ్దిదారులకు న్యాయం జరగలేదని ఈ సందర్భంగా అన్నారు. టిఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ముఖ్యంగా మహిళలు యువ ఓటర్లు భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొంటున్నారని అన్నారు. ఈ ప్రచార ర్యాలీలో పార్టీ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ రాజాపేట పట్టణ అధ్యక్షుడు బేడిదే వీరేశం పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకర్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




### నాయి బ్రాహ్మణ సేవా సంఘం
## నూతన కార్యవర్గం ఎన్నిక



**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం):** కరీంనగర్ రూరల్ మండలంలోని ఎలగందుల, బద్దిపల్లి, కమాన్ పూర్ గ్రామల శ్రీ వెంకటేశ్వర నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గఎన్నికలు ఆదివారం రోజున జరిగాయి.ఇట్టి ఎన్నికల్లోగౌరవ అధ్యక్షులుగా గడ్డం ధనస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సంఘ అధ్యక్షులుగా బోనకుర్తి నాగరాజు , ఉపాధ్యక్షులు అవుదుర్తి రమేష్.,జనరల్ సెక్రెటరీ సారంపల్లి శ్రీకాంత్.,గౌరవ సలహాదారులు గడ్డం రామచం దర్కా ర్యవర్గ సభ్యులు గాలి పెల్లి శివకుమార్.,బోనకుర్తి ఆంజనేయులు., సింగిరాల రాజేంద్రప్రసాద్.,బోనకుర్తి బల రాం, బోనకుర్తి అనిల్, గడ్డం శ్రీహరి.,గడ్డం సిద్ధి రామేశ్వర్, గడ్డం రాంప్రసాద్, బోనకుర్తి శివ,బోనకుర్తి మహేష్ ,బోనకుర్తి బాబు, గడ్డం సాయి మణికాంత్, గడ్డం స ృజన్, గడ్డం సాహిత్. గాలి పెల్లి గణేష్. గడ్డం సాయిక ృష?. అవదుర్తి వివేక్. సింగిరాల వేణు లు ఎన్నికయ్యారు.

### ప్రసన్నాంజనేయ స్వామి
## దేవాలయంలో అన్నదాన వితరణ



**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం):** భగత్ నగర్ లోని హెలిపాడ్ గ్రౌండ్ శ్రీ ప్రసన్నాంజ నేయ స్వామి దేవాలయంలో వేద పండితులచే శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి అష్టోత్తర శత కలశ అభిషేకము, ఆరాధన, అర్చన, మూలమంత్ర శ్రీరామ, హనుమత్ హోమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన వితరణ కార్యక్ర మాన్ని ప్రారంభించిన మాజీ మేయర్ యాదగిరి అపర? సునీల్ రావు దంపతులు, కాలనీ వాసులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### కర సేవకులు బండి సంజయ్, గుజ్జ శ్రీనివాస్‌లను
## సన్మానించిన గుగ్గిల్లపు రమేష్



**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం):** శౌర్య దినోత్సవం సందర్భంగా నాటి కరీంనగర్ కర సేవకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ లను, కరీం నగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరసేవ సన్మాన గ్రహీతలు నాటి రోజులను గుర్తు చేసుకుని మాట్లా డారు. 1992 చోటు చేసుకున్న చారిత్రా త్మక ఉద్యమ సంఘటనలో కరీంనగర్‌కు చెందిన నాయకులు కొంతమంది కరసే వకులు ఉద్రిక్త పరిస్థితుల మధ్య భద్రతా వలయాలను దాటి బాబరి నిర్మాణం వద్దకు చేరిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ కాలంలో జరిగిన ఘటనలు దేశ రాజ కీయ,సామాజిక పరిణామాలపై మహత్తర ప్రభావం చూపాయని , అప్పటి ఉద్య మంలో పాలుపంచుకున్న వేలాది కరసేవ కుల పాత్ర త్యాగాలు, మరువలేని వన్నా రు. భవ్య శ్రీ రామ ఆలయ నిర్మాణానికి పునాది అయిందన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జమ్మికుంట, డిసెంబర్ 7 (నినాదం):** బాల్య మిత్రుల సేవాసమితి బ్యాచ్ 83-84 ఉన్నత పాఠశాల మిత్రులు ఆదివారం బాల్య మిత్రులు ,మిత్రురాలు కలసి రాంపూర్ క్రాస్ రంగాపురంలో శ్రీ సీతారామాంజనేయ పెట్రోల్ పంపు ప్రక్కన వేదిక ఏర్పాటు చేసుకొని సమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు బాల్య మిత్రుల సేవ సమ్మేళనాన్ని కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాల్య మిత్రుల సేవాసమితి ప్రతినిధులు మాట్లాడుతూ 41 సంవత్సరాల బాల్యమిత్రులు 50 మంది ఆదివారం కలుసుకొని బాల్యం నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. బాల్య మిత్రుల సేవాసమితి ఆధ్వర్యంలో వ ృద్ధులకు మానసిక వికలాంగులకు, పేదలకు కు ఆర్థిక సహాయం, ప్రతి సంవత్సరం లాగానే దేవస్థానం ఇల్లంద కుంట బ్రహ్మోత్సవాల సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు వాటర్ సౌకర్యం కల్పించాలని కమిటీ సభ్యులు నిర?యించారు. బాల్య మిత్రుల సేవాసమితి కమిటీ ప్రతినిధులు ఎం. సంపత్ రావు, ఎం. వెంకటరెడ్డి, ఆర్. సంపత్ కుమార్, కె. గణపతి, ఆర్. అశోక్, శ్రీనివాస్, శ్రీమతి సునీత శ్రీమతి అనిత తదితరులుపాల్గొన్నారు

### గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

# 7వ వార్డు అభ్యర్థి ఐతరాజు సరిత సత్యం



**మునుగోడు డిసెంబర్ 7( నినాదం):** మునుగోడు గ్రామ అభివ ృద్ధి దిశగా ముందుకు వెళ్లడమే తమ లక్ష్యమని మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని 7వ వాడు బరిలో నిలబడిన ఇండిపెండెంట్ అభ్యర్థి ఐతరాజు సరిత- సత్యం అన్నారు. మా గుర్తు గ్యాస్ పొయ్యి గుర్తు అని ఆ గ్యాస్ పై గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ముఖ్యమని తెలిపారు. అభివ ృద్ధి చేసే నాయకులని మరియు నిజాయితీ గల వ్యక్తులను ఎన్నుకోవాలని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలు గా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవ చేస్తున్నామని అన్నారు. 7వ వార్డులో చాలా సమస్యలు ఉన్నాయని మాకు ఒక్క అవకాశం ఇచ్చిన ఎడల అభివ ృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. గ్రామ సమస్యలు తెలిసినవారికి ఓటు వేసి గెలిపించుకుంటే ఆ వూరు వాడ అన్ని చక్కగా అభివ ృద్ధి జరుగుతాయని ఏమి తెలియని అనాము కులకు ఓటు వేసి అభివ ృద్ధిని దూరం చేసుకోవద్దని కోరారు. వార్డులోని, ప్రజలందరూ మాకు సపోర్టుగా నిలిచారని తెలియజేశారు. అభివ ృద్ధి జరగాలంటే సరిత - సత్యం తోనని గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకుందామని వార్డు ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలో, ఏడవ వాడు ప్రజలందరూ పాల్గొన్నారు.

### ప్రచారంలో దూసుకెళ్తున్న

# బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు



**మిర్యాలగూడ డిసెంబర్ 7( నినాదం ):** బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయాంలోనే చేసిన గ్రామాల అభివ ృద్ధి నేడు కుంటుపడిందని నల్లమోతు భాస్కరరావు అన్నారు. ఆదివారం జంకు తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థి ధనావత్ పోలి సూర్య నాయక్. ప్రచారంలో ఇంటింటా నిర్వహించారు. మాట్లాడుతూ మనం చేసిన అభివ ృద్ధి కార్యక్రమాలను వివరించి ఎట్లాగైనా జంకు తండ గ్రామపంచాయతీలో గులాబీ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ సందరరేగా అభ్యర్థి ధనావత్ పోలీ సూర్య నాయక్ తో కలిసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి ఓటర్లను అభ్యర్థించి గ్రామ అభివ ృద్ధిలో సహకరించాలని అదేవిధంగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న రెండు పర్యాయాలలో గ్రామాలు అన్నీ కూడా ఎంతో సమ ృద్ధిగా అభివ ృద్ధి చెంది పారిశుద్ధ్య విషయంలో గాని పచ్చదనం విషయంలో గాని పరిశుభ్రత విషయంలో గాని అన్ని రకాలుగా సంపూర? అభివ ృద్ధిని చెందాయని అదే ఒరవడిని కొనసాగించాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ధనావత్ పోలి గ అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.. వారికి ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు గారు బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలావత్ రవీందర్ నాయక్, బిక్షా నాయక్, రాజ్ కుమార్ నాయక్, శ్రీను నాయక్, సురేష్ నాయక్ ,మాజీ వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మహిళలులో తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ బరిలో నిలిచిన అభ్యర్థులు వీరే

**మండల వ్యాప్తంగా పోటీలో 57మంది సర్పంచులు**



**కోదాడ/అనంతగిరి ( నినాదం):** అనంతగిరి మండలంలో రెండవ విడత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల విత్డ్రాల ప్రక్రియ శనివారం ముగిసింది. శనివారం మధ్యాహ్నం 3 గంటల వరకు పలువురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను విత్డ్రా లు చేసుకున్నారు. మొత్తం 20 గ్రాములకు గ్రామం మూడు గ్రామాలు ఏకగ్రీవంగా... 17 గ్రామాలలో పోటీ ఉండనుంది. మొత్తం 57 మంది సర్పంచులు బరిలో నిలవను న్నారు... అమీనాబాద్ గ్రామం నుండి చిలకమూడి సంధ్య గోపతి లలిత అనంతగిరి నుండి... నకిరేకంటి రత్తమ్మ ,నకరికంటి వీరభద్రం, బొట్టు నాగేంద్ర, బొడ్డు మార తమ్మ, బొజ్జగూడెం తండా నుండి... గూగుల్ నీలాబాయి ,ధరావత్ చంద్రావతి, ధరావత్ పార్వతి భాయ్, చనుపల్లి నుండి... నల్ల భూపాల్ రెడ్డి, ముస్కు శ్రీలత, కొత్త గోల్ తండా నుండి అజ్మీరా బుజ్జి ,అజ్మీర శ్రీనివా సరావు, భానోతు పార్వతి , భానోత్ వేణు , బానోత్ సైదులు ,బానోత్ బాలసుబ్రమణ్యం ,భూక్య వెంకటేశ్వర్లు, గొండ్రియల నుండి.... కలకొండ లచ్చయ్య, పెద్దపంగు కిషోర్, ఖానాపురం నుండి.... కంటు లాజర్ ,గాదే నాగయ్య ,కొత్తగూడెం నుండి తేజావత్ బాలక ృష? ,తేజావత్ వెంకటేశ్వర్లు, భుక్య సంజీవరావు, లక్కవరం నుండి ....అల్ల నవ్య, గాయం ప్రియ లక్ష్మ ,మొగలాయకోట నుండి.... అల్లెబోయిన కుమారి, పోరెల్ల ఉమా, లింగం రామ తారక, సింగిరెడ్డి మౌనిక ,పాలవరం నుండి.... దొంతగాని లక్ష్మీనారాయణ ,మట్టపల్లి నరేష్, మట్టపల్లి సైదులు, మట్టపల్లి వెంకటేశ్వర్లు, శాంతినగర్ నుండి వాడ కొప్పుల ఉమా, షేక్ కాజా భాయ్, షేక్ హలీం బేగం, త్రిపురవరం నుండి.... మాదాసు జ్యోతి ,మాదాసు నాగమ్మ, వాయిల సింగారం నుండి ....ఆకారపు నరేందర్, ఆకారపు ముత్తయ్య ,గూడపూరి క ృష? గూడపూరి పున్నయ్య ,తమలపాకుల వెంకటేశ్వర్లు, నందిగామ శ్రీనివాసులు, మేళ్లచెరువు గురవయ్య, మేళ్ల చెరువు వెంకటయ్య, వసంతాపురం నుండి.... భూక్య లతా ,భూక్య శైలజ, వెంకట్రాపురం నుండి... పల్లె తిరుపతిరావు, పెద్దిరెడ్డి సైదిరెడ్డి, పోతనకు లింగమ్మ ,బులికొండ జయరాజ్, వడ్డబోయిన సతీష్ కుమార్, శీలం సత్యనారాయణ పోటీలో ఉన్నారు. వీరికి అధికారులు గుర్తులను సైతం ప్రకటించడంతో

**ఏకగ్రీవం మూడు గ్రామాలు...**

అనంతగిరి మండలంలో మూడు గ్రామాలు ఏకగ్రీవం అయ్యాయి... అజ్మీర తండా పాల వరం తండా కిష్టాపురం గ్రామాలు ఏకగ్రీవం అయినట్లు అధికారులు ప్రకటించారు..

**రెబల్స్‌తో భయం..**

అధికార పార్టీ కాంగ్రెస్ సాధ్యమైనంతవరకు రెబల్స్ ను సద్ది చెప్పే ప్రయత్నం చేసింది. కొంతమంది నాయకులు పార్టీ ఆదేశాను సారం తమ నామినేషన్లు విత్డ్రా చేసుకున్నా రు. కానీ మరి కొంతమంది బరిలో నిలిచా రు. దీంతో కాంగ్రెస్ పార్టీ అధికారికంగా బలపరిచిన అభ్యర్థులకు వీరి నుండి గట్టి పోటీ లభించనుంది. ఓట్లు చిరితే అత్యధిక నిలుచున్న అభ్యర్థికి కలిసొచ్చే అవకాశం ఉం డడంతో ఒకవైపు ఆందోళన చెందుతు న్నారు...

# యాద్గార్పల్లి సర్పంచ్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి ఇంటింట ప్రచారం



**మిర్యాలగూడ డిసెంబర్ 7(నినాదం):** మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో సిపిఐ సిపిఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి బ్యాట్ గుర్తుకే అమూల్యమైన ఓటు వేయాలని యాద్గారుపల్లి గ్రామంలో ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యాద్గారుపల్లి గ్రామంలో హరిజనవాడలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేయించినారని వైఎస్.రాజశేఖర్రెడ్డి హయాంలో 5 ఎకరాల స్థలంలో 150 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చినారని వారన్నారు. ఇప్పుడు 80 ఇందిరమ్మ ఇండ్లు గ్రామానికి వచ్చాయని రేషన్ కార్డులు వచ్చినాయని సన్న బియ్యం వస్తున్నాయన్నారు. సిపిఐ, సిపిఎంలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి బ్యాట్ గుర్తు మిత్రపక్షాల అభ్యర్థులు 12 వార్డులలో 12 మంది అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో అప్పనబోయిన వెంకటయ్య, కన్నెకంటి రామక ృష?, వస్కుల గోపి, ముడుసు పుల్లయ్య, బంటు రామస్వామి, బంటు రామచంద్రు, కొండేటి సోమరాజు, దేవరకొండ చంద్రమౌళి, ఎడ్ల సురేషు వస్కుల సురేష్, లింగంపల్లి నరసింహ, వి.పరమేష్, రాములు, జనార్ధన్, సైదులు, సైదమ్మ, నాగమణి, ఎల్లమ్మ, పున్నమ్మ, రేణుక, భద్రమ్మ, మరియమ్మ పాల్గొన్నారు

### గుడుంబా స్థావరాలపై

# ఎస్సై రాజ్‌కుమార్ దాడులు



**మహబూబాబాద్ డిసెంబర్ 7(నినాదం):** కొత్తగూడ మండలం లోని చిట్యాలగడ్డ గ్రామంలో అక్రమంగా నడుస్తున్న గుడుంబా తయారీ స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు.ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో పెద్దమొత్తంలో గుడుంబా, తయారీ సామగ్రి, డ్రములు, కాస్టిల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో గ్రామంలో గుడుంబా మాఫియాలో ఆందోళన నెలకొంది. అక్రమార్కులకు గట్టి హెచ్చరికగా ఈ చర్యలు నమోదయ్యాయి. గ్రామంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసుల చర్యలు కొనసాగుతాయని ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.స్థానిక ప్రజలు కూడా ఈ దాడులను స్వాగతిస్తూ, గుడుంబా వ్యాప్తితో విసుగు చెందిన తమకు ఇది ఉపశమనంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఎస్ ఆర్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో డిసెంబర్ 9న జాబ్ మేళా



**నర్సంపేట , డిసెంబర్ 7( నినాదం ) :** వొకేషనల్, పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థుల కోసం నర్సంపేటలో ని ఎస్ ఆర్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో డిసెంబర్ 9 (మంగళవారం) న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. సీఎస్సీ హెల్త్‌కేర్ సంస్థలో నియామకాల కోసం ఈ జాబ్ మేళా చేపడుతున్నట్లు ఆ సంస్థ డివిజనల్ మేనేజర్ హరీష్ వివరించారు. ఆయన తెలిపిన ప్రకారం, "ఫ్లెబోటమిస్ట్" ఉద్యోగాల కొరకు వరంగల్ జిల్లా నర్సంపేట, నెక్కొండ, పర్వతగిరి, సంగెం, ఖానాపూర్, చెన్నారావుపేట మండలాల పరిసర ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఇంటర్ వొకేషనల్ ఎంఎల్ టీ , డీఎంఎల్ టీ , ఎం పీ హెచ్ డబ్ల్యు (మగ/ఆడ), ఏ ఎన్ ఎం , జీఎన్ ఎం , బీఎస్ సీ ( ఎం ఎల్ టీ ) , బీఎస్సీ (నర్సింగ్ ) తదితర పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన అర్హులైన అభ్యర్థులు ఈ మేళాకు హాజరు కావచ్చని తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు , రెండు జిరాక్స్ సెట్ల తో డిసెంబర్ 9న ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఇంటర్వ్యూకి హాజరు కావాలని తెలిపారు. జాబ్ మేళాలో ఎంపికయ్యే విద్యార్థులకు తమ స్వంత మండలంలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని హరీష్ తెలిపారు.

**జతపరచాల్సిన పత్రాలు:**

దరఖాస్తు పత్రం, విద్యార్హత మెమోలు, అనుభవ పత్రాలు ఆధార్ కార్డు, పాన్ కార్డు బ్యాంకు ఖాతా వివరాలు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు (3)తో హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు కొయ్యడి సనత్ కుమార్ ఛైర్మన్ ఎస్ ఆర్ వొకేషనల్ జునియర్ కళాశాల, అమ్మ హాస్పిటల్ ఎదురుగా నర్సంపేట. సెల్: 9493040508 9849506926. సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో లో జిల్లా మాధ్యమిక విద్యాదికారి డా శ్రీధర్ సుమన్ , ఆఫీస్ సూపరిటెండెంట్ నూనావత్ రాజా శేఖర్, సంపత్ కొలంబో ఎస్ ఆర్ వొకేషనల్ కళాశాల చైర్మన్ కొయ్యడి సనత్ కుమార్ పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్లు రహస్యంగా వుంచాలి



**మిర్యాలగూడ డిసెంబర్ 7(నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పోలీసు లు ఉపయోగించుకునే పోస్టల్ బ్యాలెట్లను రహస్యంగా ఉంచాలని, స్వస్తిక్ గుర్తుతో ఓటు వేయించి అన్ని ఓట్ల వలే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ కోరారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ లను ప్రత్యేకంగా రైట్ టిక్ గుర్తు వేసి లెక్కించడం వల్ల గ్రామాలలో ఉద్యోగులు తమకు ఓటు వేయలేదని భావన అభ్యర్థులలో కలిగి మనస్పర్థలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. కావున పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కూడా స్వస్తి గుర్తుతో వేయించి ఓట్ల లెక్కింపు సందరరేలో మొత్తం ఓట్లలో కలిపి లెక్కించాలని సూచించారు. తద్వారా ఉద్యోగుల ఓట్లు ప్రత్యేకంగా గుర్తించడానికి వీలు ఉండదని అన్నారు. ఈ విషయమై ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్లా నాయక్, దాశివ,శ్రీను నాయక్,రమేష్ నాయక్, సైద నాయక్,తదితరులు పాల్గొన్నారు

### అందరం కలుద్దాం..

# అభివృద్ధి చేసుకుందాం



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 7 (నినాదం) :** అందరం కలుద్దాం.. గ్రామాన్ని అభివ ృద్ధి చేసుకుందామని ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి నక్క బంగారయ్య పిలుపుని చ్చారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పోలికే పాడు గ్రామంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో వేరువేరుగా సర్పంచ్ అభ్యర్థి నక్క బంగారయ్య, ఆయన సతీమణి నక్క లక్ష్మి ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని, ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే పట్టుదలతో పనిచేసి సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని చెప్పారు. గ్రామంలోని వార్డుల్లో ఏఏ సమస్యలు ఉన్నాయో గుర్తించానని, వాటి పరిష్కారానికి గెలిచిన వెంటనే చర్యలు చేపడతామని అన్నారు. ఆయన సతీమణి నక్క లక్ష్మి మహిళలతో కలిసి ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ఓటు అడిగారు. మహిళలు తమను ఆదరించి ఓటు వేయాలని, ప్రజల వెన్నంటి ఉండి సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తామని చెప్పారు. బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె వేడుకున్నారు. అనంతరం తమ అనుచరులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు

### అబద్ధాల హామీలతో

## ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 7 (నినాదం)** అబద్ధపు హామీలు, మాయ మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అన్నారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం ఏదుట్ల గ్రామ సర్పంచ్ గా బిజెపి బలపరిచిన అభ్యర్థి తునికి అరుణ గెలుపు కోసం ఆదివారం ఆయన ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు 100% నిధులు విడుదల చేసేది కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి పార్టీ అని అన్నారు. బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు అయిన ఇప్పటివరకు 6 గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో గ్రామపంచాయతీలను పట్టించుకోలేదని, అన్ని రంగాల్లో వారిని మోసం చేసిందని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ వార్డు సభ్యులు నాగేశ్వరరావు, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

### పేదల తిరుపతిగా గట్టుకాడిపల్లె

# వెంకటేశ్వరస్వామి ఆలయం

**-గట్టుకాడిపల్లిని ఆధ్యాత్మిక క్షేత్రంగా ఏర్పాటుకు కృషి**

**-వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 7 (నినాదం):** పేదల తిరుపతిగా గట్టుకాడిపల్లి వెంకటేశ్వర స్వామి వెలసిల్లుతున్నాడని, గట్టు కాడిపల్లిని ఆధ్యాత్మిక క్షేత్రంగా ఏర్పాటుకు క ృషి చేస్తానని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు ఆదివారం ఖిల్లా ఘణపురం మండలం గట్టుకాడిపల్లిలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అలిమేరు మంగ సహిత వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి ఆశీర్వాదం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందరరేగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గుట్టుకాడిపల్లి గ్రామాన్ని ఆధ్యాత్మిక క్షేత్రంగా ఏర్పాటు చేయడానికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించామని, రాబోవు రోజుల్లో ఈ గ్రామ అభివ ృద్ధి కోసం క ృషి చేస్తామని అన్నారు. గట్టుకాడిపల్లిలో బిఆర్ఎస్ జండా ఎగరాలని, గట్టుకాడిపల్లి సర్పంచ్ అభ్యర్థి సింగణమోని మంజుల సురేందర్ తరపున ప్రచారం నిర్వహించి నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గ్రామాన్ని ప్రణాళిక బద్ధంగా అభివ ృద్ధి చేశామని, మన అభివ ృద్ధి మనలను గెలిపిస్తుందని, కష్టపడి పనిచేస్తే విజయం మనదేనని అన్నారు. నిరంజన్ రెడ్డి వెంట రాళ్ళ క ృష?య్య, సామ్యా నాయక్ తదితరులు ఉన్నారు

### నిస్వార్థ సేవ కోసం

## బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

**-మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 7 (నినాదం):** నిస్వార్థ సేవ కోసం బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ కోరారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఆయన వనపర్తి మండలం పెద్దగూడెం, కడుకుంట్ల గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు తిరుపతయ్య, పుష్పలత లను గెలిపించాలని కోరుతూ విస్త ృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కడుకుంట్ల, పెద్దగూడెం గ్రామాలకు సాగు నీరు ఇచ్చి ఈ ప్రాంతాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సస్యశ్యామలం చేశారని, రైతులకు ఈరోజు జీవనోపాధి పెరిగి రారాజులుగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ఇదే అభివ ృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కె.మాణిక్యం, ప్రమీలమ్మ, గంధం పరంజ్యోతి, బండారు క ృష?, ఉంగ్లం తిరుమల్, డాక్టర్ డ్యానియల్ తదితరులు పాల్గొన్నారు

### నిజాయితీగా ఓటు వేద్దాం

## ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

**- వెంకటేశ్వర్లు గౌడ్,కుమార్ యాదవ్**



**మల్హర్, డిసెంబర్ 07 (నినాదం):** ప్రజాస్వామ్యంలో ఎవరు, ఎవరి కైనా ఓటు వేసే హక్కు ఉంద^ని,గ్రామాల్లో నివసించే వారు అలాంటి ఓటును ఓ మంచి నాయకులకు వేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెం దుతాయని, ఓటును డబ్బుకు అమ్ముకోకుండా నిజాయితీగా వేసి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం దారి తప్పిందని,ఎన్నికల్లో గెలవాలన్నా ఉద్దేశంతో మంచిని మరిచి ఓటర్లను తమ వైపునకు తిప్పుకునేందుకు ఇప్పటి నుంచే పడరాని పాట్లు పడుతున్నారని తెలిపారు.ఇలాంటి అంశాలపై అధికారులు ఓటర్లను చైతన్య పర్చి నోటుకు ఓటును అమ్ముకుంటే జరిగే పరిణామాలపై ఓటర్లకు వివరిస్తే మంచి నాయకునికి ఓటు వేసే అవకాశం ఉందన్నారు.ఆ దిశగా అధికారులు యువతకు అవగాహన సదస్సులు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకొస్తే భావితరాలకు మార్గం చూపిన వారుగా నిలిచిపోతారన్నారు. ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలని.ఓటు మనతో పాటు మన గ్రామాన్ని అభివ ృద్ధి చేసే ఒక వజ్రాయుధం లాంటిదన్నారు.

## పట్టణ పారిశుధ్యానికి అందరూ సహకరించాలి

**-ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ డిసెంబర్ 7 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డు ప్రధాన రహదారిపై కూరగాయల మార్కెట్ పరిసరాలను ఆదివారం ఉద యం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి సందర్శించిన అనం తరం మాట్లాడుతూ పారిశుధ్య పనులను పరిశీలించి పారిశుధ్య కార్మికులతో మార్కెట్ లోని రైతులతో కలిసి మాట్లాడారు. మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేసి సానిటేషన్ చేయాలని అదేశించారు మార్కెట్ పరిసరాలలోని రహదారిపై ఆకుకూరలు విక్రయించే రైతులు చిరు వ్యాపారులు ట్రాఫిక్ ఇబ్బంది కాకుండా ప్రమాధాలు జరగకుండా.. రోడ్డుకు ఇరు వైపులా ఫుట్ పాత్ లైన్ దాటకుండా ఉండాలని సూచించారు.

### బీఆర్ఎస్ పార్టీతోనే

# గోపాల్ పేట అభివృద్ధి

**ఎన్నికల ప్రచారంలో కర్రోళ్ల స్వప్న**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 7 (నినాదం):** బీఆర్ఎస్ పార్టీతోనే గోపాల్ పేట గ్రామం అభివ ృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కర్రోళ్ల స్వప్న అన్నారు. ఆదివారం గోపాల్ పేట లోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. గతంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హయాంలో ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఆమె గుర్తు చేశారు. గ్రామ అభివ ృద్ధితో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో సర్పంచ్ గా ఎన్నికల బరిలో నిలిచానని చెప్పారు. గత ఐదేళ్లుగా గ్రామంలో ప్రజలకు ఏ సమస్య వచ్చిన తమ వంతు సహకారం అందిస్తూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. సర్పంచ్ గా గెలిపిస్తే ఇంకా ఎంతో బాధ్యతతో పనిచేస్తూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామాన్ని మరింత అభివ ృద్ధి దిశగా తీసుకెళ్తామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలోని పలు వార్డుల్లో ఇంటింటికి వెళితే ప్రజలు మంచిగా ఆదరించి తప్పకుండా తమకు ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్నారని చెప్పారు. ఆమెకు గోపాల్ పేటలో ఓటర్లు పెద్ద ఎత్తున మద్దతు ఇస్తున్నారు. రోజు రోజుకు ప్రజల నుండి ఆమెకు మద్దతు లభిస్తుండడంతో ప్రచారంలో కూడా వారు ముందు వరుసలో ఉన్నారు.


### నష్టపరిహారం రూ.25లక్షలు ఇప్పిస్తే

# ఎన్నికల నుంచి తప్పుకుంటాం



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 7 (నినాదం):** ముంపు నష్టపరిహారం 25 లక్షలు ఇప్పిస్తే ఎన్నికల నుండి తప్పుకుంటామని, కాంగ్రెస్ పార్టీని నమ్మితే నట్టేట మునిగినట్లేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శిం చారు. ఆదివారం ఖిల్లా ఘణపురం గ్రామ సర్పంచ్ ఎన్నికల సందరరేగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తమ అభ్యర్థి క్యామ అజంతా తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించి బహిరంగ సభలో ప్రసంగిం చారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 12ఏండ్ల క్రింద ఘణపురం ఎట్లుండే నేడు ఎట్లా ఉందో ప్రజలు భేరిజూ వేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గణప సముద్రం ముంపు రైతులకు కాంగ్రెస్ నాయకులు ఎకరాకు రూ.25లక్షలు నష్టపరిహారం ఇప్పిస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ దొంగలు ఎక్కడ ఉన్నారని ఆయన మండిపడ్డారు. ఎకరాకు రూ.11లక్షల 75వేలు ఇప్పిస్తానని అన్నమాటకు కట్టుబడి ఉన్నానని అన్నారు. ఇప్పటికైనా రూ.25 లక్షల నష్టపరిహారం ఇస్తామని కాంగ్రెస్ నాయకులు మాట ఇస్తే క్యామ అజంతా ఎన్నికల బరినుండి తప్పుకుంటుందని సవాల్ విసిరారు. చేసిన అభివ ృద్ధి కొనసాగించలేని దుస్థితి కాంగ్రెస్ నాయకులదని ఆయన దుయ్యబట్టారు. పేద ప్రజల కోసం 315 ప్లాట్లు లేఔట్ వేసి సిద్ధంగా ఉంచితే పంపిణీ చేయలేని వారికి పాలించే హక్కు ఎక్కడిదని అన్నారు. ఓట్లు అడిగే కాంగ్రెస్ నాయకులను ఆసరా పింఛన్లు రూ.4000, మహిళకు రూ.2500, కళ్యాణ లక్ష్మి ద్వారా తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, కెసిఆర్ కిట్లు, కంటి వెలుగు పథకాలు ఎక్కడున్నాయని నిలదీయాలని కోరారు. రెండేండ్లలో మళ్ళీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, అభివ ృద్ధి కొనసాగించాలంటే క్యామా అజంతా కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### ముగిసిన ఏఎస్ రావు టాలెంట్ పరీక్ష



**కోదాడ/(నినాదం):** సూర్యాపేట పట్టణంలోని ఎస్వి డిగ్రీ కళాశాల లో ఆదివారం 35 వ ఏ ఎస్ రావు సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈసీఐఎల్ వ్యవస్థాపకులు ఏఎస్ రావు జ్ఞాపకార్థం టాలెంట్ పరీక్ష నిర్వహిస్తున్నామని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు తో పాటు 25 మంది కి మెరిట్ సర్టిఫికెట్లను అందజేస్తున్నామని పేర్కొన్నారు . జిల్లా నుండి 1000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు సహకరించిన కళాశాల యాజమాన్యానికి ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేశులు కు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. నిర్వాహకులు వేణుగోపాలరావు, కే కే బి ఏ శర్మ ,వైవి సుబ్బారావు, ఆర్ కృష్ణ మూర్తి, కే. సత్యనారాయణ పాల్గొన్నారు.

# దిందా రైతులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫారెస్ట్ అధికారుల వేధింపులు

**భూమి సమస్య తీరేవరకు దింద రైతుల వెంటే ఉంటాం**

**బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**





**కాగజ్ నగర్ డిసెంబర్ 7(నినాదం) :** తమ భూములు ఎక్కడ ఫారెస్ట్ అధికారులు లాక్కుంటారోనని దిందా గ్రామ రైతులు రాత్రి సమయంలో పిల్లల్ని వదిలేసి దట్టమైన అడవిలో తీవ్రమైన చలిని లెక్కచేయకుండా పడుకుంటున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చింతల మానేపల్లి మండలం దిందా గ్రామంలో పర్యటించిన గ్రామస్థుల బాధలు ఆయనకు వివరించారు. ఫారెస్ట్ అధికారులు మొదట ఎస్సీ వర్గాలకు చెందిన రైతులను వ్యవసాయం చేసుకోవడానికి ఎలాంటి అభ్యంతరం తెలపకుండా,ఇటీవల ఎస్సీలకు చెందిన సుమారు 50 ఎకరాల భూమిని ఆక్రమించుకునేందుకు ట్రెంచ్ వేసి రైతులను వారి భూములకు రానివ్వకుండా. అడ్డుకుంటుండగా,భూమి లేకపోతే మాకు చావే దిక్కు అంటూ,ఎలాగైన తమ భూములను కాపాడుకోవాలని రైతులు రాత్రింభవళ్లు ఇండ్లు వదిలి భూమిలోనే ఉంటున్నారు. ఈ రోజు రైతుల భూములను సందర్శించిన అనంతరం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటవీ అధికారులు కలిసి రైతులను వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రైతుల మీద వణ్యప్రాణులు దాడి చేసి చంపితే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. ఎస్సీ వర్గాల ప్రజల వెనుక ఎవరూ లేరన్న భరోసాతోనే అధికారులు ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలు అటవీ శాఖ మంత్రి సురేఖ, సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, దామోదర రాజనర్సింహ,సీతక్క గడ్డం ప్రసాద్ వంటి మంత్రులు ఇక్కడికి వచ్చి పడుకుంటే ఈ రైతుల బాధలు ఏంటో అర్థం అవుతాయని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి వంద ఎకరాల అడవిని నరికి,వణ్యప్రాణులను చంపితే ఆనాడు,ఈ అటవీ అధికారులు ఎక్కడ పోయారని ప్రశ్నించారు. వెంటనే జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ కు ఫోన్ చేసి దిందాలో ఉన్న ఎస్సీ రైతుల భూములను కాపాడాలని కోరారు,వారికి ఐతకరానికి భూమి తప్ప వేరే ఆధారం లేదన్నారు,జాతీయ ఎస్సీ కమిషన్ నుండి వెంటనే ఫారెస్ట్ అధికారులకు నోటీసులు ఇచ్చి భూములు కాపాడాలన్నారు. అవసరమైతే మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయిస్తామని,హై కోర్టుకు వెళ్లి పేద రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దిందా రైతులకు భూములు కాపాడడానికి స్థానిక ఎమ్మెల్యే హరీష్ బాబు వల్లనే ఎవరిపెంచిన్నారు,అసెంబ్లీ వేదికగా దిందా రైతులు బేకు చెట్లు నరికారని నిందలు వేశారన్నారు. ఈ రోజు రైతులు అడవిలో పడుకునే పరిస్థితి వస్తే ఎందుకు ఫారెస్ట్ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడడంలేదని నిందించారు. రైతుల భూములు వారికి దక్కేవరకు అడవిలోనే భూములోనే పడుకుంటామని,చావైనా బతుకైనా వారికి భూమిలోనే అంటూ రైతులు చెబుతున్నారని పేర్కొన్నారు. అందుకే అలాంటి దొంగల నాయకులను నమ్మొద్దన్నారు,రాబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో తాము బలపరిచిన ఆత్రం కాంత్య అభ్యర్థి అయిన ఉంగారం గుర్తుకే ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.కొంత మంది దొంగలు మద్యం, డబ్బు పంచి మళ్లీ మోసం చేస్తారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. భూమి సమస్య తీరేదాక రైతుల వెంట మేం ఉంటామని మాటిచ్చారు. కోయపెల్లి,గూడెం గ్రామాల్లో తిరిగి సర్పంచ్ అభ్యర్థి లను గెలిపించాలని కోరారు. కోయపల్లిలో ఐదుగురు ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డుమెంబర్లను అభినందించారు. కర్జవెల్లి, చింతల మానెపల్లి,బాబాపూర్ తదితర గ్రామాల్లో పర్యటించి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి అబ్దుల్ సలీం చింతల మానేపల్లి మండల కన్వీనర్ గోమాసెల హెంచు,ఉపాధ్యక్షులు భాస్కర్,నారాయణ తదితరులు పాల్గొన్నారు

## పుట్టిన రోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 07 (నినాదం) :** పుట్టిన రోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు,భక్తులకు అన్నదానం నిర్వహించారు.పెద్దపల్లి సిటీ ఛానల్ ఎండి,ఎలక్ట్రానిక్ మీడియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొట్టె సదానందం స్వరూప దంపతుల రెండవ కుమారుడు అశ్వత్ (హనీ)17వ పుట్టినరోజు సందర్భంగా శనివారం పెద్దపల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు,భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టె అశ్వత్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తా మనీ అన్నారు. పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు దక్షిణ తాంబూలం సమర్పించి,వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

## నిర్మల్‌లో ప్రైవేట్ స్కూల్ టీచర్లకు ఆరోగ్య మానసిక అవగాహన కార్యక్రమం



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్7 (నినాదం) :** నిర్మల్ పట్టణంలోని ఆర్కే కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా), నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రముఖ న్యూరో సర్జన్ మనోజ్ భరత్ 'బ్రెయిన్ స్ట్రోక్' గురించి వివరించగా, డాక్టర్ అల్లాడి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో 'మానసిక వ్యాధుల' గురించి పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లీడ్ ఇండియా వ్యవస్థాపకులు డాక్టర్ సుదర్శన్ ఆచార్య, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి హాజరయ్యారు. వారు ముఖ్యంగా 'విశ్వగురు భారత్' సాధనలో ఉపాధ్యాయుల పాత్ర గురించి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు వెంకటేశ్వరరావు, సెక్రెటరీ పద్మనాభ గౌడ్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు చంద్ర గౌడ్, మంచిర్యాల నాగభూషణ్, కె గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు మాధవరావు**

**ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్ కుమార్**

**కోశాధికారిగా తాడబోయిన రాజ్ కుమార్**





**గోదావరిఖని, డిసెంబర్7 (నినాదం):** గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రెస్ క్లబ్ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఈ సమావేశానికి మాజీ అధ్యక్షుడు పూదరి కుమార్ అధ్యక్షత వహించారు.సభ ప్రారంభంలో ప్రెస్ క్లబ్ గత కార్యవర్గం చేసిన కార్యక్రమాలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపట్టిన చర్చలు, సమస్యలు, పరిష్కారాలపై సమగ్ర నివేదికను సమర్పించారు. అనంతరం కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకునే ప్రక్రియను చేపట్టగా, సభ్యులంతా ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా మాధవరావును, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్ కుమార్ ను, కోశాధికారిగా తాడబోయిన రాజ్ కుమార్ ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు మాధవరావు మాట్లా డుతూ..ప్రెస్ క్లబ్ అభివృద్ధి, జర్నలిస్టుల భద్రత, సంక్షేమం కోసం అన్ని విభాగాలతో సమన్వయం చేస్తాము. మీడియా ప్రతిష్ఠను పెంపొందించే దిశగా నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు. ఇండ్ల స్థలాలు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ప్రతినిధులకు అవసరమైన వనరుల కల్పన వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని చెప్పారు. ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం శ్యామ్ మాట్లాడుతూ..జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పత్రికా స్వేచ్ఛ, భద్రత, ప్రాథమిక వసతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే చర్యలు తీసుకుంటాం. ప్రెస్ క్లబ్ కార్యకలాపాలను మరింత పారదర్శకంగా నిర్వహిస్తాం.మాజీ అధ్యక్షుడు పూదరి కుమార్ మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ ఒక వేదిక మాత్రమే కాకుండా జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీక అన్నారు. కొత్తగా ఎన్నుకున్న కార్యవర్గం సమర్థవంతంగా పనిచేస్తుందన్న నమ్మకం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షుడిగా తగరపు శంకర్, నిట్టూరు జీవన్ బాబు, సుధాకర్ రావు, కె. ఎస్.వాసు, ఇజ్జి గిరి సమ్మయ్య, కోశాధికారిగా తాడబోయిన రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శి గా పైడాకుల బిక్షపతి, మామిడి కుమారస్వామి, మామిడి అశోక్, సురభి శ్రీధర్, ఆర్గనైజ్ సెక్రెటరీ గోలి సమ్మిరెడ్డి, కార్యదర్శులుగా దయానంద్ గాంధీ, కోలేటి భాస్కర్ రాంశంకర్,రాందేని సదానందం,పి.కిశోర్ యాదవ్,మాటేటి శ్రీనివాస్, కోలా లక్ష్మణ్, చింతిరెడ్డి,కొండార్ రెడ్డి,జి. రవీందర్,పూసాల శ్రీధర్,కె. మనోహర్ రెడ్డి,వడ్డెపల్లి దినేష్, తిరుపతి,బొల్లం మధుబాబు, మూల శంకర్ , వరుణ్, రంగు శ్రీనివాస్,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని కొత్తగా ఏర్పడిన బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సభ్యులంతా చురుకైన పాత్ర పోషించి ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయుల ఇబ్బందులను తొలగించండి : టీఆర్‌టీఎఫ్ డిమాండ్



**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్7.(నినాదం):** డిసెంబర్ నెలలో మూడు దఫాలుగా జరుపుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో పాల్గొనే, ఉద్యోగ ఉపాధ్యాయుల ఇబ్బందులను, ప్రభుత్వం పరిష్కరించే విధంగా ప్రయత్నం చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి.ఆర్. టి.ఎఫ్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి దర్శనం దేవేందర్, గడ్డం భూమన్న లు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకుంటున్న సందరరేలో,వారి ఓట్ల లెక్కింపు సందరరేలో, వారి యొక్క ఓటు గోప్యతను కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పదవి విరమణకు దగ్గరగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికల విధులనుండి ఉపశ మనం కలిగించాలని, దివ్యాంగులకు, గరిణే స్త్రీలకు, ఫీడింగ్ మదర్స్ కు దీరకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నటువంటి ఉద్యోగులకు ఎన్నికల విధుల నుండి మినహాయింపు నివ్వా లని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిర్మల్ జిల్లాలో ఎన్ని కల విధులను కేటాయించే సందరరేలో ఉద్యోగ, ఉపాధ్యా యుల సీనియార్టీని పరిగణలోకి తీసుకోకుండా, సీనియర్లను కాదని, జూనియర్లను రిటర్నింగ్ ఆఫీసర్లుగా, ప్రిసైడింగ్ ఆఫీసర్లు నియమించడం శోచనీయమని, కావున ఇకనైనా తదనంతరం జరిపే రెండో విడత మరియు మూడో విడత ఎన్నికల విధుల నియమాకం సందరరేగా సీనియార్టీని పరి గణలోకి తీసుకొని ఎన్నికల విధులను కేటాయించాలని వారు జిల్లా అధికారులను కోరారు. ఉద్యోగ ఉపాధ్యా యులకు విధులు కేటాయించే సందరరేలో వారి సమీప మండలాలను కాకుండా సుదూర మండలాలకు విధులు కేటాయిస్తున్నారని, కావున సిబ్బంది ఇబ్బందులకు గురికాకుండా ఉండాలంటే వారి సమీప చుట్టు పక్కల మండలాలకు విధులు కేటాయించే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# దిలావర్పూర్‌లో హోరాహోరి పంచాయతీ పోరు

**ఇథనాల్ ఉద్యమ నేత సతీమణి వనమాల రాజారెడ్డి వర్సెస్ వ్యవస్థీకృత పార్టీలు**




**నిర్మల్ ప్రతినిధి,(దిలావర్ పూర్) డిసెంబర్7 (నినాదం):** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికలు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పరిశీలకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం, ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక ఉద్యమ నేత సతీమణి కటకం వనమాల రాజారెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలవడం, ఆమెకు వ్యవస్థీకృత రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎదురొడ్డి నిలవడం. ఈ పోరు కేవలం అభ్యర్థుల మధ్య పోటీగా కాకుండా, నిస్వార్థ గ్రామాభివృద్ధి ఆశయానికి, సంప్రదాయ రాజకీయ పార్టీల ఆధిపత్యానికి మధ్య జరుగుతున్న యుద్ధంగా మారింది. ప్రజల తీర్పు అభివృద్ధి వైపా, ఆధిపత్యం వైపా అనే చర్చ ఇప్పుడు మొదలైంది

**ఇథనాల్ వ్యతిరేక పోరాటమే రాజారెడ్డి బలం**

కటకం వనమాల రాజారెడ్డి భర్త గ్రామం కోసం పోరాడిన వ్యక్తిగా గుర్తింపు పొందడం ఈ ఎన్నికల్లో అత్యంత కీలకం. గతేడాది దిలావర్‌పూర్‌లో ప్రతిపాదించిన ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి ఆయన నాయకత్వం వహించారు. స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడేందుకు నెలల తరబడి దీక్షలో పాల్గొని, ఫ్యాక్టరీని వెనక్కి పంపడంలో అకుంఠిత దీక్ష చూపారు. ఆయన చూపిన ఈ నిస్వార్థ కృషి, అసాధారణమైన ఘన విజయంతో వనమాల రాజారెడ్డి గ్రామస్థుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. ఆ పోరాట స్ఫూర్తి ఇప్పుడు ఆమె ప్రధాన ఎన్నికల అస్త్రంగా మారింది.

**త్రిముఖ పోరులో సామాజిక సమీకరణాల చిక్కులు**

దిలావర్‌పూర్ సర్పంచ్ ఎన్నికల్లో ప్రధానంగా ముగ్గురు అభ్యర్థుల మధ్య తీవ్రమైన పోటీ కొనసాగుతోంది. వనమాల రాజారెడ్డి నిస్వార్థ పోరాట చరిత్ర ఒకవైపు బలంగా ఉంటే, మరో రెండు స్థానాల్లో ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ పార్టీ బలం, ఆర్థిక వనరులపై ఆధారపడుతున్నారు. ఈ పోరులో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, ప్రధాన పోటీదారులలో ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉండటం. ఇది ఆ సామాజిక వర్గం ఓట్లను చీల్చే అవకాశం ఉండటంతో, ఇది ఎవరికి అనుకూలంగా మారుతుందా, లేక పార్టీల తరఫున నిలబడిన మిగిలిన అభ్యర్థికి లాభిస్తుందా అనేది ప్రస్తుతం మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో ఎంపీపీగా పనిచేసిన అభ్యర్థి సర్పంచ్ పోటీలో ఉండడం, ఇథనాలు దీక్షలో పాల్గొనడం కలిసొచ్చే అవకాశం కూడా ఉంది.

**పార్టీలపై ప్రజా వ్యతిరేకతతో "ఓటు అడిగే అధికారం ఎక్కడుంది?**

ఉద్యమ నేతకు పెరుగుతున్న మద్దతు వెనుక, స్థానిక రాజకీయ పార్టీల పట్ల ప్రజల్లో ఉన్న తీవ్ర అసంతృప్తి, వ్యతిరేకత బలంగా ఉన్నాయి. ఇథనాల్ ఫ్యాక్టరీ పోరాటం వంటి క్లిష్ట పరిస్థితులలో, పార్టీ నాయకులు ప్రజలను పట్టించుకోలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. "ఎవరు ఏమన్నా పార్టీల పరంగా గ్రామానికి నష్టం చేశారు" అని భావిస్తున్న ప్రజలు, ఇప్పుడు తమ ఆవేదనను బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారు. అందుకే, "కష్ట కాలంలో పట్టించుకోని నాయకులకు ఓట్లు అడిగే హక్కు ఎక్కడుంది?" అనే విధంగా ప్రచారం కూడా లేవనెత్తుతున్నట్టు తెలుస్తోంది. సంప్రదాయ రాజకీయాలపై విసుగు చెందిన ప్రజలు తమ ఓటును ఉద్యమ నేత వైపు మళ్లించేందుకు ఈ నిరసన స్వరం బలమైన కారణంగా మారుతోంది.

**ప్రజల ముందు చారిత్రక సందిగ్ధత**

దిలావర్‌పూర్ ప్రజలు ఈ ఎన్నికల్లో చారిత్రక సందిగ్ధతలో పడ్డారు. వారి ఓటు తమ గ్రామం యొక్క భవిష్యత్ దిశను ఎంచుకోవడంగా మారింది. ఫ్యాక్టరీని వెనక్కి పంపడంలో చూపిన చిత్తశుద్ధి, నిస్వార్థ సేవను గుర్తించి, "రాజకీయాల కన్నా గ్రామాభివృద్ధి ముఖ్యం" అనే నినాదంతో ముందుకు వస్తున్న కటకం వనమాల రాజారెడ్డికే పట్టం కడతారా, లేక రాజకీయ పార్టీల వ్యవస్థీకృత బలాన్ని ఎంచుకుంటారా అనేది తేలాలి. ఈ ఎన్నికల పోరు ఫలితం, తెలంగాణ గ్రామ రాజకీయాల భవిష్యత్తుపై కొత్త చర్చకు తెరలేపనుంది.

## తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నిక



**నిర్మల్ (ప్రతినిధి, డిసెంబర్ 7.(నినాదం)):** నిర్మల్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం సంఘభవనములో జరిగిన సర్వసభ్య సమావేశములో TMEA జిల్లా గతములో చేసిన కార్యక్రమము వారి కాలంలో చేసిన పూర్తి నివేదిక సమర్పించడం జరిగింది. రాబోవు రెండు సంవత్సరాల కాలమునకు జవాద్ హుస్సేన్ అధ్యక్షులుగాను, ఇంతియాజ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శిగా , ఎం.ఏ . మతీన్ అసోసియేట్ అధ్యక్షులుగా మొయిజుద్దీన్, ఆర్థిక కార్యదర్శిగా ,నజీర్ ఖాన్ని ముఖ్య సలహాదారులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.షేక్ హుసైన్, రిటైర్డ్ MEO, ప్రస్తుత జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు ఎన్నికల పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా లోని వివిధ ప్రభుత్వ శాఖలలో సంబంధించిన ముస్లిం ఉద్యోగులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్ష ఫీజు వివరాలు

**కాగజ్ నగర్ డిసెంబర్ 7(నినాదం) :** డా బీ ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కాగ జ్ నగర్ లో ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న మొదటి రెండవ మూడవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు రీ అడ్మిషన్ పొందిన విద్యార్థిని విద్యార్థులు వచ్చే సంవత్సరం 2026 ఫిబ్రవరిలో జరగబోయే మొదటి,రెండవ మూడవ సంవత్సరం సెమిస్టర్1, సెమిస్టర్3 సెమిస్టర్ 5 పరీక్షా రుసుమును ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఆన్లైన్ ద్వారా చెల్లించడానికి ఈ నెల 27-12-25 చివరి తేదీ అని అపరాధ రుసుముతో 500తో చెల్లించడానికి చివరి తేదీ 02-01-2026. 1000 అపరాధ రుసుముతో చెల్లించడానికి చివరి తేదీ 07-01-2026 అని, అంతే కాకుండా సైన్స్ విద్యార్థులు అదనంగా ప్రాక్టికల్ ఫీజు చెల్లించాలని కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీదేవి స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ తెలియ చేశారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9160144943, 9494314314 9866398678 లను సంప్రదించాలని తెలిపారు.

## క్రమశిక్షణకు మారు పేరు చిదంబ్ టైక్వాండో అకాడమీ




**జవహర్ నగర్, డిసెంబర్ 7 (నినాదం):** క్రమశిక్షణకు మారుపేరు చిదంబు టైక్వాండో అకాడమీ నేనని చిదంబు టైక్వాండో అకాడమీ విద్యార్థులు పేర్కొన్నారు. యాప్రాల్ లోని డివైఆర్ గార్డెన్ లో ఆదివారం జరిగిన టైక్వాండో బ్లాక్ బెల్ట్ పరీక్షకు 262 పైగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇంత పెద్ద మొత్తంలో విద్యార్థులు హాజరవడం చిదంబు టైక్వాండో అకాడమీ కృషికి నిదర్శనమని విద్యార్థులు పేర్కొన్నారు. దీనికి మాస్టర్ నందకిషోర్ నేర్పిన క్రమశిక్షణ సేవా భావమే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ రిఫరీ, క్యూరూగి, గ్రాండ్ మాస్టర్ ప్రవీణ్ కుమార్, గ్లోబల్ సభ్యుడు తెలంగాణ టైక్వాండో అసోసియేషన్ చైర్మన్, ఒలంపిక్ అసోసియేషన్ ఈసి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ విద్యుత్ చరిత్రలో భావోద్వేగ ఘట్టం

**రామగుండం థర్మల్ యూనిట్ మూత, వేలాది కార్మికులకు అనిశ్చితి**



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ చరిత్రలో సుమారు ఐదు దశాబ్దాలకు పైగా చెరగని ముద్ర వేసిన రామగుండం థర్మల్ స్టేషన్ లోని 62.5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మొట్టమొదటి యూనిట్ నేటితో అధికారికంగా మూతపడింది. సాంకేతికంగా జీవితకాలం ముగిసిందన్న కారణంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర?యం స్థానిక కార్మికుల్లో, ఉద్యోగుల్లో, వారి కుటుంబ సభ్యుల్లోనే కాక, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కూడా తీవ్ర భావోద్వేగాన్ని, విచారాన్ని నింపింది. ఎన్నో ఏళ్లపాటు రాష్ట్రానికి వెలుగులు పంచిన ఈ కేంద్రం చరిత్రలో కలిసిపోవడం కేవలం పరిపాలనా నిర?యంగా కాకుండా, ఒక బలమైన సెంటిమెంటల్ అంశంగా మారింది.



**50 ఏళ్ల నిరంతర సేవ, మరువలేని చరిత్ర**

రామగుండం థర్మల్ స్టేషన్ విద్యుత్ ఉత్పత్తి చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పరిగణించబడుతుంది. ఈ చారిత్రక థర్మల్ స్టేషన్ 1971 అక్టోబర్‌లో యూఎస్ఏఐడీ (%ఖూూ×ణ%) సహకారంతో స్థాపించబడింది. ఇది అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించిన తొలి థర్మల్ స్టేషన్లలో ఒకటిగా చరిత్రలో నిలిచింది. 50 ఏళ్లకు పైగా నిరంతరాయంగా పనిచేసిన ఈ ప్లాంట్ తన సుదీర్ఘ జీవితకాలంలో మొత్తం 18,743.4 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించింది. ఇది ఆనాటి రాష్ట్ర అవసరాలను తీర్చడంలో, ముఖ్యంగా విద్యుత్ లోటు ఉన్న సమయాల్లో, అత్యంత కీలక పాత్ర పోషించింది. ఈ యూనిట్ ఉత్పత్తి చేసిన విద్యుత్ ముఖ్యంగా కరువు ప్రభావిత జిల్లాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు సరఫరా అయ్యేది. ఈ ప్రాంత రైతాంగానికి, ఈ ప్లాంట్ అందించిన సేవలు మరువలేనివి. ఇదొక విద్యుత్ కేంద్రంగానే కాక, వేలాది కుటుంబాలకు జీవనోపాధిని, స్థానిక ప్రాంతానికి ఆర్థిక స్థిరత్వాన్ని అందించిన ఒక పెద్ద సంస్థగా నిలిచింది.

**ఉద్యోగుల్లో తీవ్ర ఆవేదన**

సాంకేతికంగా జీవితకాలం ముగిసిందని చెబుతూ ప్లాంట్‌ను మూసివేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ, దశాబ్దాల పాటు ఈ ప్లాంట్‌లో పనిచేసిన ఉద్యోగులు, కార్మికులు ఈ నిర?యం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ జీవితంలో ఎక్కువ భాగం ఈ ప్లాంట్‌తోనే ముడిపడి ఉన్న కార్మికులు, తాము పనిచేసిన ప్రదేశం ఇలా నిలిచిపోవడం చూసి భారమైన మనసుతో వీడ్కోలు పలుకుతున్నారు. ఉత్పత్తి నిలిచిపోయినా, తమ జ్ఞాపకాలు, అనుబంధం మాత్రం ఎప్పటికీ నిలిచి ఉంటాయని వారు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ ప్రాంతంలో నెలకొన్న ఈ విషాద వాతావరణం కార్మిక సంఘాలలో తీవ్ర చర్చకు దారితీసింది.

**కొత్త ప్లాంట్ల ఏర్పాటుపై అనుమానాలు**

పాత ప్లాంట్‌ను మూసివేసినప్పటికీ, రామగుండం ప్రాంతంలో ఆధునిక సాంకేతికతతో కూడిన కొత్త విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. అయినప్పటికీ, పాత యూనిట్‌లో పనిచేసిన వేలాది మంది కార్మికుల భవిష్యత్తుపై ఇది అనిశ్చితిని తొలగించలేకపోయింది. కార్మికుల ఆందోళనకు ప్రధాన కారణాలు ఇక్కడ ఉన్నాయి. కొత్తగా, ఆధునిక సాంకేతికతతో నిర్మించే విద్యుత్ కేంద్రాల్లో ఆటోమేషన్ కారణంగా పాత కేంద్రాల కంటే చాలా తక్కువ మంది ఉద్యోగులు అవసరం అవుతారు. దీంతో పాత కార్మికుల్లో చాలా మందిని సర్దుబాటు చేయడం కష్టతరం కావచ్చు. అలాగే, పాత సాంకేతికతపై పనిచేసిన కార్మికులు, కొత్త యూనిట్ల అధునాతన యంత్రాలను ఆపరేట్ చేయడానికి అవసరమైన నైపుణ్యాలను వెంటనే అందిపుచ్చుకోవాలంటే ప్రత్యేక శిక్షణ అవసరం. పదవీ విరమణకు దగ్గరగా ఉన్న సీనియర్ ఉద్యోగుల విషయంలో సంస్థలు దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించడానికి సంకోచించవచ్చు. అన్నిటి కంటే ముఖ్యంగా, కొత్త ప్లాంట్లలో పాత కార్మికులకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వం లేదా సంబంధిత విద్యుత్ సంస్థ నుండి ఇప్పటివరకు ఖచ్చితమైన, అధికారిక హామీ లభించక పోవడం అనిశ్చితిని పెంచుతోంది. ఒకవేళ సర్దుబాటు చేయలేని పక్షంలో, కార్మికులను సంస్థలోని సుదూర ప్రాంతాల్లో ఉన్న ఇతర యూనిట్లకు బదిలీ చేసే ప్రమాదం ఉంది. తెలంగాణ రాష్ట్రానికి వెలుగులు అందించడంలో కీలక పాత్ర పోషించిన ఈ కార్మికుల భవిష్యత్తుపై ప్రభుత్వం వెంటనే స్పష్టతనిచ్చి, వారిని నూతన కేంద్రాలలో సర్దుబాటు చేయడానికి లేదా సరైన ప్యాకేజీలు అందించ డానికి ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**వెంక భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863**

# ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రం అభివృద్ధి

### మంత్రి పొన్నం ప్రభాకర్



**రంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 7 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రం ప్రపంచ దేశాల తో పోటీ పడే విదంగా అభివృద్ధి చేస్తున్నామని బీసీ సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్న పొన్నం ప్రభాకర అన్నారు. ఆదివారం భారత్ ఫ్యూచర్ సిటీ లో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశిలించారు. ఈ సందర్భంగా డిజిటల్ టెన్నెల్, సెషన్ హాల్ లను పరిశీలించిన మంత్రి, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచన చేసారు. అనంతరం అక్కడే కనువిందు చేస్తున్న ఆర్టీసీ లో మొదటి తరం ఆర్టీసీ బస్సు అయినటువంటి అల్బేన్ నుండి ఎలక్ట్రిక్ బస్సు వరకు ఆర్టీసీ అభివృద్ధి అని ప్రదర్శనగా ఉంచిన ఆర్టీసీ బస్సులను మంత్రి ఆసక్తిగా తిలకించారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందని, ప్రపంచ దేశాలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి వెంట ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రావణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

### ప్రజల సంక్షేమానికి పని చేసే నాయకుడు

# బండ స్వరూప మహేందర్ గౌడ్‌ను గెలిపించండి



**రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**

**చేవెళ్ల డిసెంబర్7 (నినాదం):** ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమానికి పనిచేసే నాయకుడికి ఓటు వేసి గెలిపించాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా శనివారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండ స్వరూప మహేందర్ గౌడ్ గడపగడప ప్రచారంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పర్యటించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుని, ప్రజా సంక్షేమానికి గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధిగా పని చేసే బండ స్వరూప మహేందర్ గౌడ్ ను గెలిపించాలని కోరారు. సర్పంచ్ పదవి లేకున్న, ఏదో ఒక ప్రజల సమస్యను తీసుకొని వచ్చి పరిష్కరించాలని పరితపిస్తుంటాడని అన్నారు. గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే నగర్ కూడా గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చుని, గ్రామాల అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మహిళలు వార్డ్ నెంబర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు..

# కవితను అడ్డుకున్న జవహర్ నగర్ డంపింగ్ సిబ్బంది

**జవహర్ నగర్, డిసెంబర్ 7 (నినాదం):**



జిహెచ్ఎంసి జవహర్ నగర్ లో గరీబోళ్ల కోసం జనం కోసం జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డును ఆదివారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సందర్శనకు వెళ్లగా కవితను లోనికి డంపింగ్ సిబ్బంది అనుమతించలేదు. గత కొంతకాలంగా జవహర్ నగర్ నుంచి డంపింగ్ యార్డ్ ను తరలించాలని డిమాండ్ చేస్తూ ప్రజలు వివిధ రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. చెన్నై ఎన్జీటీ గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులు ఇచ్చినా ఇంతవరకు అమలు కాలేదు. ప్రజల విజ్ఞప్తి మేరకు కవిత డంపింగ్ యార్డ్ వద్దకు వెళ్లగా సిబ్బంది అనుమతించలేదు. ఈ విషయమై జవహర్ నగర్ ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 7 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధికి సాధ్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెద్దమందడి మండలంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మణిగిల్ల, జగత్ పల్లి, పెద్దమందడి, మోజెర్ల, వెల్టూర్, అల్వాల, అమ్మపల్లి, స్కూల్ తండా, వీరాయపల్లి, చీకరు చెట్టు తండా, చిన్నమందడి, దొడగుంటపల్లి, పామిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఇప్పుడు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలలో పూర్తిస్థాయి అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతిపక్షాల అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసిన నిరుపయోగం అవుతుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మాత్రమే మీ విలువైన ఓటును వేయాలని ఎమ్మెల్యే సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, వరి ధాన్యం కొనుగోలు, మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సుల కొనుగోలు, విద్యా, వైద్యం లాంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని ఆయన అన్నారు. గ్రామాలలో నేడు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అడుగడుగునా అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు నిర్వీర్యం అయిపోయాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పేరుతో గ్రామాలను పూర్తిగా దోచుకున్నారని, మళ్లీ ఇప్పుడు అవకాశం ఇస్తే మన ఇండ్లలో ఉన్న సొత్తును సైతం దోసుకుంటారని ఎమ్మెల్యే విమర్శించారు. ఎమ్మెల్యేగా నేను ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, ఎంపీగా మల్లురవి మరో 10 ఏళ్ళు ఉంటామని, ప్రస్తుతం గ్రామ సర్పంచులు ఇతర పార్టీల వాళ్లు గెలిస్తే ఆ గ్రామాలకు ఒరిగేదేమీ లేదని, అభివృద్ధి ఆగిపోతుంది తప్ప ఉపయోగముండదని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి, వేణు గోపాలక ృష?, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సత్యా రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధి చేసుకోవాలి

**గ్రామ గ్రామన ఎమ్మెల్యే మురళి నాయక్ కు డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్‌కు ఘన స్వాగతం పలికిన ప్రజలు**





**మహబూబాబాద్ డిసెంబర్ 7(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఎమ్మెల్యే మురళి నాయక్ , డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ ల ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఈ రోజు మహబూబాబాద్ మండలం లో వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే మరియు డిసిసి అధ్యక్షురాలు కోరారు. మహబూబాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో పల్లెల్లో అభివృద్ధి జరగలేదని కేవలం గత నాయకుల జేబులు నింపుకున్నారు కానీ అభివృద్ధి చేయలేదని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పే పార్టీ కాదని కాంగ్రెస్ పార్టీ కేవలం చేతల పార్టీ అని అన్నారు. నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని కోరారు. సర్పంచ్ లను భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను గెలిపించి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు. 10 ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇయ్యకుండాఒక్కరికి అయిన సన్న బియ్యం బువ్వ పెట్టకుండా ఉన్న బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు ప్రకాశ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి,మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

### 64 ఏళ్ల తెలుగు హీరోతో

# నయనతార కొత్త సినిమా



సౌత్ ఇండియాలోనే కాదు భారతదేశ వ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకున్న నయనతార గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. లేడీ సూపర్ స్టార్ గా బిరుదు తెచ్చుకున్న నయనతార, 2003 నుంచి ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. ఇక తెలుగులో విక్టరీ వెంకటేష్ నటించిన లక్ష్మి సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో బాగా పాపులారిటీ సంపాదించుకున్నారు. అయితే అలాంటి నయనతార, ఇప్పుడు కాస్ట్లీ హీరోయిన్ గా మారిపోయారు. ఆమె ఏ సినిమా ముట్టుకున్న 10 కోట్ల రెమ్యూనరేషన్ ఇవ్వాల్సిందేనట. కాగా, చిరంజీవి హీరోగా వస్తున్న మన శంకర వరప్రసాద్‌గారు సినిమాలో నయనతార హీరోయిన్ గా చేస్తున్నారు. ఈ సినిమాలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన పాటలు సక్సెస్ అయ్యాయి. 2026 సంక్రాంతి కానుగా మన శంకర వరప్రసాద్‌గారు సినిమా రిలీజ్ కానుంది. అయితే, ఈ ప్రాజెక్ట్ తర్వాత విక్టరీ వెంకి మామ సినిమాలో ఓ స్పెషల్ రోల్ చేయనున్నారట నయనతార. సంక్రాంతి వస్తున్నాం 2 సినిమా 2027 సంక్రాంతికి రానున్నట్లు టాక్. ఇందులో ఇప్పటికే ఇద్దరు హీరోయిన్లు ఉన్నారు. ఇక ఇప్పుడు నయనతార కూడా గెస్ట్ రోల్ చేయనున్నారట. ఈ మేరకు అనిల్ చర్చలు కూడా జరిపారట.

# న్యూ లుక్‌లో జూనియర్ ఎన్టీఆర్




టాలీవుడ్ అగ్ర హీరో జూనియర్ ఎన్టీఆర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన తాత సీనియర్ ఎన్టీఆర్ వారసత్వాన్ని అందిపుచ్చుకొని ఇండస్ట్రీలో అడుగుపెట్టి తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు. మాస్, క్లాస్, లవర్ బాయ్ ఇలా అనేక పాత్రల్లో ఒదిగి ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ హీరోగా మారిపోయారు జూనియర్ ఎన్టీఆర్. సినిమా తర్వాత జూనియర్ ఎన్టీఆర్ క్రేజ్ ప్రపంచ స్థాయికి వెళ్ళింది. అయితే అలాంటి జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ లాంటి సక్సెస్ ఫుల్ దర్శకుడితో సినిమా చేస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్ లో డ్రాగన్ అనే సినిమా వస్తోంది. ఈ సినిమాకు ఇంకా టైటిల్ ఫైనల్ కాకపోయినా డ్రాగన్ అని ప్రచారం అయితే సాగుతోంది. అయితే ఈ సినిమా కోసం జూనియర్ ఎన్టీఆర్ చాలా స్లిమ్ గా మారిపోయారు. వన్డేల్లో నిలదొక్కుకునేందుకు రోహిత్ శర్మ ఎలా కష్టపడుతున్నారో ?, డ్రాగన్ సినిమా కోసం కూడా చాలా కష్టపడ్డారట జూనియర్ ఎన్టీఆర్. ఇక తాజాగా సన్నగా మారిన ఎన్టీఆర్ లుక్స్ వైరల్ గా మారాయి. ఈ ఫోటోలు వైరల్ గా మారాయి. ఈ ఫోటోలపై ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. స్పెట్స్ పెట్టుకొని సోఫాలో కూర్చున్న ఫోటో చూసి బాగుందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ మూవీ కొత్త షెడ్యూల్ రేపటి నుంచి ప్రారంభం కాబోతున్నట్లు సర్కిల్ లో వార్తలు వైరల్ అవుతున్నాయి.

NINADAM CINEMA

### భారీ యాక్షన్‌తో


# కిచ్చా సుదీప్ 'మార్క్' ట్రైలర్




కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ హీరోగా చేస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'మార్క్' ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి స్పందన వస్తోంది. సుదీప్ కెరీర్‌లో 47వ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను విజయ్ కార్తికేయ దర్శకత్వం వహిస్తుండగా, సెంథిల్ త్యాగరాజన్ , అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ థ్రిల్లర్ పాన్ ఇండియా రేంజ్‌లో ప్రేక్షకులను ఆకట్టుకునేలా కనిపిస్తుంది. ట్రైలర్‌లో ప్రారంభం నుండి చివరి వరకు డార్క్, ఇంటెన్స్ ట్రీట్‌మెంట్ ఆసక్తిని రేపుతోంది. ఒక పట్టణంలో వరుసగా చిన్నపిల్లలు మిస్టరీగా కనిపించకుండా పోతుండటంతో కేసు సీరియస్ టర్న్ తీసుకుంటుంది. ఈ సంక్లిష్టమైన సంభవాల్ని ఛేదించేందుకు సుదీప్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ఎంట్రీ అవుతాడు. ఒంటరి పోరాటం, ఇంటెన్స్ ఇన్వెస్టిగేషన్, యాక్షన్‌తో నిండిన సుదీప్ స్టైలిష్ ప్రెజెన్స్ ట్రైలర్‌ను మరింత హైలైట్ చేసింది. సుదీప్ పాత్రలో కనిపించిన రగ్డ్ లుక్, గ్రిప్పింగ్ డైలాగ్స్, హై-ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నవీన్ చంద్ర, గురు సోమసుందరం, యోగిబాబు, విక్రాంత్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపిస్తూ కథకు బలంగా మారేలా చేశారు. ముఖ్యంగా పిల్లల కేసుల చుట్టూ తిరిగే మిస్టరీ, దాని వెనుక ఉన్న రహస్య నెట్‌వర్క్ ట్రైలర్‌లో చూపించినంతవరకు కథలో ప్రధాన థ్రిల్‌గా మారనుంది. సినిమా ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకోగా.. పోస్ట్-ప్రొడక్షన్ పనులు ఫైనల్ దశలో ఉన్నాయి. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ట్రైలర్ చూసిన ప్రేక్షకులు కిచ్చా సుదీప్ మరోసారి మాస్‌గా ఎక్స్‌ప్లోడ్ అవుతాడని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

### 'సూర్య-47'సినిమాలో

# మలయాళ భామ కన్ఫార్మ్



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న 'సూర్య 47' చిత్రం హాట్ టాపిక్‌గా మారింది. వరుసగా కథా ప్రధాన చిత్రాలతో, సోషల్ మెసేజ్‌లు ఉన్న స్క్రిప్టులతో సక్సెస్ అందుకున్న సూర్య ఈసారి పూర్తిగా మాస్ యాక్షన్ జానర్‌లోకి అడుగుపెడుతున్నాడనే టాక్ ఇండస్ట్రీలో హీటెక్కిస్తోంది. ఇప్పటికే ఆయన కొత్త లుక్, బల్క్ బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్‌కు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. ఆయన కెరీర్‌లో ఇది అత్యంత హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా నిలుస్తుందనే నమ్మకం అభిమానుల్లో గట్టిగా ఉంది. ఇదిలా ఉంటే.. గత కొన్ని రోజులుగా ఈ సినిమాలో పలువురు ప్రముఖ నటులు నటిస్తున్నారన్న రూమర్స్ ఒక్కసారిగా వైరల్ అయ్యాయి. హీరోయిన్ నుంచి విలన్ వరకు చాలా పేర్లు చర్చలోకి రావడంతో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో.. తాజాగా మూవీ మేకర్స్ అధికారికంగా స్పందించి వస్తున్న అన్ని ఊహాగానాలకు ఫుల్ స్టాప్ పెట్టారు. ఇదే సమయంలో ముఖ్యమైన నటీనటులను కూడా ఫైనల్ చేసి సర్‌ప్రైజ్ ఇచ్చారు. నేడు చెన్నైలో ఘనంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో సూర్యతో పాటు ఆయన భార్య జ్యోతిక కూడా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'సూర్య-47' వర్కింగ్ టైటిల్ తెరకెక్కబోతున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కూడా డిసెంబర్ 8 నుంచి ప్రారంభం కానుంది. 'ఆవేశం' మూవీతో సంచలనం సృష్టించిన జీతూ మాధవన్ దర్శకత్వంలో వహిస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ చిత్రంలో సూర్యతో పాటు మలయాళ యంగ్ హీరో నస్లేన్, మలయాళ క్యూట్ బ్యూటీ నజ్రియా నజీమ్ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. చాలాకాలం తర్వాత నజ్రియా ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాబోతుండటంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో ఫహాద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఇక ఈ సినిమాకు సుశిన్ సంగీతం అందిస్తున్నారు.

# ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి బిగ్ అప్డేట్..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గురించి తెలియని వారు ఉండరు. రాజకీయాల్లో కొనసాగుతూనే, ఇటు సినిమాల్లో కూడా రాణిస్తున్నారు. ఏడాదికి కనీసం ఒక్క సినిమా అయినా రిలీజ్ చేసేలా ప్లాన్ చేసుకుంటున్నారు పవన్ కళ్యాణ్. దానికి తగ్గట్టుగానే పవన్ కళ్యాణ్ చేతిలో చాలా సినిమాలే ఉన్నాయి. అయితే అలాంటి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం హరీష్ శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ మూవీలో నటిస్తున్నారు. ఈ మూవీలో పోలీస్ ఆఫీసర్ గా పవన్ కళ్యాణ్ కనిపించనుండగా, శ్రీ లీల, రాశి ఖన్నా హీరోయిన్ గా మెరుస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. గబ్బర్ సింగ్ రేంజ్ లో ఈ సినిమా ఉంటుందని అంచనా వేస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా ఏప్రిల్ 2026 లో రిలీజ్ కానుంది అట. అయితే అలాంటి ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి తాజాగా కీలక అప్డేట్ వచ్చింది. ఇవాళ సాయంత్రం 5:35 నిమిషాలకు బిగ్ అప్డేట్ ఇవ్వబోతున్నట్లు మైత్రీ మూవీ మేకర్స్ అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ సినిమా టీజర్ రిలీజ్ కానున్నట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఈ అప్డేట్ తో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కూడా ఖుషి గా కనిపిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787